సూర్య 18వ వసంతంలోకి ...



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 10 ఫిబ్రవరి 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 110
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం...నిరుద్యోగులకు మార్గనిర్దేశం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం శు.త్రయోదశి రా.7.23, పునర్వసు సా.6.42, వర్జ్యం ఉ.6.48 నుంచి 8.23 వరకు తిరిగి రా.2.46 నుంచి 4.23 వరకు రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.36 నుంచి 1.02 వరకు తిరిగి మ.2.51 నుంచి 3.36 వరకు

## నేడు కుంభమేళాకు రాష్ట్రపతి



6లో

**ద్రౌపదీ ముర్ము ప్రయాగ్‌రాజ్ పర్యటన ఖరారు**

సోమవారం ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లనున్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించడంతోపాటు స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు.

## సీఎం పదవికి ఆతిశీ రాజీనామా



6లో

- శాసనసభను రద్దు చేసిన గవర్నర్
- అమిత్ షా ఇంటికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా
- పీఎం మోదీ విదేశీ పర్యటన తరుపరే సీఎం ఎంపిక
- తిరిగి వచ్చాకనే కొత్త సీఎం ప్రమాణ స్వీకారం

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

## 31 మంది మావోయిస్టుల మృతి

- మావో అగ్రనేతలు సైతం ఉన్నట్టు సమాచారం
- అటవీ ప్రాంతంలో డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, కోబ్రా బృందాలు గాలింపు కొనసాగింపు
- 2026 నాటికి మావోయిస్టులను తుడిచిపెట్టేలా కేంద్రం వరుస ఆపరేషన్లు

ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృాఎతిచెందగా.. పలువురు గాయపడ్డారు. మావోయిస్టుల కోసం డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, కోబ్రా బృాఎందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి.



6లో

## మణిపూర్ సీఎం బిరేన్ సింగ్ రాజీనామా



6లో

- మణిపూర్‌లో కొన్నాళ్లుగా జాతుల మధ్య వైరం
- నాయకత్వ మార్పు తథ్యమంటూ కొన్నిరోజులుగా వార్తలు
- నేడు ఢిల్లీ వెళ్లి నడ్డా, అమిత్ షాలను కలిసిన బిరేన్ సింగ్
- సాయంత్రానికి రాజీనామా

# విక్టరీ మేకర్స్‌గా చంద్రబాబు, పవన్



ఏపీకి ఇటీవల మళ్ళీ ప్రత్యేక గుర్తింపు లభిస్తోంది. దివంగత నేత, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, సినీ నటులు నందమూరి తారకరామారావు వల్ల ప్రత్యేక గుర్తింపు లభించింది. తెలుగు దేశం పార్టీని స్థాపించి దివంగత ప్రధాని ఇందిరాగాంధీపై ధైర్యంగా విమర్శలు చేయడంతోపాటు కాంగ్రెస్ పార్టీ ఏపీలో చిత్తు చిత్తుగా ఓడించిన ఘనత ఎన్టీ రామారావుకే దక్కుతుంది.



- కేంద్రంలోనూ, గ్లోబల్ స్థాయిలోనూ ప్రాచుర్యం పొందుతున్న ఏపీ
- అది చంద్రబాబు...పవన్ కళ్యాణ్ వల్లనే సాధ్యమౌతోంది
- ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీకి వెన్నంటి ఉంటున్నారు, ప్రచారం చేస్తున్నారు, పార్టీ గెలుపునకు కారణమౌతున్నారు
- మునుపెన్నడూ లేని ప్రత్యేక గుర్తింపు ఇతర రాష్ట్రాల్లో లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ఏపీ ప్రజలు

## బంగ్లాదేశ్‌లో ఆపరేషన్ డెవిల్స్ హంట్

- షేక్ హసీనా మద్దతుదారులపై ప్రభుత్వం గురి
- ఇప్పటికే బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ స్మారక భవనంపై దాడి
- గ్యాంగుల పని పడతామని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు వెల్లడి




వివరాలు-6లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


### ఒకే దేశం.. ఒకే ఎన్నిక కాదు

# ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ

## మోడీ,అమిత్ షాల రహస్య అజెండా అది : రేవంత్



3లో

- హక్కుల రక్షణ కోసం దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి
- తెలంగాణను ప్రపంచంలో అత్యుత్తంగా తీర్చిదిద్దాలి
- సుపరిపాలన ఏడాదిలో ఎంత మార్పు తెస్తుందనేను తెలంగాణ ప్రభుత్వం ఒక ఉదాహరణ
- మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో సీఎం రేవంత్

### 2 లక్షల 30 వేల ఇళ్లను

# పూర్తి చేసి ఇస్తాం

- పలు హామీలు ఇచ్చిన మంత్రి నారాయణ
- ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రుల పర్యటన
- అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రులు
- టిడ్కో కాలనీలో ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



2లో

నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో ఏపీకి చెందిన ఐదుగురు మంత్రుల పర్యటన కొనసాగుతోంది.

### ఇరిగేషన్ పనులకు

# రూ.320 కోట్లు



- పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి పర్యటన
- యలమంచిలిలో గోదావరి ఏటిగట్టు పనుల పరిశీలన
- మార్చినెలాఖరులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశం


వివరాలు-2లో


## అంతా ఇంతే!





పనిలో పనిగా ప్రతిపక్షాలను కూడా అని చేప్పేయండి సార్

### బీసీలకు బిచ్చం

# వద్దు

## యుద్ధానికి సై

- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి
- స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు పెంచాల్సిందే
- ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందే..చట్టం చేయాలి
- త్వరలోనే బీసీల రాజకీయ పార్టీ వస్తుంది
- ఆయన నేతృత్వంలోనే పోరాటం చేద్దాం
- బీసీ వ్యతిరేక కులగణన నివేదిక పై బీసీ మేధావుల చర్చా వేదికలో పలువురు వక్తలు
- మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, సంగెం సూర్యారావు, బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం



7లో

బీసీలు కాంగ్రెస్ సర్కార్‌పై కన్నెర్ర చేశారు. కులగణన తప్పుల తడకగా ఉందన్నారు. తమ సామాజిక వర్గ జనాభాను తక్కువ చేసి చూపించారని మండిపడ్డారు. బీసీల తిరుగుబాటును చూసిన కాంగ్రెస్ సర్కార్..జరిగిన తప్పును ఒప్పుకోవడం..దిద్దుబాటు చర్యలుకు బీసీ నేతలను చర్చలకు ఆహ్వానించడం శుభపరిణామమని పేర్కొన్నారు.

### వంద శాతం బీసీ యూనిట్లు

# ఆరంభం



2లో

**రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవిత**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మరో రెండునెలల్లో ముగియనుందని, ఆలోగా బీసీ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో అందజేస్తున్న స్వయం ఉపాధి పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి, యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు.

### దేశాన్ని నక్సల్స్ రహితంగా

# మార్చేస్తాం



6లో

- భీకర ఎన్‌కౌంటర్‌పై అమిత్‌షా ప్రకటన
- భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాయని హర్షం
- వచ్చే ఏడాది మార్చినాటికి నక్సలిజాన్ని పెకిలించివేస్తాం
- ఎక్స్ వేదికగా మంత్రి అమిత్ షా



# కడియం శ్రీహరికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య సవాల్

● మాజీ ఉప ముఖ్యమంత్రుల మధ్య మాటల యుద్ధం
● స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఆరోపణలు, ప్రత్యారోపణలతో..
స్టేషన్ ఘనపూర్ లో హీటెక్కిన పాలిటిక్స్

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః మాజీ ఉపముఖ్యమంత్రుల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఆరోపణలు, ప్రత్యారోపణలతో స్టేషన్ ఘనపూర్లో పాలిటిక్స్ హీటెక్కాయి.
13 నెలల్లో నియోజకవర్గానికి ఏం చేశావని ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే రూ.1000 కోట్ల నిధులు తెచ్చానని ఎమ్మెల్యే కడియం కౌంటర్ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కడియం శ్రీహరిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కడియం కక్ష సాధింపు చర్యలు, కుట్ర రాజకీయాలు చేస్తున్నాడు.. టీడీపీలో ఉన్నప్పుడు అక్రమ కేసులు, అక్రమ నిర్బంధాలు చేశారని దుయ్యబట్టారు. దౌర్జన్యాలు చేస్తూ ఎందరినో ఎన్కౌంటర్లు చేయించాడు.
ఈ ఆరు నెలల్లో ఏడుగురిపై అక్రమ కేసులు పెట్టించాడు. స్టేషన్ ఘనపూర్ ప్రజలను నమ్మించి మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తాడని కడియంను గెలిపించారు.. ఇప్పుడు బీఆర్ఎస్కు అక్కరకురాని వాడయ్యాడని మండిపడ్డారు. కుక్కిన పేనులా ఉండకుండా కేటీఆర్, కేసీఆర్, హరీష్ రావు, కవితలను తిడుతున్నాడు.. కడియం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని పేర్కొన్నారు.
అప్రజాస్వామికంగా, నైతిక విలువలు లేకుండా గెలిచిన పార్టీకి, పదవికి రాజీనామా చేయకుండా పార్టీ మారాడు.. తగదునమ్మా అని అభివృద్ధి కోసం అంటూ కల్లబొల్లి మాటలు చెప్తున్నాడు.. 13 నెలలు అయింది, ఇచ్చిన హామీలు ఏవని కడియం శ్రీహరిని ప్రశ్నించారు.

# ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ

● ఒకే దేశం.. ఒకే ఎన్నిక కాదు ● మోడీ రహస్య అజెండా అది
● హక్కుల రక్షణ కోసం దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి
● తెలంగాణను ప్రపంచంలో అత్యుత్తంగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం ● సుపరిపాలన ఏడాదిలో ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక ఉదాహరణ
● మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః ఒకే దేశం.. ఒకే ఎన్నిక నిజానికి ఒకే వ్యక్తి.. ఒకే పార్టీ అనే విధానమని... ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రహస్య అజెండా అదే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన మరో అంశమని.. కుటుంబ నియంత్రణ విధానంతో పాటు ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చితే దక్షిణాది రాష్ట్రాలు మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినందుకు దక్షిణాదిని శిక్షిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. మలయాళీ దినపత్రిక మాతృభూమి కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. రాజ్యాంగం ప్రసాదించిన గ్యారంటీలను, మన హక్కులను రక్షించుకునేందుకు దక్షిణాది రాష్ట్రాలు చేతులు కలపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. తెలంగాణ రైజింగ్ అనేది నినాదం మాత్రమే కాదని...అది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల స్వప్నమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణను భారత దేశంలోనే కాదు ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలపాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణ రైజింగ్.. విజన్ –2050, దక్షిణాది రాష్ట్రాలు ఎందుకు కలిసి పని చేయాలనే దానిపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. ముఖ్యమంత్రి ప్రసంగం ఆయన మాటల్లోనే.... కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. 60 ఏళ్ల కలను నెరవేర్చినందున తెలంగాణ ప్రజలు సోనియా గాంధీని ఎంతగానో ప్రేమిస్తున్నారు. తన పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ కోసం చేసింది ఏం లేదు. ఆ పార్టీ నాయకులు ఎన్నో వాగ్దానాలు చేశారే తప్ప వాటిని నెరవేర్చలేదు. తెలంగాణ జీడీపీ సుమారు 200 బిలియన్ యూఎస్ డాలర్లుగా ఉంది.. 2035 నాటికి దానిని ఒక మిలియన్ యూఎస్ డాలర్లుగా మార్చాలనుకుంటున్నాం. తెలంగాణను హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ అనే మూడు జోన్లుగా విభజించాం. 160 కిలోమీటర్ల పొడవైన అవుటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ ఏరియాలో 1.2 కోట్ల ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతం సాఫ్ట్ వేర్, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉంది. చార్మినార్, హైదరాబాద్ బిర్యానీ, ముత్యాలకు హైదరాబాద్ ప్రసిద్ధి. ఓఆర్ఆర్ పరిధిలోని ఈ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్తో 100 శాతం నెట్ జీరోగా మార్పు చేయనున్నాం. ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా హైదరాబాద్ను తీర్చిదిద్దేందుకు మేం పలు కార్యక్రమాలు చేపడుతున్నాం. దేశంలోని ముంబయి, ఢిల్లీ, బెంగళూర్, చెన్నై వంటి నగరాలతో కాకుండా ప్రపంచంలోని ముఖ్య నగరాలైన న్యూయార్క్, లండన్, సింగపూర్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్ ఉండాలనుకుంటున్నాం. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం.. ఇది భారతదేశంలోని పూర్తి హరిత, పరిశుభ్రమైన, అత్యుత్తమమైన నగరంగా ఉండనుంది. ప్రపంచంలోని మరే నగరంతో పోల్చుకున్నా ఇది సరైన ప్రణాళిక, జోన్లు ఉన్న నగరంగా ఉండనుంది. అలాగే ఇది మొట్టమొదటి నెట్ జీరో సిటీ..ఫ్యూచర్ సిటీలో మేం ఏఐ సిటీని నిర్మిస్తున్నాం.. యువత కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మిస్తున్నాం. ఈ ఏడాది దావోస్లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో నేను పాల్గొన్నా. రూ.1,82,000+ కోట్లకుపైగా పెట్టుబడులను తెలంగాణకు తీసుకురాగలిగాం. గతేడాది రూ.40 వేల పెట్టుబడులు వచ్చాయి.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనా కాలంలో రూ.25 వేల కోట్ల పెట్టుబడులను సాధించలేకపోయింది.
హైదరాబాద్ పర్యావరణ సుస్థిరతకుగానూ మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు చేపట్టాం..మూసా... ఈసా నదుల కలయికే మూసీ... గత యాభై ఏళ్లుగా కాలుష్యం కోరల్లో చిక్కి మూసీ కనుమరుగయ్యే స్థితికి చేరింది.. మా ప్రభుత్వం మూసీకి పూర్వ వైభవం తేవాలనుకుంటోంది. గోదావరి నీటిని మూసీలో కలపడం ద్వారా త్రివేణి సంగమంగా మార్చనున్నాం.. అక్కడే 200 ఎకరాల్లో గాంధీ సరోవర్ను నిర్మిస్తున్నాం. దక్షిణాది రాష్ట్రాల్లో తీర ప్రాంతం లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ (భూ పరివేష్టిత రాష్ట్రం. ఈ నేపథ్యంలో మేం డ్రై పోర్ట్ నిర్మించనున్నాం. దానిని ఆంధ్రప్రదేశ్లోని సీ పోర్ట్ (సముద్ర రేవు)కు ప్రత్యేక రైలు, రోడ్డు మార్గం ద్వారా కలుపుతాం. హైదరాబాద్ వృద్ధి చెందితేనే తెలంగాణ రైజింగ్ సాధ్యమవుతుంది. అభివృద్ధి మొదట నగరాలతోనే మొదలవుతుందనేది నా భావన... హైదరాబాద్ రైజింగ్ కావాలంటే అది వేగవంతమైన, పరిశుభ్రమైన, సురక్షితమైన, అవకాశాలు కల్పించే నగరంగా ఉండాలి. మేం రీజినల్ రింగు రోడ్డును, రీజినల్ రింగు రైల్వే లైను నిర్మించబోతున్నాం...ఈ రెండింటిని రేడియల్ రోడ్ల ద్వారా కలపనున్నాం. మేం ఇటీవల ఎనర్జీ పాలసీని విడుదల చేశాం. ఈవీలపై ఉన్న అన్ని పన్నులను తొలగించాం. ఈవీ ల అమ్మకాల్లో దేశంలోనే తెలంగాణ తొలి స్థానంలో ఉంది. రాష్ట్రంలోని 3 వేల ఆర్టీసీ బస్సులను దశలవారీగా ఈవీలుగా మార్చనున్నాం. ఓఆర్ఆర్–ఆర్ఆర్ఆర్ మధ్య ఉన్న సెమీ అర్బన్ ఏరియాను ఉత్పత్తి (మాన్యుఫ్యాక్చరింగ్) జోన్గా మార్చబోతున్నాం. ఇది చైనా+1 అనే మా వ్యూహానికి ప్రపంచానికి సమాధానంగా నిలవనుంది. ఔషధాలు, విత్తనాల ఉత్పత్తిలో తెలంగాణ ముందువరుసలో ఉంది. వాటికి అదనంగా ఎఫ్ఎంసీజీ, రక్షణ, రాకెట్స్, స్పేస్, ఎలక్ట్రిక్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ముందు వరుసలో నిలవాలనుకుంటున్నాం. భారతదేశానికి డాటా సెంటర్ హబ్ గా, పంప్ స్టోరేజీ హబ్గా తెలంగాణ నిలవనుంది. దేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర దిక్కులకు అనుసంధానమై, దక్షిణాది రాష్ట్రాలకు ముఖ ద్వారంగా ఉన్న తెలంగాణ దేశానికి లాజిస్టిక్ సెంటర్ గా ఉండాలని మేం ఆకాంక్షిస్తున్నాం. ఆర్ఆర్ఆర్ వెలుపల నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్న గ్రామాలను మార్చాలనుకుంటున్నాం. గ్రామాల్లోనూ అత్యుత్తమ వసతులు కల్పిస్తాం.. రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా ఇస్తున్నాం... రైతులకు ఎకరాకు రూ.12 వేలు రైతు భరోసా ఇస్తున్నాం.. భూమి లేని కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నాం. పంటలకు కనీస మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దేశంలోనే రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేశాం. కేవలం మౌలిక వసతుల వృద్ధితోనే తెలంగాణ రైజింగ్ కాదు... రైతులు, మహిళలు, యువత, పిల్లలు, వయోధికుల అందరి విషయంలోనూ మేం దృష్టి పెడుతున్నాం.. తెలంగాణ రైజింగ్లో వారూ భాగమే. రాజీవ్ ఆరోగ్య శ్రీ లో రూ.10 లక్షల మేర హెల్త్ కవరేజీ ఇస్తున్నాం.. ఆరోగ్య సమస్యలతో తెలంగాణలో ఎవరైనా ఏ ఆసుపత్రికి వెళ్లినా మేం చూసుకుంటున్నాం. విద్యా, నైపుణ్యాలు నా ప్రథమ ప్రాధాన్యాలు... అన్ని గురుకులాల్లో మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలను రెట్టింపు చేశాం.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నాం. తెలంగాణలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించాం.. నా అక్కాచెల్లెళ్లు ఇప్పటికే కోట్లాది బస్సు ప్రయాణాలు ఉచితంగా చేశారు. ఎంతో డబ్బును ఆదా చేసుకున్నారు. అక్కా చెల్లెళ్లకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాం. ఇళ్లకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఇస్తున్నాం. ప్రతి సంవత్సరం నాలుగు లక్షల ఇళ్లు నిర్మించనున్నాం. 20 లక్షల పేద కుటుంబాలు సొంత ఇళ్ల కల నెరవేరుతుందని నేను హామీ ఇస్తున్నా. సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ విధానం... దళితులు, ఓబీసీలు, గిరిజనులు, మైనారిటీలకు సామాజిక న్యాయం చేస్తామని మా నాయకుడు రాహుల్ గాంధీ అభయమిచ్చారు. సమగ్ర కుల సర్వే చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ.. దానిని అసెంబ్లీలోనూ ప్రవేశపెట్టాం. జనాభా దామాషా ప్రాతిపదికన మేం వనరులు సమకూర్చుతాం. వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మా మాదిగ సోదరసోదరీమణులు పోరాడుతున్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత వర్గీకరణ చేపట్టాలని మేం 2024, ఫిబ్రవరి 4న నిర్ణయం తీసుకున్నాం.. 2025, ఫిబ్రవరి 4న ప్రత్యేక శాసనసభ సమావేశం ఏర్పాటు చేసి దాని అమలుకు తీర్మానం చేశాం. ఫిబ్రవరి 4వ తేదీని ఇక నుంచి తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకోనున్నాం. సుపరిపాలన ఏడాదిలోనే ఎంత మార్పు తెస్తుందనేందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉదాహరణ. కేంద్ర ప్రభుత్వ తాజా ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం అతి తక్కువ ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రం తెలంగాణ. గ్లోబల్ ఏఐ యూసేజ్ రిపోర్ట్ ప్రకారం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంలో మేం ప్రథమ స్థానంలో ఉన్నాం. తలసరి ఆదాయంలోనూ మేం ప్రథమ స్థానంలో ఉన్నాం. ఇప్పుడు నేను మీ అందరిని ప్రశిస్తున్నాం... మా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వకూడదా..?
తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ అయితే అది భారతదేశ వృద్ధికి ప్రయోజనం కాదా..? కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు మద్దతుగా నిలవడం లేదు. ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు మద్దతుగా నిలవడం లేదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.


## Notice on Closure of Muthoot Money Ltd (Vehicle Loan) Branches

This to inform that our following Muthoot Money - Vehicle Loan branches have been closed/being closed as per the given details. All accounts maintained at these branches will be automatically transferred to our nearby branches or at Corporate Office. Customers are requested to contact your nearby branches as per the below details for your future correspondence or account related details.

| Sr. No. | Location | Region | Closed or Merged on | Branch Status | Branch Address | Address to Contact |
|---|---|---|---|---|---|---|
| 1. | Vijayawada | Andhra Pradesh | Will Be Closed On 28.02.25 | Stand Alone | Muthoot Money Ltd., D No 40-5/6-8/1, Sri Sai Nivas, 1st Floor, Middle Lane Of Cell Point & Lot Mobiles, M G Road, Vijayawada - 520010. | Muthoot Money Ltd., 3-6-2/1/1, Grandpa's Royal Mansion, Hyderabad – 500 029 |
| 2. | Guntur | Andhra Pradesh | Will Be Closed On 28.02.25 | Stand Alone | Muthoot Money Ltd., Dno 6 - 4 - 116, Janaki Complex, Near Sivalayam Temple, 4/5 Arundolpet, Guntur, Ap – 522002 | Muthoot Money Ltd., 3-6-2/1/1, Grandpa's Royal Mansion, Hyderabad – 500 029 |
| 3. | Rajamundry | Andhra Pradesh | Will Be Closed On 28.02.25 | Stand Alone | Muthoot Money Ltd., H.No : 86-26-27/1, Above The Jampeta Co-Operative Bank, V.L. Puram Centre, Near Vinayaka Temple, Rajamundry - 533 103, A.P. | Muthoot Money Ltd., 3-6-2/1/1, Grandpa's Royal Mansion, Hyderabad – 500 029 |
| 4. | Visakapatnam | Andhra Pradesh | Will Be Closed On 28.02.25 | Stand Alone | Muthoot Money Ltd., D.No: 45-34/13a, Rajagiri Royal Complex, Akkayyapalem Main Road, Akkayyapalem, Visakapatnam - 530016, A.P. | Muthoot Money Ltd., 3-6-2/1/1, Grandpa's Royal Mansion, Hyderabad – 500 029 |
| 5. | Cuddapah | Andhra Pradesh | Will Be Closed On 24.03.25 | Stand Alone | Muthoot Money Ltd., D.No: 1/2553, 2nd Floor, L.K.R. Towers, Kadappa - 516 001, Andhrapradesh | Muthoot Money Ltd., 3-6-2/1/1, Grandpa's Royal Mansion, Hyderabad – 500 029 |
| 6. | Nellore | Andhra Pradesh | Will Be Closed On 07.04.25 | Stand Alone | Muthoot Money Ltd., 29-2-197-2, Raju Complex, Opp. RTO Office Road Mini By Pass, Nellore – 524 004 | Muthoot Money Ltd., 3-6-2/1/1, Grandpa's Royal Mansion, Hyderabad – 500 029 |

For any further assistance you may also contact / write to Mrs.Tejavath Lakshmi, Contact Number: 7382133076
**frontoffice.hyd@muthootmoney.in** and also can contact at our corporate office at below mentioned address.

Date : 01.02.2025
Place : Hyderabad

Muthoot Money
Muthoot Money Limited
3-6-2/1/1,3rd Floor, Grandpa's Royal Mansion, Liberty Circle, Himayathnagar, Hyderabad-500029. Ph Nos.040-35762092


# ముక్తేశ్వరుని సేవలో మంత్రులు

● దేశంలోనే ఏకైక దేవస్థానం తెలంగాణలో వుండటం మన అదృష్టం ● మహాకుంభమేళ జరుగుతున్నవేళ త్రివేణి సంగమంలో మహాకుంభాభిషేక ఘట్టం ఆవిష్కృతం కావడం గొప్ప అనుభూతినిచ్చింది
● ప్రత్యేక పూజలు నిర్వహించిన సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర దేవాలయంలో 42 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత నిర్వహించిన మహా కుంభాభిషేకంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి పాల్గొన్నారు. వేద పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య శృంగేరి పీఠానికి సంబంధించిన తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి ఆధ్వర్యంలో వైభవోపేతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తుల రాకతో మహాకుంభాభిషేకం జరుగుతున్నంత సేపు ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద వెలసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం ప్రాచీనమైనది, ప్రాశస్త్యమైనదని అన్నారు. ముక్తేశ్వర, కాళేశ్వరులు కొలువైన దేశంలోనే ఏకైక దేవస్థానం తెలంగాణలో వుండటం మన అదృష్టమని అన్నారు. గంగా, యమునా, సరస్వతి సంఘమైన ప్రయాగరాజ్ లో మహాకుంభమేళ జరుగుతున్న సమయంలోనే కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మహాకుంభాభిషేక ఘట్టం ఆవిష్కృతం కావడం గొప్ప అనుభూతినిచ్చిందని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతి నది పుష్కారాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులతో మంత్రి సురేఖ మాట్లాడారు.



పలువురు కోరిక మేరకు వారితో సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్జేసీ రామకృష్ణారావు పాల్గొన్నారు.

# కులగణన తప్పుల తడక

● వెంటనే రీ సర్వే చేయండి ● బీసీల ఇంటర్నల్ మీటింగ్లో కేటీఆర్ వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బీసీ నాయకుల సమావేశం నిర్వహించారు. తాజా రాజకీయ పరిణామాలపై పార్టీ సీనియర్ నేతలు, ముఖ్య నాయకులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బలహీన వర్గాలకు ఈ ప్రభుత్వం చేసిన నయవంచనను అసెంబ్లీలో, మండలిలో ఎండగట్టామని అన్నారు. తప్పుల తడకగా ఉన్న కులగణనను మళ్లీ నిర్వహించాలని కోరామని తెలిపారు. బీసీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తూనే ఉందని ఆరోపించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో కామారెడ్డిలో డిక్లరేషన్ చేశారు.. కానీ కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందని అన్నారు. 15 లక్షల మంది బీసీలను తక్కువ చేసి చూపించారని అన్నారు. మరో 15 రోజుల్లో బీసీ కులగణన చేయండి.. తాము సర్వేలో పాల్గొనలేదు అని అసెంబ్లీలో అన్నారు.. ఈసారి తాము కూడా సర్వేలో పాల్గొంటామని కేటీఆర్ తెలిపారు.
కులగణన సర్వే వెంటనే రీ సర్వే చేయండని కేటీఆర్ కోరారు. రేపటి నుంచి మండలాల, జిల్లాల వారీగా బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తామని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఈ మీటింగ్ లో చాలా మాట్లాడుకున్నామని అన్నారు. తమ అధినేత కేసీఆర్తో మాట్లాడి తమ కార్యాచరణ ప్రకటిస్తామని కేటీఆర్ తెలిపారు. నరేంద్రమోడీ, రాహుల్ గాంధీ చాయ్ తాగే లోపు బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే అంశంపై ఫైనల్ చేయొచ్చునని పేర్కొన్నారు. కానీ కావాలని బీసీ రిజర్వేషన్లు చేయట్లేదని కేటీఆర్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం బీసీల కోసం మంత్రిత్వ శాఖ ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదు.. బీసీ లెక్క సమగ్రంగా తెలిసింది అంటే.. బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేతోనేనని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో 28 లక్షల బీసీలు తగ్గారు.. అంటే ఆ లెక్క బీఆర్ఎస్ లెక్కలు ఉన్నవి కాబట్టే తెలిశాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ సమగ్ర కుటుంబ సర్వే చేయలేదని మాట్లాడారు.. సమగ్ర కుటుంబ సర్వే ఎందుకు చేశామో అందరికి ఇప్పుడు తెలుస్తుందన్నారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ 34 సీట్లు బీసీలకు ఇస్తామని చెప్పి 19 సీట్లు ఇచ్చారని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ చేసిన సర్వేని చెత్త బుట్టలో వేయాలని దుయ్యబట్టారు. కేసీఆర్ తలసాని శ్రీనివాస్ కు ఫోన్ చేసి బీఆర్ఎస్లో చేసిన సర్వేకి లెక్క ఎలా తగ్గుతుందని అసెంబ్లీలో ప్రశ్నించమని చెప్పారన్నారు. త్వరలో బీసీ సభ నిర్వహిస్తామని.. ముఖ్య అతిథిగా పార్టీ అధినేత కేసీఆర్ హాజరవుతారని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్లు కామారెడ్డి డిక్లరేషన్ సభ పెట్టిన చోటనే బీసీ సభ నిర్వహిస్తామని చెప్పారు. నియోజకవర్గాల్లో, మండలాల్లో కాంగ్రెస్ బీసీలని మోసం చేసిందని కార్యక్రమాలు చేపడతామని కేటీఆర్ అన్నారు.

# రూ.2 లక్షల రుణమాఫీ అంతంత మాత్రమే



● సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు బహిరంగ లేఖ
● రైతు భరోసా పెట్టుబడి సాయానికి కోతలు
● బోనస్ డబ్బులను బోగస్ అన్నట్లుగానే ఎగవేస్తున్నారని విమర్శ

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట మీరు అనేక హామీలను ఇచ్చారని.. అందులో రూ.2 లక్షల రుణమాఫీ అంతంత మాత్రమే పూర్తి చేశారని పేర్కొన్నారు. రైతు భరోసా పెట్టుబడి సాయానికి కోతలు పెట్టారని ఆరోపించారు. సన్నవడ్లకు మీరు ఇస్తానన్న బోనస్ డబ్బులను బోగస్ అన్నట్లుగానే ఎగవేస్తున్నారని హరీష్ రావు లేఖలో పేర్కొన్నారు.
మీ బోనస్ హామీ ఒక బోగస్ హామీగా మారిపోయిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 8,64,000 మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించిన రూ.432 కోట్ల బోనస్ చెల్లింపులు పెండింగ్ లోనే ఉన్నాయని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు నిలిపివేసి దాదావు 50 రోజులు గడిచిపోతున్నాయి.. కానీ ఇంత వరకు రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ కాలేదన్నారు. రెండో పంటకు సిద్ధం కావాల్సిన రైతులు బోనస్ డబ్బుల కోసం ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి దావురించదని దుయ్యబట్టారు.
నిన్నటికి నిన్న మహబూబ్ నగర్ జిల్లాలో ముచ్చింతల రైతులు తమ వడ్లు అమ్మి రెండు నెలలు అయినా ప్రభుత్వం బోనస్ చెల్లించడం లేదంటూ జిల్లా కలెక్టరును కలిస్తే బోనస్ డబ్బులు పెండింగ్లో ఉన్నది నిజమే.. ప్రభుత్వం విడుదల ఆలస్యం అవుతుందని సమాధానం ఇచ్చారని అన్నారు.
ప్రభుత్వాన్ని నమ్మి ధాన్యాన్ని విక్రయిస్తే, తమను ప్రభుత్వం మోసం చేసిందని రైతులు ఆందోళన చెందుతున్నారని హరీష్ రావు లేఖలో తెలిపారు. వరంగల్ రైతు డిక్లరేషన్ అబద్ధమా..? మీరిచ్చిన బాండ్ పేపర్ బూటకమా..? సమాధానం చెప్పాలని కోరారు. కేసీఆర్ పాలనలో రైతులంతా గుండె ధైర్యంతో వ్యవసాయాన్ని పండగలా చేశారని తెలిపారు. కానీ మీ పాలనలో వ్యవసాయం దండగలా మారి రైతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని హరీష్ రావు ఆరోపించారు.
రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి వారి పక్షాన తక్షణమే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీష్ రావు లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తవ్వుకున్న గ్యారెంటీల గోతిలో తానే సమాధి అవుతున్నదని హరీస్ రావు విమర్శించారు. ఇక్కడి గ్యారెంటీల వైఫల్యం హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలో ఎఫెక్ట్ పడిందని తెలిపారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ పార్టీని గాల్లో కలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీది జగమంత పాలన.. కాంగ్రెస్ పార్టీది సగమంత పాలన అని విమర్శించారు.. తమది అసలు పాలన మీది కొసరు పాలన అని అన్నారు. సంక్షేమం, సంపూర్ణం, సంతోషం, సంతృప్తి ఇది బీఆర్ఎస్ విధానమని తెలిపారు. సంక్షోభం, అసంపూర్ణం, అసంతృప్తి, అసహనం ఇది కాంగ్రెస్ విధానం అని దుయ్యబట్టారు.

## ఢిల్లీలో బీజేపీ గెలుపుపై డీకే అరుణ



తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి నమూనాను నమ్మి ఢిల్లీలో ప్రజలు బీజేపీని గెలిపించారని, మాజీ సీఎం కేజ్రీవాల్ అవినీతిని ప్రజలు ఎండగెట్టారని మహబూబ్నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఢిల్లీలో బీజేపీ గెలుపుపై స్పందించిన ఆమె ఆదివారం మహబూబ్నగర్లో జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. స్థానిక సంస్థల్లో లబ్ధికోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకోమాట చెబుతుందని, రుణమాఫీ, రైతు భరోసా అమలులో ప్రభుత్వం విఫలమయ్యిందని డీకే అరుణ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలి

● కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పార్టీ అందించిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెల్లాలి
● కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో అనేక పథకాలను అమలు చేసినం
● ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే 6 గ్యారెంటీలు అమలు చేసినం
● మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; గోవిందారావుపేట మండల కేంద్రంలోని పి ఎస్ ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ గారి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు నుండి ఇప్పటి వరకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని నాయకుల కార్యకర్తల మధ్య ఎలాంటి విభేదాలు ఉన్న మా దృష్టికి తీసుకు రావాలని అంతే తప్ప పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నాయకులు గ్రామాల్లో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే వెంటనే ఖండించాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలములో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్ష రైతు రుణమాఫీ చేసినం 2ఉచిత విద్యుత్ 200యూనిట్లు, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, బీసీ కమీషన్ ఏర్పాటు, కులగణన చేపట్టినం రైతు కమీషన్ ఏర్పాటు, విద్యా కమీషన్ ఏర్పాటు, వైశ్య



కార్పొరేషన్, రైతు కూలీలకు రైతు భరోసా, సన్న వడ్లకు 500 బోనస్, సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలుతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము.గ్రూప్ 1 పరీక్ష సక్సెస్ ఫుల్ చేశాము. వర్గీకరణ పూర్తి చేశాము.25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము.తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 25 వేల టీచర్ పోస్టులు ఖాళీలు భర్తీ ఎప్పుడు?

తెలంగాణ బ్యూరో‌ప్రతినిధిః ఈరోజు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో నిరుద్యోగ చేసి చైర్మన్ నీలా వెంకటేష్ సైదులు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని గురుకులాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులల్లో 12 వేల టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని అదేవిధంగా పిఈటి పోస్టులను 16 వందల పోస్టులు ఖాళీగా ఉన్నాయి అవి వెంటనే భర్తీ చేయాలని క్రాఫ్ట్ టీచర్లను లైబ్రరీ పోస్టులను ఇవన్నీ కూడా పెద్ద సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి.
వెంటనే భర్తీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కోర్ కమిటీ ద్వారా పోస్టులు భర్తీ చేసే విధంగా కార్యాచరణ ఏర్పాటు చేయాలని ఆర్ కృష్ణయ్య గారు డిమాండ్ చేశారు 2017లో పిఈటి పోస్టులను పోరాడిన దిశలో ప్రభుత్వం వాటిని ఫిలప్ చేయడ హర్షించదగ్గ విషయం ప్రైవేట్ పాఠశాలలకు కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల యొక్క విద్యా ప్రమాణాలు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంది ఇప్పటివరకు విద్యాశాఖ మినిస్టర్ లేకపోవడం విద్యాశాఖ




అధోగతి కావడం చాలా బాధాకరమైన విషయం వెంటనే టీచర్ పోస్టులను భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడ పోకుండా వెంటనే నోటిఫికేషన్ లో దిశగా ప్రయాణం చేయాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్ డిమాండ్ చేశారు.





suryaeditpage@gmail.com

## ఉడకని బియ్యం



గ్యాస్ కట్టేసింది
కట్టె కనుమరుగైంది
కరెంటును రెంటుకు తీసుకున్నా
కుక్కర్ కు వైరు తగిలించినా
అదిగో బల్బు వెలిగించి
నా మొహంలో ఆనందం
వెయ్యి ఓల్ట్ ల విద్యుత్ దీపమై
ప్రకాశించింది
కుక్కర్ లో ఎసరు మరుగుతోంది
కడుపులో ఆకలి గోల ఎక్కువైంది
కరెంటు ఉన్నపళంగా పోయింది
నిరాశ నాలో కమ్ముకుపోయింది
కరెంటు
మళ్లీ వచ్చింది
మళ్ళీ ఆనందం
మళ్లీ పోయింది
మళ్లీ నిరాశ
అన్నం ఉడకలేక ఉడుకుతోంది
ఎసురు మరగలేక మరుగుతోంది
మళ్లీ కరెంట్ కట్
ఆకలి పేగు తెగినంత బాధైంది
పొంగుకొచ్చిన ఎసరు
సద్దుమనిగి కూర్చునేసింది
చూపులన్నీ కరెంటు బల్బుపైనే
చివరికి అన్నం ఉడకలేదు
కరెంటు సమయానికి రాలేదు
మాడిన కడుపుతో
నానిపోయిన బీము
దొడ్లో చాప పైన ఆరబోసుకున్నాను
చేతిలో
చిల్లిగవ్వ లేదు
అన్నం మెతుకులు ఉడకనేలేదు
కరెంటు బిల్లు
గద్దలా వాలిపోయింది ముంగిట్లో
బిల్లు వైపు
ఉడకని అన్నం వైపు
కామ్ గా వేలాడుతున్న బల్బు వైపు
ఖాళీగున్న నా పొట్ట వైపు
ఒకసారి తేరిపార చూసుకున్నాను
గట్టిగా పగలబడి నవ్వేసి
వంద రూపాయల నోటు వైపు చూసి
బిగ్గరగా ఏడ్చేసాను
వెంటనే కరెంటు వచ్చింది
ఆ వెల్తురులో
ఉడకని బియ్యం మెరిసిపోతోంది
నిండని కడుపులో చీకటి పడింది
సగటు జీవితమంటే అంతేమరి

**- నరెద్దుల రాజారెడ్డి**

## పాకులాటల రాజకీయం



ప్రతిపక్షంలో ఉన్నప్పుడు
అధికారం కోసం పోరాటాలు
అధికారంలోకి రాగానే
పదవుల కోసం ఆరాటాలు
రాగానే
ఉన్నత పదవుల కోసం పాకులాటలు
ఆ పదవులు రాగానే
వాటిని కాపాడుకోవడానికి
కుట్రలు ఎన్ని పన్నాలో%ౌ
కుయుక్తులు ఎన్ని వేయాలో%ౌ
ఎత్తుకు పైఎత్తులు వేసే
జిత్తులమారి నక్క ఆలోచనలు
ఎన్ని చేయాలో
క్షణానికొక రంగులు మార్చే ఊసరవెల్లిలా
పదవుల కోసం పార్టీలెన్ని మారాలో
కేవలం అలంకార ప్రదమైన
ఆ పదవులని చూసి
మురిసిపోతున్న నాయకులారా
సామాన్యుడి ఘోష వినపడుతోందా?
కర్షకుల కన్నీరు కనపడుతోందా?
మీరు
చేసే ఈ కంపు రాజకీయం కన్నా
మురికి కాల్వ పక్కన కంపులో
బ్రతుకుతున్న వారే నయం
మనుషులు మురికిగా ఉన్నా
వాళ్ళ మనసులు స్వచ్ఛం
తుమ్మితే ఊడిపోయే పదవులపై
మీకు ఎందుకంత వ్యామోహం?

**-కోనేటి నరేష్**
**8499847863**

## చలిమంట లేచింది . . .



మంచి
తత్త్వమే మానవత్వం
మనిషిలోని మంచి
తత్వమే మానవత్వం
మంచికి మానవత్వానికి
డబ్బుతో పనిలేదు
ఆర్ద్రత ఆదరణ కలిగిన
మనసు ఉంటే చాలు
జనహితమే మన
అభిమతమైతె
అలకల్లోలాలు
అలజడులు
అంతమవుతాయి
మానవత్వం లేని
మేధస్సుకంటే
మేధస్సు లేని
మానవత్వం
మంచిది
నిజమైన మిత్రులకు
మించిన ఆస్తి లేదు
స్నేహానికి కులం మతం
ప్రాంతం భాషా రంగు
ఎల్లలు అక్కర్లేదు
ఇరువురి మనసులోని
భావనలు కలిస్తే చాలు
ఒక చిరునవ్వుతో స్నేహం
మొదలౌతుంది
భరోసా భద్రతనిస్తుంది
షేరింగ్ కేరింగ్ కు
కేరాఫ్ గానిలుస్తుంది
స్నేహం దీపం లాంటిది
చీకట్లో గమ్యాన్ని
చూపిస్తుంది
మన
మంచి మాట
మనపైన వున్న కోపాన్ని
అంతం చేస్తుంది
మంచి మాటల
పూతోటలో మానవత్వం
పరిమళిస్తుంది
ఆనందం ఆత్మతృప్తి
చేకూరుతుంది
ఒక మంచి చూపు
అనుబంధాలను
ఆత్మీయతను
రక్షిస్తుంది
మన వ్యక్తిత్వమే
మన జీవితాన్ని
మార్చేస్తుంది
సముద్రంలో అలలు
ఎన్ని వున్న అందులో
తీరాన్ని చేరేవి కొన్నే
జీవితంలో ఎందరు
బంధువులు
స్నేహితులుజి
ఉన్న మనసులో
వుండేది కొందరే
వారే నిజమైన
స్నేహితులుజి
ఆత్మీయులు
తనకు ఎప్పుడు
కష్టాలు రావద్దు
అనుకోవడం
మనిషి తత్వం
తనకు వచ్చిన
కష్టం ఎవ్వరికీ
రావద్దు
అనుకోవడం
మానవత్వం
ఆరోగ్యాన్ని మించిన
ఆస్తిలేదు
నమ్మకాన్ని మించిన
తృప్తి లేదు
జీవితాన్ని మించిన
పుస్తకం లేదు
అంతరాత్మను
మించిన గురువులేదు
అనుభవాన్ని
మించిన పాఠం లేదు
మమత మానవీయత
పునాదులపైజి
మానవ సేవచేద్దాం
మర్యాద మన్నన
సంతృప్తిని సంపదగా
పొందుదాం
మనిషి ఆశావాదంతో
జీవించాలి
చీకటిని నిందిస్తూ
కూర్చునే కంటే
ఓ కొవ్వొత్తిని
వెలిగించండి
చీకటిని తొలగించి
వెలుగును ఇచ్చే
దివ్వెల మైదాం
హింసా రహిత
సమాజ స్థాపనకు
ఉద్యమిద్దాం.

**నేదునూరి కనకయ్య**
**9440245771**

# ప్రపంచోత్పత్తి, సృష్టి వివరణ ఆరంభం



**వనం జ్వాలా నరసింహారావు**
**80081 37012**

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝరి**
**పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

పరీక్షిన్మహారాజుకు శుక మహర్షి చెప్పిన అంశాలలో భాగంగా, పరీక్షిత్తు వేసిన ఒక ప్రశ్న, సమస్త ప్రాణికోటి తోడి-పొందిక ఏవిధంగా ఏర్పడింది? దానికి కారణం ఏమిటి? అలా ఏర్పడడం వ్యక్తి పూర్వం చేసిన కర్మల వల్లనా? అని. ఆవివరాలన్నీ తనకు విడమర్చి చెప్పమని అడిగాడు శుకుడిని పరీక్షిత్తు. అలా మొదలైంది ప్రపంచోత్పత్తి, సృష్టి వివరణ.

'పరమాత్మ నాభి కేంద్రంగా, పద్నాలుగు భువనాలకు కారణమైన ఒక పద్మం పుట్టింది. అందులో నుండి బ్రహ్మ పుట్టాడు. ఆ బ్రహ్మ పూనుకుని జీవులను సృష్టించాడని చెప్పుకున్నాం కదా! అలాంటి బ్రహ్మ ఏవిధంగా పరాత్పరుడి రూపాన్ని కళ్లారా చూడగలిగాడు? విష్ణువుకు, బ్రహ్మకు, అవ-యవాల రూపులో కాని, వాటి కూర్పులో కాని, భావంలో కాని, జాడల్లో కాని ఏమైనా తేడా వుందా? ఆ సర్వాత్ముడు మాయా నిర్దేశకుడై ఏవిధంగా, ఎక్కడ పవళించాడు? ఆ మహాపురుషుడి అంగాల నుండి లోకాలు ఎలా కల్పించబడ్డాయి? కాలాల స్వభావం ఎలా ఉంటుంది? దేవతల, పితృదేవతల, మానవ మాత్రుల ఆయుః పరిమితి ఎంత? కాల ప్రవృత్తి ఏమిటి? ప్రాణులు వారి కర్మానుసారం ఏఏ లోకాలకు వెళ్తారు? ఎలాంటి కర్మలు చేస్తే దేవతలుగా అవతరించవచ్చు?'

'ఈ నేల అట్టడుగున ఉండే పాతాళలోకం, దిక్కులు, నింగి, గ్రహాలూ, చుక్కలు, కొండలు, నదులు, సముద్రాలు, దీవులు.....ఇవన్నీ ఏవిధంగా పుట్టాయి? వీటిలోని ప్రాణికోటి జననాలు ఎలా ఉంటాయి? ఆకాశం లోపలి, బ్రహ్మాండం వెలుపలి కొలమానం ఎంత? విష్ణువు అవతార చరిత్రలు, యుగాలు, యుగాల కొలమానాలు, యుగధర్మాలు, ఒక్కో యుగంలో మానవులు పాటించాల్సిన సామాన్య-విశేష ధర్మాలు, ఆయాజాతుల ప్రత్యేక ధర్మాలు, రాజర్షి ధర్మాలు, ఆపద్ధర్మాలు, బతుకు తెరువుకు ఉపకరించే ధర్మాలు ఎలా ఉంటాయి? దేవుడిని పూజించే పద్ధతి ఏమిటి? యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధి అనే ఎనిమిది యోగాలు ఎలా ఉంటాయి? అణిమ, మహిమ, లఘిమ, గరిమ, ప్రాప్తి, ప్రాకామ్య, ఈశిత్వ, వశిత్వ, అనే ఎనిమిది సిద్ధుల విధానం ఎలా ఉంటుంది? వాళ్ల "అర్చిరాది" మార్గాలు ఏమిటి?'

'ఋగ్యజుస్సామాథర్వాది నాలుగు వేదాలు, ధనుర్వేదం, ఆయుర్వేదం, గాంధర్వవేదం, అథర్వవేదం అనే నాలుగు ఉపవేదాలు, పద్దెనిమిది స్మృతులు, ఇతిహాసాలు, పురాణాలు పుట్టిన తీరుతెన్నులు ఎలాంటివి? కల్పాల నడుమ సంభవించే ప్రళయం, దాని రూపు, కల్పాంతంలో సంభవించే పెద్ద ముప్పు ఎలా ఉంటుంది? యాగాది సంబంధిత కర్మలు, నూతులు, కొలనులు, చెరువులు, గుళ్లు లాంటి వాటి నిర్మాణం, అన్నదానం, ఉపవనాల ఏర్పాటు, ధర్మశాస్త్రాలు వచించిన పనులు ఎలా చేయాలి? హోమాదుల ఆచరణ పద్ధతులు, ప్రాణుల పుట్టుక, ధర్మార్థకామాలనే మూడు పురుషార్థాలను అమలుపరిచే తీరు, దైవాన్ని, వేదధర్మాలను విశ్వసించనివారి జన్మలు, జీవాత్ముడిని కట్టి వుంచే విధం, ముక్తిని సాధించే తీరు, తన ఇచ్ఛానుసారం సంచరించే ఈశ్వరుడి విషయం, సర్వాధిపతిగా భగవానుడు జీవులతో వినోదించే విధానం.'

భాగవత పురాణం చెప్తానన్న శుకుడు

ఈ విషయాలన్నీ చెప్పమని అడిగాడు శుకమునిని పరీక్షిత్తు. జవాబుగా శుకుడు, 'భాగవత పురాణాన్ని చెప్పుతాను విన' మని అన్నాడు. వాస్తవానికి ఆ పురాణాన్ని బ్రహ్మ-నారద సంవాదం రూపంలో ఆవిర్భవించింది మొదలు. అది వేదంతో సమానమైనది. దాన్ని మొదలు సర్వేశ్వరుడు బ్రహ్మకల్పంలో బ్రహ్మకు బోధించాడు. ఇదే విదుర మైత్రేయ సంవాదంగా భాగవతంలో చెప్పడం జరిగింది. దాన్నే సూతుడు శౌనకాది మహాయోగులకు చెప్పాడని శుకుడు పరీక్షిత్తుతో అని, ఆ విషయాలను ఆయనకు తెలియచేశాడు సవివరంగా. అవి:

జీవికి శరీరంతో సంబంధం కలిగే అవకాశం ఎలా ఏర్పడుతుందనేది చాలా ముఖ్యంగా అవగాహన చేసుకోవాల్సిన అంశం. పరమేశ్వరుడి మాయ లేకపోతే ఆ బంధం ఏర్పడదు. జీవి విష్ణుమాయా మహిమవల్ల పంచ భూతాలతో కూడిన దేహసంబంధం కలవాడు అవుతాడు. ఆ మాయ వల్లే జీవి బాల్యం, కౌమారం, యవ్వనం అనే వయో వ్యవస్థలను పొందుతాడు. విష్ణుమాయా ప్రభావం వల్లే జీవి మానవుడిగానో, దేవతగానో ఆకారం పొందుతాడు. "నేను", "ఇది నాది" అనే భావనలతో సంసార మాయకు కట్టుపడి పోతాడు. పరమాత్ముడి మాయే అన్నిటికీ మూలకారణం. ఇలా బందితుడైన ప్రాణికి భగవంతుడి మీద భక్తి కలగడం వల్ల మోక్షం ఏవిధంగా కలుగుతుందనేది ప్రశ్నార్థకం. అదెలా అంటే, ఎప్పుడూ జీవిలో ప్రకృతినీ, పురుషుడినీ అధిగమించే "బ్రహ్మతత్త్వం" ఉంటుంది. బ్రహ్మ ధ్యానంలో జీవి శ్రద్ధ చూపినప్పుడు మోహం వీడిపోతుంది. "నేను", "నాది" అనే సంసార బంధం వదిలిపోతుంది. దాంతో మోక్షాన్ని పొందుతాడు.

జీవుడికీ, పరమాత్ముడికీ శారీరక సంబంధాలు కన్పిస్తుంటాయి. అలాంటి శరీరాన్ని ధరించిన భగవంతుడి పట్ల భక్తి కలిగి ఉండడం వల్ల జీవుడికి మోక్షం ఎలా కలుగుతుందనే ప్రశ్న రావచ్చు. జీవుడు అవిద్యాప్రభావం కలవాడు. దానివల్ల, కర్మానుసారంగా శరీర బంధం ఏర్పడుతుంది. ఆ సంబంధం మిథ్యా రోపమైనది. పరమేశ్వరుడు తన యోగ మాయా ప్రభావం వల్ల విలాసవంతమైన శరీరాలలో ప్రకాశిస్తుంటాడు. అందువల్ల జీవుడికి భగవద్భక్తి మోక్షాన్ని తప్పక ప్రసాదిస్తుంది.

బ్రహ్మ తన పుట్టుకకు చోటైన పద్మం గురించి తెల్సుకోవాలనుకున్నాడు. చుట్టూ ఉన్న నీళ్లలో వెతికాడు కాని, పద్మం మూలం కనుక్కోలేక విసిగి



## శ్రీ మహాభాగవత కథ-22

పోయాడు. వెనక్కు వచ్చి, మళ్లీ ఆ కమలంలోనే కూర్చున్న అతడికి లోకాలను సృష్టించాలనే కోరిక కలిగింది. ఎలా చేయాలో అర్థం కాలేదు. ఇంతలో నీళ్ల మధ్య నుండి ఒక ధ్వని వినపడింది. "తప" అనే పదం విన్నాడు ఆ ధ్వనిలో నుండి. ఆ పలికింది ఎవరో అతడు తెలుసుకోలేక పోయాడు. ఆ శబ్దం తనను తపస్సు చేయమని ఆదేశించినట్లు భావించాడు. వేయి దివ్య సంవత్సరాలు తపస్సు చేశాడు బ్రహ్మ. ఈశ్వరుడు ప్రత్యక్షమయ్యాడు. పరమపదాన్ని తన ఎదుట చూశాడు. అక్కడ అంతా "విష్ణుమయం" గా కనిపించింది. వేదమంత్రాలు వినపడ్డాయి. వైకుంఠ భవనం మహిమతో వెలిగిపోతూ ఉన్నది. అక్కడ లక్ష్మీదేవి సరసన అన్ని ఐశ్వర్యాలతో, అతిశయించినవాడు, సర్వేశ్వరుడు, పరమపురుషుడు, పద్మాక్షుడు అయిన శ్రీమన్నారాయణుడు బ్రహ్మకు దర్శనమిచ్చాడు.

బ్రహ్మ తపస్సుకు మెచ్చాననే, ఏమి కావాలనో కోరుకోమనీ అన్నాడు విష్ణుమూర్తి. ఆ మహాత్ముడి మహాత్మ్యాన్ని గ్రహించుకునే తెలివిని ప్రసాదించమని కోరాడు బ్రహ్మ. లోక సృష్టి నిర్మాణంలోని మాయావిధానం గురించి కూడా అడిగాడు. దాన్ని తెలియపరుస్తానని అన్నాడు విష్ణువు ఈ విధంగా: 'లేని పదార్థం నా ప్రభావంతో ఉన్నట్లుగా, తిరిగి చూస్తే లేనట్లుగా తోచడమే నాదైన మాయా ప్రత్యేకం. పంచమహా భూతాలు, భౌతిక వస్తువులలో ఏవిధంగా ప్రవేశించి ఉంటానో ఆ విధంగానే నేను ఈ భూత-భౌతికాలైన సమస్త కార్యాలలో సత్త్వాది రూపాలలో చొచ్చి ఉంటాను. భూత-భౌతికాలు కారణదశను పొంది, నాలో వ్యక్తరూపాన్ని పొంది, స్ఫుటంగా ఉండవు. అన్ని ప్రదేశాలలో, అన్ని వేళలా, ఏది ఆకళింపుకు వస్తుందో అదే పరబ్రహ్మ స్వరూపం. నా తత్త్వస్వరూపకమైన అర్థమే పరబ్రహ్మ స్వరూపం అని తెలుసుకోవాలి. దీన్ని నీ మనసులో నిలుపుకుని సృష్టి సాగిస్తే ఎలాంటి మోహమూ నీ దగ్గరకు రాదు' అని భగవానుడు బోధించాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం,**
**రామకృష్ణ మఠంప్రచురణ ఆధారంగా)**

## ఏకనాథ్ ఈశ్వరన్ రాసిన భగవద్గీత




భగవద్గీత అత్యంత గౌరవనీయమైన ఆధ్యాత్మిక గ్రంథాలలో ఒకటి, ఇది సమయం, సంస్కృతి మరియు వ్యక్తిగత నమ్మకాలను అధిగమించే జ్ఞానాన్ని అందిస్తుంది. ఏకనాథ్ ఈశ్వరన్ ఈ పవిత్ర గ్రంథం యొక్క అనువాదం మరియు పరిచయం దాని బోధనలను ఆధునిక ప్రేక్షకులకు స్పష్టత మరియు లోతుతో తీసుకువస్తుంది. 1961లో ఈశ్వరన్ స్థాపించిన లాభాపేక్షలేని సంస్థ అయిన బ్లూ మౌంటైన్ సెంటర్ ఆఫ్ మెడిటేషన్ యొక్క ప్రచురణ విభాగం అయిన నీలగిరి ప్రెస్ ప్రచురించిన ఈ ఎడిషన్ ఒక తాత్విక గ్రంథంగా మరియు జీవిత సవాళ్లకు ఆచరణాత్మక మార్గదర్శిగా పనిచేస్తుంది.

ఈశ్వరన్ అనువదించిన భగవద్గీత దాని బోధనలకు సమగ్రమైన మరియు సులభంగా అర్థమయ్యే విధానాన్ని అందిస్తుంది. జీవితపు ˇవాళ్లను ఎదుర్కోవటానికి మార్గసూచిగా,మార్గదర్శిగా ఈ గ్రంథాన్ని ఆయన అందిస్తారు. ఆత్మాన్వేషణ మరియు జ్ఞానోదయానికి వివిధ మార్గాలను సూచిస్తూ, ఈ గ్రంథం మనకు సహాయపడుతుంది . ఆయన వ్యాఖ్యానం కేవలం సిద్ధాంతపరమైన తత్వశాస్త్రాన్ని మాత్రమే కాకుండా, ఆచరణాత్మకమైన అనుభవాన్ని కూడా ప్రధానంగా చేస్తుంది. దైనందిన జీవితంలో జ్ఞానాన్ని అన్వయించుకునే వారికీ ఇది వ్యక్తిగత మార్గదర్శకంగా మారుతుంది. ఈ విధంగా గీతా ప్రత్యేకతను పొందుతుంది, ఎందుకంటే ఇది మన జీవన ఉద్దేశ్యం, అస్తిత్వం, మరియు జీవన కళ గురించి మనం కలిగే ప్రశ్నలను అడిగి, వాటికి సమాధానాలు అందిస్తుంది.

ఉపనిషత్తులు మరియు ధమ్మపదం తో సహా గొప్ప ఆధ్యాత్మిక గ్రంథాలలో, భగవద్గీత- జ్ఞానం, ధ్యానం, చర్య మరియు భక్తి యొక్క సమగ్ర సంశ్లేషణగా నిలుస్తుంది. ఇది స్వీయ-సాక్షాత్కారానికి వివిధ మార్గాల యొక్క క్రమబద్ధమైన వివరణను అందిస్తుంది, వ్యక్తులు వారి స్వంత ఆసక్తులు, అభిరుచులు మరియు సామర్థ్యాలతో వారి అభ్యాసాలను సమలేఖనం చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఈ పుస్తకం యొక్క అత్యంత అద్భుతమైన అంశాలలో, ఈశ్వరన్ విధానం ఈ అనుకూలతను హైలైట్ చేస్తుందిబీ గీతను సమకాలీన అన్వేషకులు మరియు అనుభవజ్ఞులైన అభ్యాసకులు ఇద్దరికీ సంబంధితంగా చేస్తుంది.

ఇది వివిధ యుగాలు మరియు సంస్కృతులలో ఎలా ప్రతిధ్వనిస్తుందంటే, మహాత్మా గాంధీ తన వ్యక్తిగత మరియు రాజకీయ పోరాటాలలో మార్గదర్శక శక్తిగా ఉన్నట్లే, ఇది ప్రపంచవ్యాప్తంగా పాఠకులను ప్రేరేపిస్తూనే ఉంది. ఈశ్వరన్ అనువాదం ఈ సార్వత్రిక ఆకర్షణ యొక్క సారాన్ని సంగ్రహిస్తుంది. ఇది జ్ఞానం, సమగ్రత మరియు ఉద్దేశ్యంతో జీవించాలనుకునే ఎవరికైనా ఆధ్యాత్మిక పోషణకు మూలంగా మారుతుంది.

జీవిత రహస్యాలపై అంతర్దృష్టులను అందించే అనేక జ్ఞానోదయ పుస్తకాలు ఉన్నప్పటికీ, కొన్ని మాత్రమే శ్రీమద్ భగవద్గీతతో పోల్చగలవు. ఈశ్వరన్ యొక్క అనువాదం ఈ పవిత్ర గ్రంథాన్ని దాని లోతైన సందేశాన్ని తగ్గించకుండా అందుబాటులోకి తెస్తుంది. ఆధ్యాత్మిక ప్రయాణంలో ఉన్న ఎవరికైనా, వారు జ్ఞానం, ధ్యానం, క్రియ లేదా భక్తిని కోరుకునే వారైనా, ఆయన అనువాదం మరియు వ్యాఖ్యానం అమూల్యమైన వనరును అందిస్తాయి. స్థిరమైన మార్పు మరియు అనిశ్చితి ప్రపంచంలో, ఏకనాథ్ ఈశ్వరన్ సమర్పించిన భగవద్గీత, అర్థవంతమైన జీవనానికి కాలాతీతమైన మరియు అనివార్యమైన మార్గదర్శిగా మిగిలిపోయింది.

**సమీక్షులుః- మండా వెంకట అప్పారావు**
**(9347589272)**

## పుస్తకాల తోటలో..27

**డా:అమ్మిన@77298 83223**




సహృదయ బాల సాహితీసేనాని, బాలసాహిత్యంలో కేంద్ర సాహిత్య పురస్కారం పొందిన వినమ్ర శీలి, డి .కె.చదువుల బాబు గారు నేటితరం బాలసాహితీమూర్తుల్లో మేలి వరుసలో నిలుస్తారు, వీరు రాసిన పిల్లల కథా సంపుటి "పిల్లల స్వర్గం" లోని 26 కథలు నిత్యం మనం చూసే బాలల జీవితాలకు అద్దం పడతాయి. ఈ కథల్లోని సారం అటు పిల్లలే కాక, ఇటు తల్లిదండ్రులు జీర్ణం చేసుకోవాల్సిన అవసరం గురించి ఈ పుస్తకం గుర్తుచేస్తుంది.

నిత్యం పిల్లలతో మమేకమయ్యే చదువుల బాబు గారికి వారి మనస్తత్వం పూర్తిగా తెలుసు, అందుకే వారి మనసెరిగి వారికి అవసరమైన కథలను అందించారు ఆయన.

ఈ కథల్లో చక్కని సందేశాలతో పాటు మంచి నీతి విలువైన యుక్తి మనం గమనించవచ్చు, కేవలం సాధారణ కథలేగాక గౌతమ బుద్ధుడు, రామకృష్ణ పరమహంస, వివేకానంద, వంటి మహనీయుల జీవితాల్లోని ఆదర్శనీయ సంఘటనలు చిన్న చిన్న కథలుగా ఇందులో పొందుపరిచారు, అలాగే కరోలిన్ హెర్షల్" వంటి సాధారణ వంటలక్క తనదైన ఆత్మవిశ్వాసంతో సాధన చేసి ప్రసిద్ధ మహిళా ఖగోళ శాస్త్రవేత్తగా ఎదిగి, మూడు నక్షత్ర మండలాలు, 8తోకచుక్కలు, కనుగొన్న స్ఫూర్తి కథ మనం ఇందులో చదవచ్చును.

ఇక కథల యొక్క గొప్పతనం వివరిస్తూ నేటి తరం పిల్లలకు వాటి అవసరం ఎంతవరకు ఉందో కళ్ళకు కట్టిన కథ "పిల్లల స్వర్గం", పిల్లలు అంటే కేవలం చదువులు మార్కులకు మాత్రమే పరిమితం అన్న ఆలోచన సరైంది కాదు అనే విషయాన్ని ఈ కథలో వాస్తవ చిత్రణ చేసారు రచయిత చదువుల బాబు.

మనిషి యొక్క లోపాలు అన్నిటికన్నా పెద్ద లోపం కోపం అనే విషయాన్ని చక్కని హాస్యం కలగలిపి అందించిన కథ శనగ బుడ్డోడు ఐక్యతలోని ఆనందాన్ని ఆవిష్కరిస్తూ... మనిషికి శత్రు శేషం పనికిరాదనే మంచి విషయాన్ని ఆసక్తికరంగా చెప్పిన కథ "అనుభవసారం"

కనిపించని దేవుళ్ళ గురించి కన్నా..,.. కనిపించే దైవాలైన తల్లిదండ్రులను గౌరవించి ఆదరించడం ప్రతి మనిషి కర్తవ్యం, అంటూ అందరి ప్రధాన పనిని గుర్తుచేసిన మంచి కథ "ప్రత్యక్ష దైవాలు", అందరూ ఒకసారి చదివి తీరాలి.

ఏ ఆవిష్కరణ అయినా దాని ఫలితాలు ప్రయోజనాలు అందరికీ అందిన నాడే దాని విలువ పెరుగుతుంది లక్ష్యం నెరవేరుతుంది అనే మంచి నీతిని పంచిన చక్కని కథ "అర్హత" అదేవిధంగా నిజం నిప్పులాంటిది అనే సత్యం చాటిన చక్కని కథ "నిజం" అక్క తమ్ముడు తాము చెప్పిన అబద్ధాన్ని వాళ్ళ హెడ్మాస్టర్ ఎలా కనిపెట్టారో తెలుసుకోవాలంటే ఈ కథ చదవాల్సిందే!!

పోటీలలో పాల్గొనే విద్యార్థుల్లో ఉండే సాధారణ బిడియం పోగొట్టడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయరామయ్య గారు చెప్పిన నోబెల్ బహుమతి నేపథ్య కథ విద్యార్థుల్లో ఎలా ప్రేరణ కలిగించిందో తెలియాలి అంటే "అవకాశం" కథ చదవాలి, కథల్లో ఎంతో ఆసక్తి చదివించే గుణం ఉన్నట్టే కథల పేర్లు కూడా అంతే ఆసక్తి దయకంగా ఉన్నాయి, "అభిరుచులు ఆలోచనలు" "గెలుపు ఓటమి" "ఆచారాలు ఆంతర్యాలు" మొదలైన కథలు ఈ వరుసలో ఉన్నాయి ఈ చక్కని కథల పుస్తకం ప్రతి ఒక్కరు తప్పక చదివి తీరాలి.

**పిల్లల స్వర్గం (కథా సంపుటి) రచన: డి . కె.చదువుల బాబు, పేజీలు: 80, వెల: 40/- రూ, ప్రతులకు: రచయిత సెల్: 94407 03716.**

## నువ్వే నా విశ్వం



అడుగు తడబడి పడిపోతుంటే
గట్టిగా నా చెయ్యి పట్టుకున్నావు
అనుక్షణం నా ప్రాణంలా
నా ప్రక్కనే వుంటూ!
అమ్మ అనుకున్నా..!
తప్పటడుగుతో తల్లడిల్లుతుంటే
ఓదార్చి పోరాటాన్ని ప్రేమించేలా
ధైర్యం సంతకం నేర్పావు!
నాలోని గుండెకు ప్రతిరూపంలా!
నాన్న అనుకున్నా..!
నలుగురి నమ్మకాల నీడలో
ఓడిపోయి
వైరాగ్యంతో ఆత్మహత్యను
ఆశ్రయించి
ఇక ఈ తనువు చాలించాలనుకుంటే
అమృత జ్ఞానంతో నా చుట్టూ
వున్న అంధకారాన్ని మాయం
చేసావు!
గురువనుకున్నా..!
నేనెంటో నాకే సందేహం
వచ్చినప్పుడు
నన్ను ఓ పట్టుదలపు శిఖరంలా
మార్చి
పగలబడి నవ్విన నాటి
పరిస్థితులే ప్రశంసించేలా
అద్భుతాల తారలే తారసపడేలా
చేసావు!
దైవమను కున్నా..!
కాలం నాకు కలిపిన
కన్నప్రేగు బంధం నువ్వు..!
అహం లేని మానవత
దేహపు అవతారం నువ్వు..!
నా తొలి ముద్దు..
నా జీవిత అర్థపు తొలి పొద్దు
నువ్వే..!
"నువ్వే నా విశ్వం..
నేనే నీ శిల్పం..!
అన్నీ కలిపితే నువ్వే
నేనైనా నా స్నేహం..!
నా అర్ధాంగి రూపం..!!"

**ఫిజిక్స్ అరుణ్ కుమార్**
**9394749536**

## నీ చిరునవ్వుల చెరసాలలో



చిరకాలపు ఖైదీ ని
ముంగురుల సంకెళ్ళకు
ముందుగానే చిక్కుకొంటిని
ఆ కనురెప్పల ఊచల వెనుక
కదలని స్వచ్ఛంద బందీ ని
నీ ఊపిరి ఊసులు వింటూ
ముక్కెర కొక్కేనికి వేలాడుతుంటాను
ఆ చక్కెర గీతాల జలపాతాలలో
తడిసి ముద్దయినా
తచ్చాడుతుంటాను
పొమ్మనకు ప్రియా,
శిక్షను రద్దు చేసి, స్వేచ్ఛను
ప్రసాదించి
అందమైన ఈ బందిఖానా విడిచి
పొమ్మని
నన్నాదేశించకు ప్రియా!

**డా.డి.వి.జి.శంకరరావు,మాజీ ఎంపీ.**
**9440836931.**

## వృద్ధాప్య విలాపం



కొన ఊపిరితో కొట్టుమిట్టాడు
ప్రాప్తం
దీనత్వపు దీప విలాప తాపం
ఆందరిచూపుల్ని చిలుకొయ్యలకి
తగిలించారు
ఊపిరి ఉచ్ఛ్వాస నిశ్వాసల్లో ఉడుకుతోంది
కాలం చావుకి కాలు
దువ్వుమంటోంది
నోరు పిడచగట్టుకు పోయింది
కాళ్ళ కీళ్ళన్నీ కొయ్యబారిపోయాయి
దేహమంతా స్వేదంలో నానుతోంది
రేపా? మాపా? అన్నట్టే ఉంది
పానం!
పాలు పోసి పోసి గొంతునంతా
ట్రాఫిక్ జామ్ చేశారు
నిస్సహాయ స్థితిలో నిర్మానుష
నేత్రాన,
నిండా మునిగిన రాత్రులు
దర్శనమిచ్చాయి
విషాదాల తిమ్మిరి బుసలుకొట్టింది
హృదయం ఎన్నడూ చూడని
బాధని నింపుకొంది
ఓ జీవి కుప్పకూలిన కేక విని,
కుక్క అప్పుడే వింతగా
విలపించింది
చెట్టుపైన పక్షి తన పిల్లల్ని
రొమ్ముల్లో దాచుకొంది
ఊర్లోని జనాలంతా వారి
శయనమందిరాల్లో సుప్తగా
నిద్రిస్తున్నారు
ఆ ఆత్మఘోష మాత్రం మేఘాలకు
విన్పించింది
ఆ రోజంతా భోరున వర్షం
కురిసింది
వృద్ధాప్యం సుఖాల కంటే బాధల్ని
నింపుతుంది.
అందరి వృద్ధాప్యాలు సుఖాలయితే
ఎంత బాగుండునో?

**-బాలాజీ పోతుల**
**8179283830**

## నేస్తమా!



వెనకుండి,వెన్ను తట్టి
గమ్యాన్ని గుర్తుచేసి
కలతలను,కన్నీటి సుడులను
కౌగిలితో తుడిచేసి
వైఫల్యాల,వైకల్యాల
వెన్ను విరిచి, జతగా అడుగేసి
స్వార్థపు మోసాల
కుటిలత్వాన్ని జయించేసి
చెంతచేరి, చేయిపట్టి
సాహసించి బాసచేసి
ఆకలిదప్పులను,
ఆటంకాలను అధిగమించేసి
అమావాస్య చీకట్లను,
గ్రహణాలను విడిచేసి
అసాధ్యావరోధాలకు
విజయసాధన వారధి వేసిన
నీవుజి
నా నీడవా?అడుగు జాడవా?
నేస్తానివా? స్నేహ హస్తానివా?
మదిలో మెదిలే మాధవునివా?

**ధూళిపాళ్ళ మాధవికిషోర్**
**9949735253**

## మార్పు సహజం



నీ అడుగుల ముద్రలు
గతపు జాడలవుతాయి
అవగతమైన గతం
భవితకు పాటమవుతుంది!
నేడు అనేది
రేపటికి నిన్ననే కదా
తెలిసి కూడా
రేపటి గురించి బెంగ వద్దు!
తడబడని అడుగులు నీవైతే
ఆగిపోని పోరాటం నీదైతే
నేటి ఎదురుచూపు
రేపు గెలుపై
ఎదురుపడుతుంది!
గాయాలుకాని
యుద్ధముంటుందా
యుద్ధం లేని
జీవితముంటుందా
పోరాడితేనే కదా
ఓటమైనా, గెలుపైనా!
గాయమైన వేణువు
గేయాలు పలుకదా
చీకటి చివరనే కదా
వెలుగు చిరునామా!
మార్పు అన్నది సహజం!
అన్నిటికీ సాక్ష్యం కాలమే!!

**జగ్గయ్య.జి**
**9849525802**

# బిజినెస్

## రాడో నుంచి డయాస్టార్ ఒరిజినల్ ఎక్స్ తేజ్ చౌహాన్



హైదరాబాద్: "మాస్టర్ ఆఫ్ మెటీరియల్స్"గా పేరుగాంచిన రాడో తన తాజా రూపకల్పన అద్భుతాన్ని అందించింది. రాడో డయాస్టార్ ఒరిజినల్ ఎక్స్ తేజ్ చౌహాన్. ఈ అద్భుతమైన గడియారం డయాస్టార్ ఒరిజినల్ ప్రతిష్టాత్మక వారసత్వాన్ని సమకాలీన శైలి, అత్యాధునిక సాంకేతికతలతో మేళవించింది. బ్రిటిష్ ఇండస్ట్రియల్ డిజైనర్ తేజ్ చౌహాన్ యొక్క సృజనాత్మకత ఈ కళాఖండాన్ని మరింత విశిష్టంగా మార్చింది. సాంప్రదాయ క్లాసిక్ డిజైన్కు సరికొత్త రూపాన్ని అందిస్తూ, ఈ గడియారం పసిడి-రంగు పివిడి కోటింగ్ ఉన్న సెరామోస్ బెజెల్ తో మెరుస్తోంది. దీని తేలికపాటి గ్రే రంగు, దిండు ఆకారంలో రూపుదిద్దుకున్న రబ్బరు పట్టా సంప్రదాయాన్ని ఆధునికతతో మిళితం చేస్తుంది. మృదువైన నలుపు రంగు డయల్, వెండి మరియు నీలం రంగులతో మినిట్ ట్రాక్, అలాగే చౌహాన్ ప్రత్యేక ఫాంట్ డే-డేట్ డిస్ ప్లే కలయిక ఇది ఒక కళాత్మక అద్భుతంగా నిలుస్తుంది.

### జాగిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్
## మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు




హైదరాబాద్ - జాగిల్ ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్ ఖర్చు నిర్వహణ ఉత్పత్తులు మరియు పరిష్కారాలను అందించే సాస్ ఫిన్టెక్ ప్లేయర్, డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికం %ు% తొమ్మిది నెలలకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. జాగ్లే ప్రీపెయిడ్ ఓషన్ సర్వీసెస్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు మరియు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ రాజ్ పి నారాయణం పనితీరు గురించి వ్యాఖ్యానిస్తూ, "రాబడి, సర్దుబాటు చేయబడిన ఈబిఐటిఏ మరియు పాట్ పరంగా మా అత్యధిక త్రైమాసిక %ు% తొమ్మిది నెలవారీ పనితీరుతో ఇది మాకు మైలురాయిగా నిలిచింది. 25 మూడో త్రైమాసిక సమయంలో, కంపెనీ రూ 3,364 ఎంఎన్ టాప్లైన్ని అందించింది, ఇది 69% ప్రాతిపదికన వృద్ధి చెందింది, %×%రూ315 ఎంఎన్ ఈబిఐటిఏ సర్దుబాటు చేయబడింది, గత ఏడాది తో పోలిస్తే 38% పెరిగింది. సర్దుబాటు చేయబడిన ఈబిఐటిఏ మార్జిన్లు 9.4% వద్ద ఉన్నాయి

వ్యూహాత్మక సహకారాలకు సంబంధించి, మేము క్రెడిట్ కార్డ్ పరిష్కారాన్ని అందించడానికి భారతదేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ హెచ్డిఎఫ్సి తో 3 సంవత్సరాల భాగస్వామ్యంపై సంతకం చేసాము. అదనంగా, మేము మాస్టర్కార్డ్తో దీర్ఘకాలిక రెఫరల్ భాగస్వామ్య ప్రోగ్రామ్ను కుట్టాము, ఇది మార్కెట్లో మా పరిధిని విస్తరిస్తుంది. అన్నారు.

### నికాన్ నుంచి కూల్ పిక్స్ పి 1100
## కాంపాక్ట్ డిజిటల్ కెమెరా




న్యూఢిల్లీ - నికాన్ ఇండియా కూల్ పిక్స్ పి 1100 ఒక అత్యాధుని కమైన 125 ఎక్స్ ఆప్టికల్ సూపర్-టెలిఫోటో జూమ్తో కూడిన అత్యాధునిక కాంపాక్ట్ డిజిటల్ కెమెరాను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది, ఇది 3000 ఎంఎం కి సమానమైన ఆకట్టుకునే ఫోకల్ పొడవును అందిస్తోంది. అసాధారణమైన పనితీరును అందించడానికి రూపొందించబడిన,కూల్ పిక్స్ పి 1100 అత్యుత్తమ కార్యాచరణను నిర్ధారిస్తుంది, ఇది అద్భుతమైన, అధిక-నాణ్యత చిత్రాలు మరియు వీడియోలను సులభంగా సంగ్రహిం చడానికి అనువైన ఎంపికగా చేస్తుంది. సుదూర వన్యప్రాణుల నుండి క్లిష్టమైన వివరాల వరకు, ఈ కెమెరా ఔత్సాహికులు మరియు నిపుణుల కోసం ఖచ్చితత్వం మరియు బహుముఖ ప్రజ్ఞలో కొత్త బెంచ్మార్క్ను సెట్ చేస్తుంది.

నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్. సజ్జన్ కుమార్ మాట్లాడుతూ, కూల్ పిక్స్ పి 1100 అనేది కాంపాక్ట్ డిజిటల్ కెమెరా విభాగంలో గేమ్-ఛేంజర్, అసమానమైన బహుముఖ ప్రజ్ఞ కోసం అసాధారణమైన 125%ఇ% ఆప్టికల్ జూమ్ను అందిస్తోంది. ఇది సృజనాత్మకతను ప్రేరేపించేలా రూపొందించబడింది, అద్భుతమైన సూపర్-టెలిఫోటో చిత్రాలు మరియు వీడియోలను క్యాప్చర్ చేయడానికి వినియోగదారులను అనుమతిస్తుందివన్యప్రాణుల ఔత్సాహికులకు మరియు నిపుణులకు లేదా విషయానికి చేరువ కావడం సాధ్యం కాని పరిస్థితులకు సరైనది. , "ఈ ఆవిష్కరణ ఫోటోగ్రాఫర్లు మరియు వీడియోగ్రాఫర్లను ఖచ్చితత్వం, బహుముఖ ప్రజ్ఞ మరియు వాడుకలో సౌలభ్యాన్ని మిళితం చేసే సాధనాలతో శక్తివంతం చేయడంలోనికాన్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. నికాన్ ఇండియాలో, అన్ని స్థాయిలలో ఫోటోగ్రాఫర్లు మరియు వీడియోగ్రాఫర్ల కోసం అవకాశాలను పునర్నిర్వచించే ఆవిష్కరణలను అందించడం మాకు గర్వకారణం అన్నారు.

### ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్
## మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు




ముంబై : ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ డిసెంబర్ 31, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. 31 డిసెంబర్ 2024 నాటికి స్థూల ఎన్పిఏ 1.36%, 31 డిసెంబర్ 2023 నాటికి 1.40% - 4 బిపిఎస్ మెరుగుపడింది ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఎండి- సిఈఓ రిషి ఆనంద్ మాట్లాడుతూ "మేము ఈ ఆర్థిక ఏడాది మొదటి తొమ్మిది నెలలను బలమైన వృద్ధి ఊపందుకోవడంతో విజయవంతంగా ముగించాము. మా ఏయుఎం లో స్థిరమైన వృద్ధి ఉంది మరియు మేము రూ. %ూఖవీ% స్థాయికి చేరుకున్నాము. 25 మూడో త్రైమాసికం చివరి నాటికి 23,976 కోట్లు ఇది ఏయుఎంలో 21% వృద్ధి. చెల్లింపులు 20% వృద్ధితో బలంగా ఉన్నాయన్నారు. పట్టణీకరణ మరియు పెరుగుతున్న డిమాండ్ కారణంగా ప్రభుత్వ మద్దతు కీలకమైన వృద్ధి డ్రైవర్గా ఉంది. ఆదాయపు పన్ను మినహాయింపులపై ఇటీవలి బడ్జెట్ ప్రకటనలు తక్కువ మరియు మధ్య-ఆదాయ వర్గాల కొనుగోలు శక్తిని పెంచడానికి సిద్ధంగా ఉన్నాయి, ఇది గృహ రుణాలకు పెరిగిన డిమాండ్ను పెంచుతుంది. పిఎం ఆవాస్ యోజన కింద బడ్జెట్ కేటాయింపులు స్థోమత కార్యక్రమాలను మరింత మెరుగుపరుస్తాయి, ప్రధానంగా తక్కువ మరియు మధ్య-ఆదాయ రుణగ్రహీతలకు ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారాయన.

### ఫోర్బ్స్ ఇండియా అండర్ 30 జాబితాలో
## హైదరాబాద్ యువ పారిశ్రామికవేత్తలు




హైదరాబాద్ - భంజు, ఒక మార్గదర్శక గణిత విద్యా వేదిక హైదరాబాద్కు చెందిన నీలకంఠ భాను స్థాపించారు, దీనిని వరల్డ్స్ ఫాస్టెస్ట్ అని కూడా పిలుస్తారుహ్యూమన్ కాలిక్యులేటర్, ప్రతిష్టాత్మకమైన ఫోర్బ్స్ ఇండియా 30లో దాని చేరికను ప్రకటించినందుకు గర్వంగా ఉంది ఎడ్యుకేషన్ కేటగిరీ కింద 2025 కోసం 30 ఏళ్లలోపు జాబితా. భానుకి ఇది రెండోసారి ఫోర్బ్స్ చేత గుర్తించబడింది, గతంలో 2022 ఫోర్బ్స్ 30 కింద ఫీచర్ చేయబడింది 30 ఆసియా జాబితా. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపులో భానుతో పాటు భాంజు సహ వ్యవస్థాపకులు దేవులపల్లి లక్ష్మి కూడా ఉన్నారు. ప్రచోతన్, అల్లూరు ఉదయ్ కిరణ్, జొన్నల గడ్డ సాయి కృష్ణకాంత్.2020లో స్థాపించబడిన, భంజు గణిత భయంను నిర్మూలించడం లక్ష్యంగా పెట్టుకుంది, ఈ సమస్య 4లో 3ని ప్రభావితం చేస్తుంది ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు ఆందోళన, పేలవమైన విద్యా పనితీరు మరియు పరిమిత కెరీర్కు దారితీస్తున్నారు స్టీమ్ రంగాలలో అవకాశాలు. గణిత ఆందోళన ప్రాథమిక పాఠశాలలోనే ప్రారంభమై కొనసాగుతుంది యుక్తవయస్సులో, నేర్చుకోవడంలో ముఖ్యమైన అవరోధాన్ని సృష్టిస్తుంది. గణితాన్ని రూపొందించడమే భంజు లక్ష్యం. ఆకర్షణీయమైన, వినూత్నమైన మరియు వ్యక్తిగతీకరించిన అభ్యాసం ద్వారా విద్యార్థు లందరికీ సరదాగా మరియు అందుబాటులో ఉంటుంది అనుభవాలు, తద్వారా గణిత ఆందోళనను తొలగిస్తుంది మరియు జీవితకాల విశ్వాసాన్ని పెంపొందిస్తుంది.

భంజు వ్యవస్థాపకుడు సిఈఓ నీలకంఠ భాను మాట్లాడుతూ, "ఫోర్బ్స్ ఇండియాలో కనిపించడం 30 అండర్ 30 మళ్లీ ఒక అద్భుతమైన గౌరవం. భంజు లో, మా లక్ష్యం మరియు విద్యార్థులకు నిర్భయ. గణిత భయం మిలియన్ల మందిని ప్రభావితం చేస్తుంది, వాటిని అన్లాక్ చేయకుండా నిరోధిస్తుంది. నిజమైన సంభావ్యత. సహజమైన మరియు ఆకర్షణీయమైన అభ్యాసాన్ని నిర్మించడం ద్వారా దానిని మార్చడానికి మేము కట్టుబడి ఉన్నాము. చిన్నప్పటి నుండి గణితంపై విశ్వాసాన్ని పెంచే అనుభవాలు. కోసం భారత్లో నిర్మిస్తున్నాం ప్రపంచవ్యాప్తంగా గణిత విద్యలో ఇంటి పేరుగా మారాలనే ఆకాంక్షతో ప్రపంచం, మరియు ఇది. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందికి గణిత అభ్యాసాన్ని మార్చడానికి గుర్తింపు మమ్మల్ని ప్రేరేపిస్తుంది." అన్నారు.

## భారతదేశ కళాత్మక స్ఫూర్తిని నింపిన గురుగ్రామ్ ఉత్సవం




గురుగ్రామ్, : గురుగ్రామ్ మహానగరం లయ, రంగు మరియు సృజనాత్మకతతో సజీవంగా మారిం ది, ఇది ప్రారంభ గురుగ్రామ్ ఉత్సవాన్ని నిర్వహిం చింది, ఇది సంగీతం, నృత్యం, దృశ్య కళలు సంస్కృతి రంగాల నుండి ఉత్తమ సృజనాత్మక ప్రదర్శకులను ఒకచోట చేర్చిన కళలు మరియు సాంస్కృతిక కోలాహలం. ఫిబ్రవరి 8 మరియు 9 తేదీలలో ఎపిసెంటర్, అప్పారెల్ హౌస్లో జరిగిన ఈ ఉత్సవం సాంస్కృతిక మార్పిడికి ఒక వేదికను అందించింది మరియు కళాకారులు ప్రేక్షకుల మధ్య సంభాషణను ప్రోత్సహించింది.

ఉస్తాద్ ధ్యానేష్ ఖాన్ మరియు లెజెండరీ పండిట్ రవిశంకర్ వద్ద శిక్షణ పొందిన సరోద్ మాస్ట్రో పండిట్ పార్థో సారథి, ప్రముఖ ధృపద్ గాయకులలో ఒకరైన పండిట్ ఉదయ్ భవాల్కర్, సితార్ విద్వాంసుడు సమన్వయ సర్కార్, గాయకుడు దేబప్రియ సాంత్విక అధికారి గురువత్ కథానాయకుడు, కథానాయకుడు కథానాయకుడు, కథానాయకుడు కథానాయకుడు. వారి నిష్ణాతులైన మరియు మంత్రముగ్దులను చేసే ప్రదర్శనలతో సోయిరీ. ఈ కళాకారులతో పాటు పండిట్ వినోద్ లేలే, దేబ్జిత్ పుటితుండి మరియు తబలాపై మాధుర్జ్య బర్తకూర్ ఉన్నారు.

సరో ద్ విద్వాంసుడు పండిట్ పార్థో సరోథి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, "గురుగ్రామ్ ఉత్సవంలో ప్రదర్శన ఇవ్వడం గౌరవంగా ఉంది. కళ మరియు సంస్కృతి యొక్క ఇంత ఉత్సాహభరితమైన వేడుకలో భాగం కావడం నిజంగా ప్రత్యేకమైనది. ఈ అనుభవం మరపురానిది, మరియు కళలకు మద్దతు ఇవ్వడంలో మాతో చేరిన ప్రతి ఒక్కరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని అన్నారు.

"మొదటిసారిగా, గురుగ్రామ్ ఉత్సవం నగరానికి ఒక శక్తివంతమైన సాంస్కృతిక అనుభవాన్ని తీసుకువచ్చింది, అయితే చాలా కాలంగా అలాంటి వేదిక లేకపోవడంతో నగరానికి ఇది ఒక ఉత్సాహభరితమైన సాంస్కృతిక అనుభవాన్ని అందించింది. మన ప్రాచీన మూలాల గొప్ప కళాత్మక మరియు సాంస్కృతిక వారసత్వాన్ని జరుపుకుంటూ, ఈ ఉత్సవం నిజమైన మైలురాయిని గుర్తించింది" అని పండిట్ ఉదయ్ భావల్కర్ అన్నారు.

వ్యాపార నాయకుడు లాయిడ్ మథియాస్ ఈఉత్సవం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, "ఫిబ్రవరి 8 - 9 తేదీలలో ఎపిసెంటర్లో గురుగ్రామ్ ఉత్సవాన్ని చూడటం చాలా థ్రిల్లింగ్గా ఉంది! నగరం కార్పొరేట్లతో అభివృద్ధి చెందినప్పటికీ, సంస్కృతి వెనుకబడి ఉంది. ఈ ఉత్సవం ఆ అంతరాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది - ఇది చాలా అవసరమైన వేడుక!" అని వ్యాఖ్యానించారు.

సంగీతంతో పాటు, ఈ ఉత్సవం సాహిత్య సమావేశాలు, పిల్లలు, కవులు, చిత్రకారులు మరియు ఫోటోగ్రాఫర్ల కోసం వర్క్షాప్లకు ఒక స్థలాన్ని సృష్టించింది. కళాభిమాని అయినా, సంగీత ప్రియుడైనా, సాహిత్యాభిలాషి అయినా, లేదా కేవలం ఒక ఉత్సవ విహారయాత్ర కోసం చూస్తున్నా, గురుగ్రామ్ ఉత్సవం అన్ని వయసుల ప్రేక్షకులను అలరించే మరియు ప్రేరేపించే అనుభవాన్ని వాగ్దానం చేసింది.మెరిసే మాల్స్, ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఉత్సాహభరితమైన సంస్కృతికి నిలయమైన మిలీనియల్ నగరం నేపథ్యంలో ఏర్పాటు చేయబడిన గురుగ్రామ్ ఫెస్టివల్ భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం మరియు మూలాలకు ఒక మార్గదర్శిగా పనిచేసింది. ఈ కార్యక్రమం కళాకారులు, వ్యసనపరులు మరియు ప్రభావశీలులను సృజనాత్మకత మరియు సంప్రదాయం యొక్క ఉత్సాహభరితమైన సమావేశంలో ఏకం చేసింది.

## బెంగళూరులో టయోటా కిర్లోస్కర్ మోటార్ సేఫ్టీ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం



బెంగుళూరు ఫిబ్రవరి 2025: రోడ్డు భద్రత పట్ల అచంచలమైన నిబద్ధతకు కట్టుబడి, టయోటా కిర్లోస్కర్ మోటార్ బెంగళూరులో తన ఫ్లాగ్షిప్ టయోటా సేఫ్టీ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ రెండవ వార్షిక ఎడిషన్ను విజయవంతంగా ముగించింది. "రోడ్ సేఫ్టీ - మై రైట్, మై రెస్పాన్సిబిలిటీ" అనే శీర్షికతో రూపొందించబడిన ఈ కార్యక్రమం, భారతదేశం అంతటా సురక్షితమైన రోడ్ల కోసం అవసరమైన జ్ఞానం మరియు బాధ్యతతో భవిష్యత్ రహదారి వినియోగదారులను శక్తివంతం చేయడానికి కొనసాగుతుంది.

ముఖ్య అతిథి డాక్టర్ అనిల్ కుమార్ బెంగుళూరు ట్రాఫిక్ పోలీస్ డిపార్ట్మెంట్తో పాటు చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %ు% హెడ్ స్టేట్ అఫైర్స్, టయోటా కిర్లోస్కర్ మోటార్ సుదీప్ దాల్వి, ఈ కార్యక్రమానికి విచ్చేశారు, అట్టడుగు స్థాయిలో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పాఠశాల పిల్లలను రోడ్డు భద్రత ముఖ్య రాయబారులుగా నిమగ్నం చేయడానికి రూపొందించబడిన బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తనను పెంపొందించే మరియు కుటుంబాలు మరియు సంఘాలలో అలల ప్రభావాన్ని సృష్టించే పరివర్తనాత్మక చొరవగా నిరూపించబడింది టయోటా సేఫ్టీ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం విజయం కొలవగల ఫలితాలలో స్పష్టంగా కనిపిస్తుంది, పాల్గొనేవారిలో రహదారి భద్రతా అవగాహన స్థాయిలలో గణనీయమైన మెరుగుదలని వర్ణించే మూల్యాంకనాలు, యువ అభ్యాసకులలో రహదారి భద్రత యొక్క సంస్కృతిని పెంపొందించడంలో ప్రోగ్రామ్ యొక్క ప్రభావాన్ని హైలైట్ చేస్తాయి.

కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథి - డాక్టర్ అనిల్ కుమార్ బెంగళూరు ట్రాఫిక్ పోలీసు విభాగం మాట్లాడుతూ, "టొయోటా సేఫ్టీ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ వంటి కార్యక్రమాలు బాధ్యతాయుతమైన రహదారి ప్రవర్తనను పెంపొందించడంలో ప్రారంభ విద్య మరియు సమాజ నిశ్చితార్థం యొక్క శక్తివంతమైన ప్రభావాన్ని ప్రదర్శిస్తాయి. పాఠశాల పిల్లలపై దృష్టి సారించడం ద్వారా, ఒక తరానికి వారి కుటుంబాలు మరియు సంఘాల్లో మార్పును తీసుకురావడానికి విజయవంతంగా సాధికారత కల్పిస్తోంది. విద్యార్థులు చూపుతున్న సృజనాత్మకత మరియు ఉత్సాహం రహదారి భద్రతకు దీర్ఘకాలిక నిబద్ధతను ప్రేరేపించడంలో ఈ చొరవ యొక్క ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో మరియు పౌరుల భద్రతకు భరోసా కల్పించడంలో టొయోటా యొక్క అంకితభావం జాతీయ భద్రతా లక్ష్యాల వైపు కార్పొరేట్ సహకారం కోసం ప్రశంసనీయమైన ప్రమాణాన్ని సెట్ చేస్తుందన్నారు.

### ఢిల్లీ కళా ప్రదర్శనలో
## తెలుగు రాష్ట్రాల సస్టైనబిలిటీ ఛాంపియన్లు



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ నుండి ఇద్దరు సస్టైనబిలిటీ ఛాంపియన్లు సమిష్టి వాతావరణ చర్యను ప్రేరేపించడానికి సైన్స్ , కళను కలిసే మొట్టమొదటి వేదిక అయిన సస్టైనా ఇండియా 2025లో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఇండియా ఆర్ట్ ఫెయిర్ సందర్భంగా ఫిబ్రవరి 2-16 వరకు న్యూఢిల్లీలోని ఎస్టిఐఆర్ ఆర్ట్ గ్యాలరీలో జరుగుతున్న ఈ ప్రద ర్శనను 'విత్ ఈచ్ సీడ్ వి సింగ్' అనే పేరుతో నిర్వహిస్తున్నారు. విజయనగరానికి చెందిన చిరు ధాన్యాల రైతు మరియు మహిళా సాధికారత నాయకురాలు సరస్వతి మల్లువలస మరియు హైదరాబాద్ నుండి డిజైనర్ మరియు పత్తి సస్టైనబిలిటీ ప్రచారకుడు పోలుదాస్ నాగేంద్ర సతీష్ పాల్గొం టున్నారు. సంప్రదాయం మరియు ఆవిష్కరణలలో లోతుగా పాతుకుపోయిన వారి పని, ఆంధ్ర మరియు తెలంగాణ లు పర్యావరణ అనుకూల వ్యవసాయం మరియు వస్త్రాలలో ఎలా ముందుండగలదో ప్రదర్శిస్తుంది.

థింక్ ట్యాంక్ కౌన్సిల్ ఆన్ ఎనర్జీ, ఎన్విరాన్మెంట్ అండ్ వాటర్ , ప్రముఖ కళాకారుల జంట తుక్రాల్ %ు% టాగ్రా మరియు క్యూరేటర్ శ్రీనివాస్ ఆదిత్య మోపిదేవిల భాగస్వామ్యంతో రూపొందిన సస్టైనా ఇండియా రెండవ ఎడిషన్, కమ్యూనిటీ నేతృత్వంలోని వాతావరణ చర్యపై దృష్టి పెడుతుంది. ఈ ప్రతిష్టాత్మక వేదికలో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ నుండి ఇద్దరు సభ్యులను చేర్చడం ఈ ప్రాంతం యొక్క పర్యావరణ అనుకూల పద్ధతుల యొక్క గొప్ప వారసత్వానికి మరియు దాని ప్రజల పరివర్తన ప్రయత్నాలకు నిదర్శనం. ఈ ప్రదర్శనలో మెటీరియల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలు ఫెలో శుభి సచన్ ప్రదర్శనలు మరియు చందర్ హాత్, ఎడిబుల్ ఇష్యూస్ మరియు శేషదేవ్ సాగ్రియా వంటి ఆహ్వానించబడిన కళాకారుల కళాకృతులు మరియు ఇన్స్టాలేషన్ లు కూడా ఉన్నాయి.

సబల (సొసైటీ ఫర్ అవేర్నెస్ అండ్ బెటర్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ లైవ్లిహుడ్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) కార్యదర్శి మరియు ఆరోగ్య మిల్లెట్ సిస్టర్స్ నెట్వర్క్ వ్యవస్థాపకురాలు సరస్వతి మల్లువలస. మిల్లెట్ సాగును పునరుద్ధరించడానికి మరియు మహిళా రైతులకు సాధికారత కల్పించడానికి రెండు దశాబ్దాలకు పైగా తన జీవితాన్ని ఆమె అంకితం చేశారు. ఒకప్పుడు విస్మరించబడిన చిరుధాన్యాలు ఇప్పుడు పోషకాలు అధికంగా ఉండే, వాతావరణానికి అనుగుణంగా ఉండే పంటగా గుర్తింపు పొందుతున్నాయి, ఇది చిన్న రైతులకు మద్దతు ఇస్తుంది. ఆమె నాయకత్వంలో, సబల 50 గ్రామాల్లోని 1,500 ఎకరాల్లో మిల్లెట్ సాగును పునరుజ్జీవింపజేసింది, ప్రజా పంపిణీ వ్యవస్థలలో దీనిని చేర్చాలని కోరుతుంది. 3,000 మంది రైతులతో కూడిన వారి నెట్వర్క్లో విభిన్న ప్రాతినిధ్యం ఉంది, 50 శాతం గిరిజన వర్గాల నుండి మరియు 20 శాతం దళిత వర్గాల నుండి ఈ నెట్వర్క్లో భాగంగా వున్నారు. సరస్వతి ప్రయత్నాల కారణంగా ఆమెకు %జ××% ఫౌండేషన్ నుండి ఉమెన్ ఎగ్జాంప్లర్ అవార్డుతో సహా బహుళ అవార్డులు లభించాయి.

## గుడ్ లక్ ఇండియా నికర లాభం 26%

GOODLUCK

న్యూఢిల్లీ/ఘజియాబాద్ : స్పెషలైజ్డ్ ఇంజనీర్డ్ స్టీల్ ఉత్పత్తుల తయారీదారు, గుడ్ లక్ ఇండియా లిమిటెడ్గత సంవత్సరం డిసెంబర్ 31తో ముగిసిన మూడో త్రైమాసికంలో రూ.20 కోట్లతో ముగిసిన మూడో త్రైమాసికంలో రూ.40.08 కోట్లకు 26 శాతం వృద్ధిని నమోదు చేసింది. స్థిరమైన డిమాండ్ మరియు అధిక-మార్జిన్ విలువ జోడించిన ఉత్పత్తుల యొక్క పెరిగిన వాటా. సమీక్షిస్తున్న త్రైమాసికంలో స్టాండ్లోన్ ప్రాతిపదికన నిర్వహణ ఆదాయం 7 శాతం పెరిగి రూ.941.98 కోట్లకు చేరుకుంది, గత ఏడాది ఇదే కాలంలో రూ.878.27 కోట్లుగా ఉంది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.75.66 కోట్లతో పోలిస్తే ఇబిటా 9 శాతం వృద్ధితో రూ.82.48 కోట్లకు చేరుకుంది. ఈ త్రైమాసికంలో కంపెనీ ఆర్థిక పనితీరుపై గుడ్ లక్ ఇండియా ఛైర్మన్ ఎమ్ సి గార్గ్ మాట్లాడుతూ, "మేము అన్ని రంగాలలో మా ఉత్పత్తులకు విపరీతమైన డిమాండ్ను చూస్తున్నాము మరియు ఈ త్రైమాసికంలో మా అమ్మకాలను గణనీయంగా పెంచుకోవడానికి ఇది సహాయపడింది. అధిక విక్రయాలు మరియు అధిక-మార్జిన్ విలువ జోడించిన ఉత్పత్తుల యొక్క పెరిగిన ఆఫ్టేక్ కారణంగా మేము ఆదాయాలలో 8 శాతం వృద్ధిని నమోదు చేయగలిగాము. ఇది మా లాభదాయకతను పెంచడానికి సహాయపడింది. ముందుకు వెళుతున్నప్పుడు, ఉత్తరప్రదేశ్లోని కొత్త హైడ్రాలిక్ ట్యూబ్ ప్లాంట్ కంపెనీకి అదనపు ఆదాయాన్ని సమకూరుస్తుందని మేము ఆశిస్తున్నాము. ఇది, రక్షణ మరియు ఏరోస్పేస్ విభాగాలను లక్ష్యంగా చేసుకున్న విలువ జోడించిన ఉత్పత్తులపై మా దృష్టిని పెంచడంతో పాటు, రాబోయే త్రైమాసికాల్లో మా మార్జిన్లకు భారీ ప్రోత్సాహాన్ని అందించే అవకాశం ఉందన్నారు.

## గౌహతిలో టాటా మోటార్స్ అత్యాధునిక రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్




గౌహతి : టాటా మోటార్స్, భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ, గౌహతిలో రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ ను ప్రారంభించింది. రీ వై రీ-రీసైకిల్ విత్ రెస్పెక్ట్' అని పేరు పెట్టబడిన ఈ అత్యాధునిక ఫెసిలిటీ స్థిరమైన మరియు పర్యావరణ స్పృహ గల ప్రక్రియలను ఉపయోగించి ఏటా 15,000 ఎండ్-ఆఫ్-లైఫ్ వాహనాలను సురక్షితంగా విచ్ఛిన్నం చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ ను టాటా మోటార్స్ భాగస్వామి అయిన అక్సోమ్ ప్లాటినమ్ స్క్రాపర్స్ నిర్వహిస్తోంది మరియు ఇది అన్ని బ్రాండ్లకు చెందిన ప్రయాణికుల మరియు వాణిజ్య వాహనాలను విచ్ఛిన్నం చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది దేశంలోని ఏడవ ఫెసిలిటీగా నిలిచింది, జైపూర్, భువనేశ్వర్, సూరత్, చండీగఢ్, ఢిల్లీ ఎన్సిఆర్ ప్రాంతం మరియు పుణేలో ఉన్న ఇతర కేంద్రాలకు ఇది చేరినట్లు సూచిస్తోంది.

ఈ సదుపాయాన్ని జోగెన్ మోహన్, పర్వత ప్రాంతాల అభివృద్ధి, రవాణా, సహకార సంఘాలు, స్థానిక మరియు గిరిజన విశ్వాసం %ు% సంస్కృతి శాఖ మంత్రి, అశోక్ సింఘాల్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు నీటిపారుదల శాఖ మంత్రి, గిరీష్ వాఘ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, టాటా మోటార్స్, డాక్టర్ సంజీవ్ నరైన్, డైరెక్టర్, అక్సోమ్ ఆటోమొబైల్స్, అలాగే అస్సాం ప్రభుత్వం, టాటా మోటార్స్ మరియు అక్సోమ్ ఆటోమొబైల్స్కు చెందిన ఇతర ప్రముఖ అధికారుల సమక్షంలో ప్రారంభించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో , శ్రీ జోగెన్ మోహన్, పర్వత ప్రాంతాల అభివృద్ధి, రవాణా, సహకార సంఘాలు, స్థానిక మరియు గిరిజన విశ్వాసం %ు% సంస్కృతి శాఖ మంత్రి ఇలా అన్నారు, "ఈ ఆధునిక వాహన రీసైక్లింగ్ సదుపాయాన్ని ప్రారంభించడం ద్వారా మా రాష్ట్రం మరియు సమాజాల ఆర్థిక వృద్ధికి తోడ్పాటును అందించడంతో పాటు విలువైన ఉద్యోగ అవకాశాలను సృష్టించనుంది. అదనంగా, ఇది ఎండ్-ఆఫ్-లైఫ్ వాహనాలను సురక్షితంగా తొలగించడానికి, కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి మరియు పరిశుభ్రమైన పర్యావరణానికి తోడ్పడటానికి సహాయపడుతుంది. అసోంలో స్మార్ట్ ఫెసిలిటీ ప్రారంభానికి మార్గదర్శకత్వం వహించిన టాటా మోటార్స్కు నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను."

ప్రారంభోత్సవ కార్యక్రమంలో శ్రీ అశోక్ సింఘాల్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, నీటిపారుదల శాఖ మంత్రి ప్రసంగిస్తూ "గౌహతిలో టాటా మోటార్స్ సదుపాయాన్ని ప్రారంభించడం అనేది పరిశుభ్రమైన, పచ్చదనం గల అస్సాం దిశగా ఒక కీలక అడుగు. ఈ ఆధునిక ఫెసిలిటీ పర్యావరణం మరియు అస్సాం ప్రజలకు ప్రయోజనం చేకూర్చే స్థిరమైన వాహనాల పారవేయడం పర్యావరణ వ్యవస్థను ప్రోత్సహిస్తుంది."

ఈ సందర్భంగా . గిరీష్ వాఘ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, టాటా మోటార్స్ మాట్లాడుతూ,, " , గౌహతిలో ఈశాన్య ప్రాంతం యొక్క మొట్టమొదటి రివైరీ సదుపాయాన్ని ప్రారంభించడంతో, టాటా మోటార్స్ ఈ ప్రాంతంలో బాధ్యతాయుతమైన వాహన స్క్రాపింగ్ను ముందుకు తీసుకెళ్లడంలో గణనీయమైన అడుగు వేసింది. వృత్తాకార ఆర్థిక వ్యవస్థ సూత్రాలకు కట్టుబడి, మేము సుస్థిరతకు మద్దతు ఇచ్చే పద్ధతులను నడిపిస్తున్నాము. ఏడు రాష్ట్రాల్లోని మా ఆర్వీఎస్ఎఫ్ల నెట్వర్క్తో, మేము ఇప్పుడు సంవత్సరానికి 100,000 ఎండ్-ఆఫ్-లైఫ్ వాహనాలను తొలగించగలము. ఈ ఫెసిలిటీ కోసం ఆక్సమ్ ప్లాటినం స్క్రాపర్స్తో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉంది మరియు ఈ చొరవను సాకారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక అధికారులకు వారి అచంచలమైన మద్దతుకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. '

సూర్య
విజయవాడ
సోమవారం
10 ఫిబ్రవరి 2025



# మణిపూర్ సీఎం బిరేన్ సింగ్ రాజీనామా

## గవర్నర్ అజయ్ భల్లా కు రాజీనామా లేఖ అంద జేత

షిల్లాంగ్ : రెండేళ్లుగా జాతుల ఘర్షణతో అట్టుడుకుతున్న మణిపూర్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మణిపూర్ సీఎం పదవికి బీరెన్ సింగ్ రాజీనామా చేశారు. రెండేళ్ల నుంచి మణిపూర్లో మెజారిటీ మైయిటీ, మైనారిటీ కుకీ వర్గం మధ్య ఘర్షణ తలెత్తింది. ఇప్పటికీ కూడా ఆ రాష్ట్రంలో ఉద్రిక్త పరిస్థితులే ఉన్నాయి. ఈ ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి సీఎం బీరెన్ సింగ్ని ప్రతిపక్షాలతో పాటు బీజేపీలోనే అసమ్మతి పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఆయన రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ఆయన రాజీనామాను గవర్నర్కి అందించారు. మిత్రపక్షం కాన్రాడ్ సంగ్మాకు చెందిన నేషనల్ పీపుల్స్ పార్టీ మద్దతు ఉపసంహరించుకున్నప్పటికీ, బీజేపీకి సంఖ్యాబలం ఉంది. ఇదిలా ఉంటే, కాంగ్రెస్ బీరెన్ సింగ్పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సిద్ధమవుతోంది. ఒక వేళ ఇదే జరిగితే, పార్టీ విప్ ధిక్కరించి ఎమ్మెల్యేలు ఓటేసే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి కేంద్ర నాయకత్వంలో చర్చించిన తర్వాత ముఖ్యమంత్రి రాజీనామా చేశారు.

బీరెన్ సింగ్ ఆదివారం ఉదయం ఢిల్లీకి వెళ్లి పార్టీ చీఫ్ జేపీ నడ్డా, కేంద్రమంత్రి అమిత్ షాని కలిశారు. దాదాపుగా 12 మంది ఎమ్మెల్యేలు నాయకత్వ మార్పు కోసం బలంగా ఒత్తిడి తీసుకువస్తున్నారు. ఆరుగురు ఎమ్మెల్యేలు వ్యతిరేకంగా ఓటేసే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో పాటు స్పీకర్, సీఎం మధ్య కూడా విభేదాలు ఉన్నట్లు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.



# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్ కౌంటర్

■ ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ ■ బీజాపూర్ లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు ■ 31 మంది మావోయిస్టుల మృతి ■ మావో అగ్రనేతలు సైతం ఉన్నట్టు సమాచారం ■ అటవీ ప్రాంతంలో డీ ఆర్ జీ, ఎస్టీ ఎఫ్, కోబ్రా బృందాలు గాలింపు కొనసాగింపు ■ 2026 నాటికి మావోయిస్టు ల ను తుడిచిపెట్టే లా కేంద్రం వరుస ఆపరేషన్లు



బీజాపూర్ : ఛత్తీస్గఢ్లో మరో భారీ ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డారు. మావోయిస్టుల కోసం డీఆర్జీ, ఎస్టీఎఫ్, కోబ్రా బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఛత్తీస్గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్కౌంటర్గా దీన్ని పేర్కొంటున్నారు. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 41 మంది మావోయిస్టులు మృతి చెందారు.



ఈ ఘటనపై బస్తర్ ఐజీ పి.సుందర్రాజు స్పందించారు. ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మరణించినట్లు ధ్రువీకరించారు. ఈ ఎన్కౌంటర్లో ఇద్దరు జవాన్లు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనాస్థలంలో పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పశ్చిమ బస్తర్ ప్రాంతంలో శుక్రవారం మావోయిస్టుల కదలికలకు సంబంధించి భద్రతా దళాలకు కీలక సమాచారం అందింది. దీంతో ఇంద్రావతీ నేషనల్ పార్క్ ప్రాంతంలో ఇవాళ తెల్లవారుజామున భద్రతా దళాలు యాంటీ మావోయిస్టు ఆపరేషన్ చేపట్టాయి. ఈ సమయంలో కాల్పులు మొదలు కావడంతో భద్రతా దళాలు ప్రతిస్పందించాయి. ఆ ప్రదేశంలో కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు సమాచారం. 2026 నాటికి మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం తుడిచిపెడుతుందని జనవరి 6న కేంద్ర హోం మంత్రి అమిత్షా పేర్కొన్న నేపథ్యంలో ఆపరేషన్లు వేగవంతమయ్యాయి

**40 రోజులలో 60 మంది పైగా ఎన్ కౌంటర్**

2025 ప్రారంభం నుంచి పోలీసులు వరుసగా కూంబింగ్ లు నిర్వహిస్తున్నారు. జనవరి 5వ తేదీన జరిగిన ఎన్కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు, అదే నెల 12న జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు, ఇక జనవరి 16న జరిగిన ఎన్కౌంటర్లో 12మంది మావోయిస్టులు, జనవరి 21న జరిగిన ఎదురుకాల్పుల్లో 16 మంది, జనవరి 29న జరిగిన ఎన్కౌంటర్లో ఇద్దరు, ఫిబ్రవరి 2న జరిగిన ఎన్కౌంటర్లో 12మంది మావోయిస్టులు మృతిచెందగా.. తాజాగా ఆదివారం జరిగిన ఎదురు కాల్పుల్లో 31 మంది మృతి చెందారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

ఇక ఈ ఎన్కౌంటర్తో కలిపి, ఈ ఏడాదిలో ఇప్పటివరకు జరిగిన ఎన్కౌంటర్లలో మొత్తం 61 మంది మావోయిస్టులు మృతిచెందారని గణాంకాలు చెబుతున్నాయి. ఛత్తీస్గఢ్లో ఏడు జిల్లాలని కలుపుతూ చుట్టూ సెలయేర్లు, పెద్ద పెద్ద గుట్టలు, దట్టమైన అడవులు ఉన్నాయి. సుక్మా, దంతేవాడ, నారాయణపూర్, కాంకేర్, బస్తర్ జిల్లాల ప్రాంతాల్లో అబుజ్ మడ్ కొంత భాగం ఉంటే.. మరి కొంత భాగం దండకారణ్యంలో ఉంది. ఒరిస్సా, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర ప్రాంతాల్లోని దండకారణ్యంలో ఉన్న మావోయిస్టులకు ఈ అటవీ ప్రాంతాలు కీలక స్థావరాలు. దేశవ్యాప్తంగా ఉన్న మావోయిస్టు నాయకత్వం అంతా కూడా ఇక్కడే ఉంటుంది.. అందుకే ఈ స్థావరాలను లక్ష్యంగా చేసుకున్న పోలీసులు ఏరివేత మొదలెట్టారు.

## నేడు కుంభమేళాకు రాష్ట్రపతి

### ద్రౌపదీ ముర్ము ప్రయాగ్ రాజ్ పర్యటన ఖరారు



న్యూఢిల్లీ : రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కుంభమేళా పర్యటన ఖరారైంది. సోమవారం ప్రయాగ్రాజ్కు వెళ్లనున్నారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానమాచరించడంతోపాటు స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కుంభమేళాలో భద్రత కట్టుదిట్టం చేశారు. "రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10 ఉదయం ప్రయాగ్రాజ్కు చేరుకుంటారు. త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం, ప్రార్థనలు చేస్తారు. అనంతరం బడే హనుమాన్ ఆలయం, పవిత్రమైన అక్షయవత్ వృక్షాన్ని సందర్శిస్తారు. కుంభమేళా ప్రదేశంలో ఏర్పాటు చేసిన 'డిజిటల్ కుంభ్ అనుభవ్ సెంటర్'ను పరిశీలిస్తారు" అని రాష్ట్రపతి భవన్ వర్గాలు వెల్లడించాయి. ద్రౌపదీ ముర్ము పర్యటన సమయంలో ఆమె వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉంటారని సీఎంవో వెల్లడించింది. గతంలో భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ కూడా కుంభమేళాకు హాజరయ్యారు.

## బంగ్లాదేశ్ లో ఆపరేషన్ డెవిల్స్ హంట్..!

### షేక్ హసీనా మద్దతుదారుల పై ప్రభుత్వం గురి

### ఇప్పటికే బంగ బంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ స్మారక భవనంపై దాడి

### గ్యాంగుల పని పడతామని ఎన్ ఫోర్స్మెంట్ ఏజెన్సీ లు వెల్లడి



ఢాకా : బంగ్లాదేశ్లో యూనస్ సర్కారు తాజాగా ప్రత్యర్థులను వేధించేందుకు సరికొత్త చర్యలు మొదలుపెట్టింది. మాజీ ప్రధాని షేక్ హసీనా మద్దతుదారులపై ఆపరేషన్ డెవిల్స్ హంట్ పేరిట దాడులు మొదలుపెట్టింది. కొన్ని ఆందోళనలపై ఇటీవల స్థానిక గ్యాంగులు దాడులు చేశాయి. ఈ నేపథ్యంలో చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది. గత నిరంకుశ పాలకులకు చెందిన గ్యాంగ్లు కొన్ని విద్యార్థి బృందాలపై దాడులు చేసినట్లు ఆరోపించింది. ఇంటీరియర్ మినిస్ట్రీ అధిపతి జహంగీర్ ఆలమ్ చౌద్రీ మాట్లాడుతూ బంగ్లాదేశ్లో విద్యార్థి ఉద్యమం తర్వాత చేపట్టిన ఈ దాడులను అపరేషన్ డెవిల్స్ హంట్గా వ్యవహరిస్తున్నారు. దుష్టశక్తులను అంతం చేసేవరకు ఇది కొనసాగుతుందన్నారు బుధవారం హేక్ హసీనా కుటుంబ భవనాలపై కొందరు దాడులు చేసిన ధ్వంసం చేశారు. ఈ క్రమంలో బంగబంధు షేక్ ముజిబుర్ రహ్మాన్ స్మారక భవనంపై దాడి చేశారు. ఈ దాడిలో భవనం పూర్తిగా దెబ్బతిని.. మ్యూజియం కూడా ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో ప్రజలు సంయమనంతో వ్యవహరించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ కూడా విజ్ఞప్తి చేశారు. ఇటీవల ఓ మంత్రిపై దాడికి ఈ గ్యాంగ్లే కారణమని సమాచారం. ఆపరేషన్ డెవిల్స్ హంట్ను గాజీపుర్లో మొదలు పెట్టి దేశం మొత్తం అమలు చేస్తామని హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజ భద్రతలో భాగంగానే దీనిని అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన అదనపు వివరాలను లా ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు ఆదివారం వెల్లడిస్తాయని తెలిపింది.లల

# సీఎం పదవికి ఆతిశీ రాజీనామా



■ శాసనసభ ను రద్దు చేసిన గవర్నర్ ■ అమిత్ షా ఇంటికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ■ పలు అంశాలపై చర్చించినట్టు సమాచారం ■ పిఎం మోడీ విదేశీ పర్యటన తదుపరే సిఎం ఎంపిక ■ తిరిగి వచ్చాక నే కొత్త సిఎం ప్రమాణ స్వీకారం

డిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి ఆతిశీ రాజీనామా చేశారు. ఈ మేరకు ఆదివారం ఉదయం లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాను కలిసిన ఆతిశీ, తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ నేపథ్యంలోనే గవర్నర్ ఢిల్లీ శాసనసభను రద్దు చేశారు. మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇంటికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వెళ్లారు. ఢిల్లీ సీఎం విషయంపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. శనివారం వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అధికార ఆమ్ ఆద్మీని బీజేపీ ఓడించింది.

ఈ నేపథ్యంలో సీఎం పదవికి ఆతిశీ రాజీనామా చేశారు. ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో జైలు శిక్ష అనుభవించి గతేడాది సెప్టెంబర్లో బయటకు వచ్చాక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ప్రజలు మళ్లీ తనను మళ్లీ గెలిపించే వరకూ పదవిలో ఉండను అంటూ సీఎంగా ఆతిశీని ప్రతిపాదించారు. దీంతో ఆమె అనూహ్యంగా ఆతిశీ సీఎం పదవిని చేపట్టారు.

ఈ ఎన్నికల్లో ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా అగ్రనేతలు మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్ ఓటమి పాలయ్యారు. ముఖ్యమంత్రి ఆతిశీ మాత్రం కాల్కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఒకదశలో వెనుకంజలో ఉన్న ఆమె ఆ తర్వాత పుంజుకుని బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల ఆధిక్యంతో నెగ్గారు.

**దిల్లీ సీఎం ప్రమాణస్వీకారం అప్పుడే**

ఇక ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ, సీఎం అభ్యర్థిగా ఎవరని నిర్ణయిస్తుందా అనే ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం ఢిల్లీ సీఎం రేసులో మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఆ తర్వాత బీజేపీ మాజీ అధ్యక్షులైన విజేందర్ గుప్తా, సతీశ్ ఉపాధ్యాయ్, ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్దేవ, జాతీయ కార్యదర్శి దుష్యంత్ గౌతమ్తో పాటు బీజేపీ ఎంపీ బన్సూరీ స్వరాజ్ పేర్లు ముఖ్యమంత్రి రేసులో ఉన్నాయి. అయితే, పార్టీ అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉంది. మరోవైపు ప్రధాని మోదీ ఈ నెల 10 నుంచి ఫ్రాన్స్, అమెరికా పర్యటనలకు వెళ్లనున్నారు. ఆయన తిరిగి వచ్చాకనే ప్రమాణ స్వీకారం ఉంటుందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## పశ్చిమ బెంగాల్‌ల్లోనూ సత్తా చాటుతాం

### 2026లో 10% ఓట్లు సాధిస్తే.. బిజెపిదే అధికారం

### :కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్



కోల్కతా: దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయోత్సాహంలో ఉన్న భాజపా.. వచ్చే ఏడాది జరగనున్న పశ్చిమ బెంగాల్ల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతామంటోంది. 2026 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తామని భాజపా సీనియర్ నేత, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. పశ్చిమ బెంగాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలుకు సీఎం మమతా బెనర్జీ మోకాలడ్డుతున్నారని.. పైగా రాష్ట్రాన్ని కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తున్నారని మండిపడ్డారు. ఆదివారం ఆయన కోల్కతాలో విలేకర్లతో మాట్లాడారు. "2019 లోక్సభ ఎన్నికల్లో భాజపాకు దాదాపు 30 - 40 శాతం ఓట్లు వచ్చాయి. మరో 10శాతం సాధిస్తే.. మమతా బెనర్జీ సర్కారును సాగనంపవచ్చు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమి భాజపాపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం. కేజ్రీవాల్ అవినీతి సర్కార్ను ప్రజలు తిరస్కరించారు. 2019 లోక్సభ ఎన్నికల్లో బెంగాల్లో భాజపా 42 స్థానాలకు గాను 18 సీట్లు గెలుచుకొని తన ముద్ర వేసింది. అలాగే, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 77 స్థానా లు, 2024 లోక్సభ ఎన్నికల్లో 14 సీట్లలో విజయం సాధించింది. 2019 నుంచి భాజపా ఓటింగ్ శాతం 30-40శాతంగా ఉంటోంది. బెంగాల్లో భాజపా అధికారంలోకి వచ్చేందుకు ఇంకా 10శాతం ఓట్లు అవసరం. 2026లో బెంగాల్లోనూ గెలుస్తాం" అని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు.

# దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చేస్తాం

■ భీకర ఎన్ కౌంటర్ పై అమిత్షా ప్రకటన ■ భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయని హర్షం ■ వచ్చే ఏడాది మార్చి నాటి కి నక్సలిజాన్ని పెకిలించివేస్తాం ■ దేశంలోని ఏ పౌరుడూ మావో ల కారణంగా ప్రాణాలు కోల్పోకూడదన్నదే లక్ష్యం

న్యూఢిల్లీ : ఛత్తీస్గఢ్లోని బీజాపుర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్కౌంటర్లో 31 మంది మావోయిస్టులు మరణించిన విషయం తెలిసిందే. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందిస్తూ.. దేశాన్ని నక్సల్స్ రహితంగా మార్చే దిశగా భద్రతాదళాలు భారీ విజయాన్ని సాధించాయని చెప్పారు. వచ్చే ఏడాది మార్చినాటికి నక్సలిజాన్ని పెకిలించివేస్తామని 'ఎక్స్' వేదికగా పునరుద్ఘాటించారు.

"ఛత్తీస్గఢ్లో చేపట్టిన భారీ ఆపరేషన్లో 31 మంది మావోయిస్టులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయి. అదేవిధంగా పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. మానవత్వానికి వ్యతిరేకమైన నక్సలిజాన్ని అంతం చేసే ప్రయత్నంలో ఇద్దరు జవాన్లనూ కోల్పోయాం. ఈ అమరవీరులకు దేశం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుంది. 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామనే సంకల్పాన్ని కూడా పునరుద్ఘాటిస్తున్నాను. దేశంలోని ఏ పౌరుడూ దాని కారణంగా ప్రాణాలు కోల్పోకూడదు" అని అమిత్ షా పేర్కొన్నారు.

భద్రతాబలగాల ధైర్యసాహసాలను ప్రశంసిస్తున్నట్లు ఛత్తీస్గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ తెలిపారు. తాము అధికారంలోకి వచ్చినప్పటినుంచి నక్సల్స్కు వ్యతిరేకంగా బలంగా పోరాడుతున్నట్లు మీడియాతో పేర్కొన్నా రు. ఇదిలా ఉండగా.. తాజా ఎదురుకాల్పుల ఘటనలో మరో ఇద్దరు జవాన్లకు గాయాలు కాగా.. వారిని రాయ్పుర్కు తరలించి, చికిత్స అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఛత్తీస్గఢ్ చరిత్రలోనే రెండో భారీ ఎన్కౌంటర్గా దీన్ని పేర్కొంటున్నారు.



## ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తున్న బిజెపి

### కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ విమర్శలు



వయనాడ్ : దేశ చరిత్రలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వంలోని భాజపా రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక ఆరోపించారు. వయనాడ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పార్టీ బూత్ స్థాయి నాయకులను ఉద్దేశిస్తూ మాట్లాడిన సమయంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

'రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే పనిలో మన కేంద్రం ఉంది. ఇది దేశ చరిత్రలోనే తొలిసారి. ప్రస్తుతం మనం చేస్తున్న పోరాటం మన సొంత రాజకీయాల కోసం కాదు. దేశ రక్షణ కోసమని మీరు గుర్తుంచుకోవాలి' అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మానవ - జంతు సంఘర్షణలను గురించి ప్రస్తావించారు. 'ఈ సమస్య పరిష్కారమయ్యేందుకు చర్యలు తీసుకుంటాను. ఈ అంశాన్ని ఇప్పటికే అనేక సార్లు లేవనెత్తా. మెరుగైన భద్రతా చర్యల కోసం నిధులు చాలా కీలకం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వాటిని రాబట్టడం చాలా కష్టంగా ఉంది' అని ప్రియాంక తెలిపారు. ఇక, నిధుల కేటాయింపుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తాను లేఖ రాస్తానని వెల్లడించారు.

## ప్రయాగ్ రాజ్ రైల్వేస్టేషన్ మూసివేత




ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళా సందర్భంగా యూపీలోని ప్రయాగ్ రాజ్‌కు భారీఎత్తున భక్తులు పోటెత్తారు. రైల్వే స్టేషన్లు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆదివారం (ఫిబ్రవరి9) భక్తులు భారీ ఎత్తున తరలి రావడంతో ప్రయాగ్ రాజ్ రైల్వేస్టేషన్ తాత్కాలికంగా మూసివేశారు. అయితే రైళ్ల రాకపోకలు కొనసాగుతాయి. భక్తులకు తప్పా సాధారణ ప్రజలకు రైల్వే స్టేషన్ మూసివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రయాగ్ రాజ్ కు ప్రత్యేక రైళ్లు నడిపిస్తున్నారు. ఇప్పటివరకు 150 ప్రత్యేక రైళ్లను షెడ్యూల్ చేశారు.. మరో 200 రైళ్లను నడిపించ నున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని స్టేషన్లలో ఆర్పీఎఫ్ సిబ్బంది మోహరించారు. మహాకుంభ మేళా ప్రారంభమై 26 రోజులు గడిచింది. ఇప్పటివరకు దాదాపు 42కోట్ల కు పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు. పెరుగుతున్న భక్తుల రద్దీ దృష్ట్యా ప్రయాగ్రాజ్ రైల్వేస్టేషన్లో వన్-వే ప్రణాళికను తదుపరి నోటీసు వచ్చేవరకు పొడిగించాలని నిర్ణయించింది. వన్ వే ప్లాన్' ప్రకారం..ప్రయాగ్రాజ్ జంక్షన్ వద్ద ప్రయాణీకుల ప్రవేశం ప్లాట్ఫామ్ నంబర్ 1 వద్ద నగరం వైపు నుంచి మాత్రమే అనుమతించబడుతుంది. అయితే ప్లాట్ఫాం నం6,10 వద్ద సివిల్ లైన్స్ వైపు నుంచి బయటికి వెళ్లాల్సి ఉంటుంది.

# అణు శక్తి మరింత బలోపేతం

■ అధికారుల కు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ఆదేశాలు ■ న్యూ క్లియర్ ఫోర్స్ సహా ప్రత్యర్థుల ను భయపెట్టే అన్ని రకాల ప్లాన్లు అమలు ■ వరుస క్షిపణి పరీక్షల తో ఇప్పటికే ప్రపంచదేశాల ను కవ్విస్తున్న కిమ్



వాషింగ్టన్ : అణ్వాయుధాల తయారీని బలోపేతం చేయాలని ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ ) తన అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. కిమ్ ఇలాంటి ఆర్డర్లను గతంలో అనేకసార్లు చేశారు. అయితే, జపాన్ ప్రధాని ఇషిబా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ల మధ్య తాజాగా ద్వైపాక్షిక భేటీ జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. శనివారం కొరియన్ పీపుల్స్ ఆర్మీ 77వ వ్యవస్థాపక దినోత్సవంలో కిమ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాటాతూ "న్యూక్లియర్ ఫోర్స్ సహా ప్రత్యర్థులను భయపెట్టే అన్ని రకాల ప్లాన్లను బలోపేతం చేయాలి. అత్యాధునిక అణ్వాయుధాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాం" అని కిమ్ తెలిపారు. ఈ సందర్భంగా రష్యా కు తన మద్దతును పునరుద్ఘాటించారు. మాస్కో ప్రజలు, దళాలు వారి దేశ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశికతను కాపాడుకునేందుకు కృషి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్ విషయంలో కొన్ని సందర్భాల్లో కఠినంగా ఉన్నా.. మరికొన్నిసార్లు చూసీచూడనట్లు వ్యవహరించారు. 2019లో వియత్నాంలో జరిగిన భేటీలో అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉ.కొరియా వెనక్కి తగ్గలేదు. దీంతో నాటి చర్చలు విఫలం అయ్యాయి. బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరు దేశాల మధ్య దూరం మరింత పెరిగింది. మరోవైపు.. ఇటీవల దక్షిణ కొరియా, జపాన్లతో ప్యాంగ్యాంగ్ సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గతేడాది వరుసగా క్షిపణి పరీక్షలు చేస్తూ కిమ్ కవ్వింపు చర్యలకు దిగారు.

ద.కొరియా, అమెరికా నుంచి తమకు ముప్పు పొంచి ఉందని ప్యాంగ్యాంగ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. తమపై దాడికి పాల్పడితే ఎదుర్కోవడానికి అణ్వాయుధాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది.

### అమాయక ప్రజలు చనిపోవడం

## పుతిన్ ఆపాలనుకుంటున్నారు

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు.



వాషింగ్టన్: యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్ కోరుకుంటున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఆయన ఇటీవల రష్యా అధ్యక్షుడితో ఫోన్లో మాట్లాడారు. ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో న్యూయార్క్ పోస్టు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ వివరాలు వెల్లడించారు. "ప్రజలు చనిపోవడం ఆపాలని ఆయన అనుకొంటున్నారు. మరణించిన వారంతా యువత, మంచివాళ్లు. వారు మీ పిల్లల్లాంటి వారే. అకారణంగా లక్షల మంది చనిపోయారు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఒక వేళ తాను 2022 నాటికి శ్వేత సౌధంలో ఉండి ఉంటే.. ఈ యుద్ధం ఎప్పటికీ జరిగేది కాదన్నారు. అంతేకాదు గతంలో తనకు రష్యా అధినేతతో ఉన్న బలమైన సంబంధాన్ని ఆయన గుర్తు చేశారు. "నాకు పుతిన్తో సత్సంబంధాలున్నాయి. దేశానికే బైడెన్ ఓ అవమానం" అని వ్యాఖ్యానించారు.ఇక ఇరాన్ విషయాన్ని ట్రంప్ ప్రస్తావిస్తూ.. తాను సైనిక చర్యల కంటే చర్చలకే అధిక ప్రాధాన్యం ఇస్తానని వెల్లడించారు. ఇరాన్తో నాన్ న్యూక్లియర్ ఒప్పందం చేసుకోవాలని అనుకొంటున్నట్లు వెల్లడించారు. బాంబు దాడుల కంటే దీనిని తాను ఇష్టపడతానని చెప్పారు.ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్తో 500 మిలియన్ డాలర్ల డీల్ను ట్రంప్ ప్రతిపాదించారు. కీవ్ ఆధీనంలో అరుదైన ఖనిజాలను దీని కింద అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్ను కూడా సరఫరా చేయాల్సి వస్తుంది. వచ్చేవారం మ్యూనిచ్లో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఉక్రెయిన్ అధినేత జెలెన్స్కీతో భేటీ కానున్నారు.

## ఆప్ ముగింపు నకు ఇది ఆరంభం

### కేజ్రీవాల్ ను ఏకి పారేసిన ప్రశాంత్ భూషణ్

న్యూఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర ఓటమికి అరవింద్ కేజ్రీవాల్ కారణమని, ఇది "పార్టీ ముగింపు న కు ఆరంభం' అని ఆ పార్టీ మాజీ నేత ప్రశాంత్ భూషణ్ అన్నారు. ఏ ఉద్దేశంతో పార్టీ పెట్టారో ఆ పార్టీ మూల సిద్ధాంతాలకు కేజ్రీవాల్ తిలోదకాలు ఇచ్చారని, అవినీతి సంస్థగా పార్టీని మార్చారని దుయ్యబట్టారు. ఢిల్లీ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ శక్తిగా వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇందుకు భిన్నంగా వ్యవహరించిందన్నారు. 2015లో ప్రశాంత్ భూషణ్ను పార్టీ నుంచి 'ఆప్' బహిష్కరించింది. "ఆమ్ ఆద్మీ పార్టీ సహజ స్వభావాన్ని కోల్పోయింది. ప్రత్యామ్నాయ రాజకీయాల పేరుతో పార్టీ స్థాపించింది. ప్రజాస్వామ్య బద్ధంగా, పారదర్శకతతో పాలించడంలో పూర్తిగా విఫలమైంది. లోక్పాల్ సిద్ధాంతాలతో రాజకీయ ప్రవేశం చేసి ఇప్పుడు సొంత లోక్పాల్ను సృష్టించుకుంది. అవినీతి పార్టీగా ముద్రవేయించుకుంది" అని ప్రశాంత్ భూషణ్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో విమర్శించారు.





## టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో ధనస్వామ్య రాజకీయాలను ఓడించండి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హుజరాబాద్ లో టీపీటీఎఫ్ కార్యకర్తల సమావేశం జరిగింది.
ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ చట్టసభలలోకి రియల్ ఎస్టేట్ వ్యాపారులను, ప్రైవేటు విద్యాసంస్థల అధిపతులను, విద్యా వ్యాపారులను కాకుండా ఉపాధ్యాయ విద్యారంగ ఉద్యమంలో నాయకులుగా ఉండి ఉపాధ్యాయ విద్యారంగా సమస్యల కోసం కొట్లాడినటువంటి ఉద్యమ నాయకులను, విద్యారంగం మీద అనుభవం ఉన్నటువంటి వారిని మాత్రమే చట్టసభలలోకి పంపాలని ఉపాధ్యాయులకు పిలువునిచ్చారు.
గత 30 ఏళ్లుగా ఉపాధ్యాయ ఉద్యమంలో పని చేస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారంలో విశేషంగా కృషి చేసిన నిబద్ధత కలిగిన ఉద్యమ నాయకుడిగా కొనసాగిన వై. అశోక్ కుమార్ ను ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యారంగం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పనిచేస్తారని ,ఎలాంటి పార్టీల్లోకి వెళ్లడం కానీ జరగదని ఈ సందర్భంగా తెలిపారు.రియల్ ఎస్టేట్ వ్యాపారులు విద్యావ్యాపారులు ఎమ్మెల్సీలుగా ఎన్నికైతే తమ ఏజెండా కోసం తమ వ్యాపారాల కోసమే పని చేస్తారని , విద్యారంగా అభివృద్ధి కానీ అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం కోసం గాని పనిచేయరన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధన రాజకీయాలను ఓడించండి ఉపాధ్యాయ ఉద్యమ నాయకులని ఎమ్మెల్సీగా ఎన్నుకోండి అని ఉపాధ్యాయులను కోరారు. టి పి టి ఎఫ్ సంస్థ గత 30 ఏళ్లుగా కామన్ స్కూల్ విద్యా విధానం కోసం, విద్యా రంగం మొత్తం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని ,విద్యారంగంలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. 317 జీవోలో స్థానికంగా నష్టపోయిన ఉపాధ్యా యులకు న్యాయం చేయాలని, కాంట్రాక్టు వ్యవస్థను పూర్తిగా రద్దు పరచి కేజీబీవీలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీలకు రెగ్యులరైజ్ చేయాలని ప్రతి సమావేశంలో టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి గుంటి ఎల్లయ్య, టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వేల్పుల బాలయ్య,నాయకులు హరి కిషన్, కేసారపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడులో ట్రాక్టర్ ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి : పల్నాడు జిల్లా, ముప్పాళ్లలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బొల్లవరం నుంచి కూలీలతో చాగంటివారిపాలెం వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడి గంగమ్మ, సామ్రాజ్యం, మాధవి, పద్మ అనే నలుగురు మహిళలు మృతి చెందడంపై తీవ్రవిచారం వ్యక్తం చేశారు. పొలం పనులు ముగించుకుని ఇంటికి చేరుకునే సమయంలో ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలను ఆదుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు.
పని ముగించుకుని తిరిగి వెళ్తుండగా విషాదం..
పల్నాడు జిల్లాలో ఆదివారం సాయంత్రం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జిల్లాలోని ముప్పాళ్ల మండలంలోని బొల్లవరంలో కాలవ కట్టపై ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ బోల్తా పడటంతో నలుగురు మహిళా కూలీలు మృతి చెందగా, మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. చాగంటివారిపాలెం గ్రామానికి చెందిన మహిళలు మిరపకోతలకు వెళ్లారు. పని ముగించుకుని సాయంత్రం గ్రామానికి తిరిగి గ్రామానికి వెళుతుండగా ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ బోల్తా పడటంతో

### మృతుల కుటుంబాలను ఆదుకుంటామని హామీ

చక్కెర మాధవి( 30) తేనెపల్లి పద్మావతి (45 ), మధిర సామ్రాజ్యం (50), మధిర గంగమ్మ (55) అక్కడికక్కడే మృతి చెందారు. మరికొందరికి గాయాలు కాగా, చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో ట్రాక్టర్ లో 25 వరకు మహిళలు ఉన్నట్లు సమాచారం. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.
మహిళా కూలీల మృతిపై మంత్రి విచారం
ట్రాక్టర్ ప్రమాదంపై ఏపీ రవాణాశాఖ మంత్రి ఎం రాంప్రసాద్రెడ్డి విచారం వ్యక్తం చేశారు. బతుకుదెరువు కోసం తీవ్రంగా శ్రమించే మహిళా కూలీల మృతిచెందడం బాధాకరం అన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన ఆయన.. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.




## ఎక్కడ ఎన్నికలు జరిగినా.. కాషాయజెండా రెపరెపలు



విశాఖ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయంపై ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి స్పందించారు. దేశవ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా కాషాయజెండా రెపరెపలాడుతోందని సంతోషం వ్యక్తం చేశారు. విశాఖలో ఆమె మీడియాతో మాట్లాడారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికారంలోకి వచ్చాం. కార్యకర్తల కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. ఏపీలో గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని నిర్లక్ష్యం చేసింది. అప్పుడు అభివృద్ధి అనే పదానికి తావులేకుండా పోయింది. దోచుకోవడంపైనే వైకాపా నేతలు దృష్టి సారించారు అని పురందరేశ్వరి విమర్శించారు

## శ్రీ ఎస్వీ సర్వ శ్రేయస్ ట్రస్ట్‌కు భారీ విరాళం



తిరుమల: తిరుమలలో శ్రీ ఎస్వీ సర్వ శ్రేయస్ ట్రస్టు భారీ విరాళం అందించారు. విశాఖపట్నంలోని హెచ్పీసీఎల్ కంపెనీలో పనిచేస్తున్న పీఎస్ రవికుమార్ ఆదివారం టీటీడీకి ఎస్.వి సర్వ శ్రేయస్ ట్రస్టు రూ.10,00,116 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు అదనపు ఈవో కార్యాలయంలో దాత డీడీని అడిషనల్ ఈవో సిహెచ్.వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు జి.భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో నలుగురి అరెస్ట్?

### సోమవారం కోర్టులో ప్రవేశపెట్టే అవకాశం



తిరుపతి: తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై విచారణ చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందం తాజాగా నలుగురిని అదుపులోకి తీసుకుంది. వారిలో ఏఆర్ డెయిరీ, పరాగ్ ఫుడ్స్, ప్రీమియర్ అగ్రి ఫుడ్స్, ఆల్ఫా మిల్క్ ఫుడ్స్ ప్రతినిధులు ఉన్నారు.
నిందితులను సోమవారం కోర్టులో ప్రవేశపెట్టే అవకాశముంది. సీబీఐ జేసీ వీరేశ్ ప్రభు తిరుపతిలోనే ఉండి దర్యాప్తును వేగవంతం చేశారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో గుండెజబ్బుల ఇంజన్లు

● రూ. 45 వేల విలువైన ఇంజెక్షన్ పూర్తిగా ఉచితం
● ప్రైవేట్ ఆసుపత్రులకు ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కీలక సూచన



విజయవాడ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ముందుకు రావాలని ప్రైవేట్ ఆసుపత్రులకు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పిలువునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు రూ. 25 లక్షల మేర వైద్య సహాయాన్ని ఏర్పాటు చేశారని వివరించారు. వైద్యానికి 6.5 శాతం బడ్జెట్లో నిధుల పెంచి రూ.18,500 కోట్లు కేటాయించారన్నారు.
అలాగే వైద్యానికి 12 శాతం నిధులను బడ్జెట్లో కేంద్రం పెంచిందని వివరించారు. ఆదివారం విజయవాడలో మంత్రి సత్యకుమార్ మాట్లడుతూ.. క్యాన్సర్ నివారణకు 4 కోట్ల మంది ప్రజలకు ఉచిత వైద్య సేవలు.. ప్రభుత్వాసుపత్రులలో అందుతున్నాయన్నారు. క్యాన్సర్ను తొలి దశలోనే గుర్తించాలన్నారు. క్యాన్సర్ పరీక్షలు.. తొలి దశలోనే చేసుకోవాలని మహిళలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. క్యాన్సర్ను 63 శాతం నివారణ చేయవచ్చని చెప్పారు.
గుండె జబ్బులకు రూ. 45 వేల విలువైన ఇంజక్షన్ను రాష్ట్రంలోని అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో ప్రభుత్వం ఉచితంగా అందించే ఏర్పాటు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇక కంటి జబ్బులున్న విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు ప్రభుత్వ వైద్యులు నిర్వహిస్తున్నారన్నారు.

## గ్రామీణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ వారి ప్రకటన

నేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ రిక్రియేషన్ మిషన్ పేరిట 4.2.2025న ఓ ప్రముఖ దినపత్రికలో ఉద్యోగాల భర్తీకి ఆన్‌లైన్ అప్లై చేసుకోవాలని క ప్రకటన వెలువడింది. దీనికి సంబంధించి నిరుద్యోగులు అందరిని అప్రమత్తం చేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఈ వార్తను వెలువరిస్తోంది. నేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ రిక్రియేషన్ మిషన్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ పేరిట తెలంగాణలో నిరుద్యోగుల నుంచి దాదాపు 6881 ఖాళీలను భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలియజేశారు. ప్రతి దరఖాస్తుకు 399/- రూపాయలు చెల్లించాలని కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు. నిరుద్యోగులైన యువతను ఆకర్షించడానికి మాత్రమే ఇది జారీ చేశారు. సంయుక్త కార్యదర్శి, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ వారి సమాచారం మేరకు అలాంటి సంస్థగాని అలాంట విభాగం గానీ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖలో లేదని అట్టి వారిపై అలాంటి సంస్థలపైన కఠిన చర్యలు తీసుకోగలరని తెలిపారు. ఇది నిరుద్యోగులకు టోకరా వేసే సంస్థ అని మీ అందరికి తెలియజేస్తున్నాం. ఇలాంటి మోసపూరిత ప్రకటనలు చూసి నిరుద్యోగులు మోసపోవద్దని తెలియజేశారు. ఇలాంటి ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండి నిర్ణయాలు తీసుకోవాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ తెలంగాణ ముఖ్య కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

# ముస్లింలతో బీసీలకు పోలికేల?

● మేం బొట్టు పెట్టుకుంటాం... మాకు జన్మ నక్షత్రముంది... మొలదారం కట్టుకుంటాం
● మీ అయ్య జాగీరా.....బీసీల్లో ముస్లింలను ఎట్లా చేరుస్తారు? ● బీసీ సంఘాలు ఏం చేస్తున్నాయి?
● జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలోనే ఈ కుట్రను అడ్డుకోకపోవడంవల్లే ఈ దుస్థితి ● ఒవైసీ, రేవంత్ గ్యాంగ్ కలిసి బీసీలను దెబ్బతీసే కుట్ర చేస్తున్నాయి ● కాంగ్రెస్ పాలనలో భ్రష్టు పట్టిన విద్యా వ్యవస్థ
● కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీ జాబితాలో ముస్లింలను ఎట్లా కలుపుతారు? మీ జాతి ఏందన్నా.... మీ అయ్య జాగీరనుకుంటున్నారా? మేం బొట్టు పెట్టుకుంటాం. మాకు జన్మ నక్షత్రం ఉంటుంది. గోత్రనామాలుంటాయి. మొలదారం కట్టుకుంటాం. ఇది మా జాతి. ఒక జాతికి, ఇంకో జాతికి తేడా తెలుసుకోలేని మూర్ఖత్వపు పార్టీ కాంగ్రెస్. అసలు హిందువులకు, ముస్లింలకు పోలికేమిటి? హిందువులు అడుక్కోవాలా? బిచ్చగాళ్లను చేద్దామనుకుంటున్నారా? అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. అసలు బీసీ సంఘాలు ఏం చేస్తున్నాయి? ఎవరు అధికారంలో ఉంటే వాళ్లకు వత్తాసు పలుకుతారా? అంటూ మండిపడ్డారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోనూ బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేస్తారు? వారి ఆధిపత్యమే కొనసాగుతుందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి హిందువులకు అన్యాయం చేసినప్పుడు హిందుత్వ వాదులు, బీసీ సంఘాలు స్పందించకపోవడంవల్లే ఈరోజు ఒవైసీ, రేవంత్ గ్యాంగ్ కలిసి బీసీలను దెబ్బతీయాలని ముస్లింలను బీసీ జాబితాలో కలిపే కుట్రకు తెరదీశాయన్నారు. అగ్రకులాల ప్రజలు కూడా బీసీలకు జరిగిన అన్యాయంపై సానుభూతి తెలుపుతుంటే... బీసీ సంఘాలు ఎందుకు నోరు మూసుకున్నాయని మండిపడ్డారు. బీసీలతోపాటు హిందువులంతా ఏకమై కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని పిలువునిచ్చారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారం చెలాయిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. ఓట్లు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ నేతలను హామీలెందుకు అమలు చేయలేదో నిలదీస్తూ గల్లాపట్టి అడగాలని పట్టభద్రులు, టీచర్లకు పిలువునిచ్చారు.
అట్లాగే కాంగ్రెస్ వచ్చాక మొత్తం వ్యవస్థనే భ్రష్టు పట్టిస్తోందని, విద్యా వ్యవస్థను సర్వనాశనం చేస్తోందని చెప్పాలి. అర్బన్ నక్సల్స్ చేతిలో తెలంగాణ విద్యా వ్యవస్థ బందీ అయ్యిందని మరోసారి గట్టిగా చెప్పాలి. విద్యా కమిషన్ లో నక్సల్స్ భావజాలమున్న వాళ్లకు చోటు కల్పించారని చెప్పారు. చివరగా గన్నుల పాలన కావాలా?.... పెన్నుల పాలన కావాలా? ఆలోచించాలని కోరాలి.
తెలంగాణకే కేంద్ర బడ్జెట్ లో అన్యాయం చేసిందని, నిధులు కేటాయించాలనే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. గత 11 ఏళ్లలో కేంద్రం తెలంగాణకు కేటాయించిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధం. అట్లాగే తెలంగాణలోని గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేస్తున్న నిధులపై చర్చకు సిద్ధమా? శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా? చెప్పాలని అన్నారు.

## నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాందేవ్ రావు హాస్పిటల్ సమాజానికి సేవచేయడానికి ఎప్పుడు ముందుంటుంది, పేద ప్రజలకు వైద్య సేవలను మరింత అందుబాటులో తీసుకురావడం కోసం ఆదివారం నిర్వహించిన మెడ, వెన్ను నొప్పి, స్పైన్ కు సమబంధించిన మెగా వైద్య శిబిరం విజయవంతం అయ్యిందని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం, ఈ వైద్య శిబిరం లో సుమారు 400 మంది మెడ మరియు వెన్నునొప్పి సమస్యలతో బాధపడుతున్న వారికి ఎం ర్ ఐ , సీటీ, మరియు ఇతర రక్త పరీక్షలు ఉచితం గా చేయడం జరిగింది, ఈ క్యాంపు ను ప్రముఖ రేకీ థెరపీ గ్రాండ్ మాస్టర్ శ్రీమతి లక్ష్మి కమలాకర్ చేత క్యాంపు ను ప్రారంభించడం జరిగింది, వారికి రాందేవ్రావు ఆసుపత్రి యాజమాన్యాయం తరువున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం,ఈ క్యాంపు రాందేవ్రావు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కే కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ స్పైన్ క్యాంపు నందు డాక్టర్ హిమాన్షు ఆర్ ప్రసాద్, వెన్నపూస సమస్యలతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేకమైన చికిత్స ను మరియు వైద్య సలహాలు ఇచ్చారు. ఈ క్యాంపు లో డాక్టర్ రాజేష్ సుంకర (ఆర్థోపెడిషన్ ), డాక్టర్ పవన్ (ఫిజిఒథెరపిస్ట్ ),డాక్టర్ మని కుమార్, డాక్టర్ జుబేర్, డాక్టర్ సత్యనారాయణ, భవానంద్ (ఓ టీ టెక్నీషియన్ ), అడ్మిన్ మేనేజర్స్, హాస్పిటల్ స్టాఫ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ క్యాంపు ని మరిన్ని వైద్య విభాగలలో చేయాలనీ విక్రందేవ్ రావు, మీరా రావ్, అపర్ణ రావ్, ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరిగినందుకు హాస్పిటల్ స్టాఫ్ అందరికి ధన్యవాదములు తెలిపారు.

# ఎన్నికల్లో మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పించాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత కల్పించాలని ముస్లిం సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకులు, సీనియర్ జర్నలిస్టు సయ్యద్ ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సమావేశం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం బొమ్రాస్ పేట్ మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్లిం సంఘాల ఐక్యవేదిక జాతీయ నాయకులు సయ్యద్ ఇస్మాయిల్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనాభా నిష్పత్తి ప్రకారం మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మైనార్టీలకు సమచితస్థానం కల్పించాలని ఆయన కోరారు. సచార్ కమిటీ నివేదిక ప్రకారం అత్యంత వెనుకబాటు గురవుతున్న ముస్లిం మైనార్టీలను స్థానిక సంస్థల్లో, ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, జీవన ప్రమాణాల్లో మెరుగవుతాయని ఆయన అన్నారు. విద్యా,ఉద్యోగ ఉపాధి అవకాశాలలో మెరుగుపరచడం ద్వారా, మైనార్టీల సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. మైనార్టీలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోకుండా, మైనార్టీలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాలలో మైనార్టీలకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు సయ్యద్ ఇక్బాల్, టి.ఎం హెచ్. పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహబ్,ప్రధానకార్యదర్శి ఆసిఫ్,ఉపాధ్యక్షులు వసీమ్,కార్యదర్శులు నావాజ్,సలాం,మైనారిటీ నాయకులు ముస్తఫా,తదితరులు పాల్గొన్నారు..




తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గం ఏర్పాటు
తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులుగా అబ్దుల్ హబ్, ప్రధాన కార్యదర్శిగా ఆసిఫ్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ వసీమ్, కార్యదర్శిగా నవాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సలాం లను నియమించినట్లు సంఘం వ్యవస్థాపకులు సయ్యద్ ఇస్మాయిల్ తెలిపారు.

## కుల గణన పునర్ సమీక్ష స్వాగతిస్తున్నాం

### బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:కుల గణన వివరాలను పునసమీక్షిస్తామన్న ప్రభుత్వ విధానాన్ని స్వాగతిస్తున్నట్లు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన కుల గణన వివరాలు పున సమీక్ష తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోరుతున్నాం. ఇప్పటివరకు కుల గణనలో నమోదు చేసుకొని కుటుంబాలకు ప్రత్యేక మొబైల్ యాప్ ను, ఆన్లైన్ వెబ్ పోర్టల్ ను లేదా గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఎమ్మార్వో, మీసేవ, కలెక్టర్ ఆఫీస్, తదితర ప్రాంతాలలో పది రోజులపాటు గడువును పొడిగించాలని కోరుతున్నాం.
తుది వివరాలు వెలువడిన అనంతరం మాత్రమే కులగణన రిపోర్టును చట్టబద్ధం చేయాలి.దీనిని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టి, 50% రిజర్వేషన్ల పరిధిని ఎత్తివేసి,తమిళనాడు తరహాలో బీసీల రిజర్వేషన్లను మా జనాభా మేరకు పెంచిన, పెంచకపోయినా కామారెడ్డి డిక్లరేషన్ లో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు తప్పక అమలు పరచాలి.
ఈ విషయాలను క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకొని వెళ్ళటానికి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యవర్గం, జిల్లా కార్యవర్గం, క్షేత్రస్థాయి నాయకత్వం అన్ని నూతన జిల్లాలలో, నియోజకవర్గాలలో మండలాలలో పూర్తిస్థాయిలో, పర్యటించడానికి త్వరలోనే శ్రీకారం చుట్టాలని నిర్ణయించడం జరిగింది. క్షేత్రస్థాయి బీసీ నాయకత్వ నిర్మాణం ద్వారానే బీసీల రాజకీయ,సామాజిక,ఆర్థిక ప్రయోజనాలు నెరవేరుతాయని మూకుమ్మడిగా నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, నారగోని బిసి రాజ్యాధికార మార్గదర్శకులు, బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్, బాస రాజశేఖర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ చైర్మన్ పద్మావతి, మడత కిషోర్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్యదర్శి ముంజల రాజేందర్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, ఖమ్మం ఇంచార్జ్ బండి నాగేశ్వరరావు, హనుమకొండ జిల్లా ఇన్చార్జ్ గోవిందుల జనార్దన్ సర్, మహిళ అధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి, కరీంనగర్ ఇన్చార్జ్ బూర కుమార్ గౌడ్, కరీంనగర్ మహిళా ఇన్చార్జి స్వరూప, కుమ్మరి కుల అధ్యక్షులు ఆవు నూరి కుమారస్వామి, మడత సతీష్, అధ్యక్షులు కామారెడ్డి జిల్లా ఇన్చార్జ్ అధ్యక్షులు కుమ్మరి యాదగిరి, జుక్కల్ అశోక్ రాజు, కొఇంచార్జ్ శ్రీనివాస్ యాదవ్, సలహాదారులు అంబాదాస్ కామారెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ సభ్యులు రాధిక, జ్యోతి,శారదమ్మ మహాలక్ష్మి అన్ని జిల్లాల, మండల ఇన్చార్జులు,డిస్టిక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధానికి సై

● బీసీలకు బిచ్చం వద్దు..జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి ● స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు పెంచాల్సిందే ● ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందే..చట్టం చేయాలి ● త్వరలోనే బీసీల రాజకీయ పార్టీ వచ్చి తీరుతుంది ● బీసీలకు దిక్సూచి, మార్గదర్శి ఆర్.కృష్ణయ్య ఆయన నేతృత్వంలోనే పోరాటం చేద్దాం ● బీసీ వ్యతిరేక కులగణన నివేదికపై బీసీ మేధావుల చర్చా వేదికలో పలువురు వక్తలు
● 60 కుల సంఘాలు, 30 బీసీ సంఘాల నేతలు

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీలు కాంగ్రెస్ సర్కార్ పై కన్నెర్ర చేశారు. కులగణన తప్పుల తడకగా ఉందన్నారు. తమ సామాజిక వర్గ జనాభాను తక్కువ చేసి చూపించారని మండిపడ్డారు. బీసీల తిరుగుబాటును చూసిన కాంగ్రెస్ సర్కార్..జరిగిన తప్పును ఒప్పుకోవడం..దిద్దుబాటు చర్యలకు బీసీ నేతలను చర్చలకు ఆహ్వానించడం శుభపరిణామమని పేర్కొన్నారు. బీసీలకు బిచ్చం అవసరం లేదని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. 42% రిజర్వేషన్లు పెంచి, అసెంబ్లీలో చట్టబద్ధం చేయాలని లేని పక్షంలో ప్రభుత్వానికి బీసీల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. త్వరలోనే బీసీల రాజకీయ పార్టీ రావడం ఖాయమని తెలిపారు. బీసీలకు దిక్సూచి, మార్గదర్శి కృష్ణయ్య నేతృత్వంలో బీసీల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని పేర్కొన్నారు. బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య, మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, సంఘెం సూర్యారావు, వకుళాభరణం, తాడూరి శ్రీనివాస్, వట్టి జానయ్య, భూమన్న యాదవ్తో పాటు 60 కుల సంఘాలు, 30 బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి..చట్టబద్ధం చేయాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్కు కట్టుబడి ఉన్న ప్రభుత్వం వెంటనే బీసీల రిజర్వేషన్లు 42 % పెంచాలన్నారు. కులాల లెక్కలు ఉంటే.. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచుకోవచ్చని తెలిపిన సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని అన్నారు. రాజ్యాంగ సవరణ సమయంలో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించిన పాలకులు, బీసీల రిజర్వేషన్ల పెంపు పై ఆయా రాష్ట్రాలకే అధికారం కట్టబెట్టడం తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల ఉద్యమం నిశ్శబ్ద విప్లవంగా ఉందన్నారు. గత 7,8 నెలలుగా బీసీల ప్రభుత్వానికి నిరసన గళం వినిపిస్తున్నారని పేర్కొన్నారు. బీసీల జనాభా పై ప్రభుత్వానికి వివరణ ఇచ్చామని తెలిపారు. కులగణన నివేదిక పై చర్చలకు ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించిదన్నారు. పార్టీల పరంగా రిజర్వేషన్లు అవసరం లేదన్నారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్లను పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచినట్లయితే పంచాయతీ సభ్యులుగా, సర్పంచ్లుగా, ఎంపిటీసీలుగా, ఎంపీపీలుగా, జడ్పీటీసీలుగా, జడ్పీ చైర్మన్లుగా వారు ఎన్నికయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. అందుకే ఈ విషయంపై తక్షణమే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలని సూచించారు. సుప్రీంకోర్టు సిఫారసు మేరకు డెడికేషన్ కమిషన్ రిపోర్టుతో సహ అసెంబ్లీలో చట్టం చేస్తే రాబోయే కాలంలో ప్రభుత్వానికి ఏ విధమైనటువంటి న్యాయపరమైన ఇబ్బందులు ఉండవని అన్నారు. దేశంలో జరిగే జనగణనలో బీసీ కుల గణన చేర్చాలని, బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తూనే రాజకీయ అధికారమే లక్ష్యంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కుల గణన సర్వే ఫలితాల్లో తీవ్రమైన గందరగోళం నెలకొందని బీసీ జనాభా తగ్గించి చూపడంపై తక్షణమే సమగ్ర సమీక్ష జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్ చేశారు. సమావేశానికి హాజరైన అతిథులు మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనాభా 52% గా ఉన్నట్లు పేర్కొనగా, ప్రస్తుత కుల గణనలో బీసీల జనాభా 46.25% గా చూపించడం ఏంటని? ఓసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లింల జనాభా పెరుగుతుంటే బీసీ జనాభా శాతం మాత్రం తగ్గినట్టు చూపించడం ఏంటని ప్రశ్నించారు. గతంలో ఓసీల జనాభా 10% లోపే అని చెబుతుండగా, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ కాపాడుకోనెందుకు ఇప్పుడు 15.79% గా చూపించారని పది శాతం కంటే తక్కువ ఉన్న ఓసీలు 15% కు పెరిగితే, బీసీల జనాభా శాతం మాత్రం పెరగకుండా ఎలా ఉంటుందని అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలోని బీసీల సంఖ్యను తక్కువగా చూపించి, వారి రాజకీయ హక్కులను, విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను దెబ్బతీసేందుకు ప్రభుత్వ కుట్ర పన్నుతుందన్నారు. ఈ సర్వే ఫలితాలను తక్షణమే సమీక్షించి, పూర్తి పారదర్శకతతో నిజమైన గణాంకాలను వెల్లడించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్త బీసీ ఉద్యమం తప్పదని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మేకల రాము, నీలం వెంకటేష్ నందగోపాల్ , వేముల రామకృష్ణ , అనంతయ్య, రాజేందర్, పగిళ్ల సతీష్ చింతల శంకర్ , పృథ్వీ గౌడ్, రమాదేవి, రామదేవ్, రమణ, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, సుధారాన్, రఘుపతి, పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.
సత్యతెలంగాణ తెలుగు వార్తాపత్రిక ప్రింట్ ఎడిషన్ ఆవిష్కరణ
మన సమాజానికి నిజాయితీ, న్యాయం, ప్రజాస్వామ్య విలువలను సాకారం చేస్తూ, సత్యతెలంగాణ తెలుగు వార్తాపత్రిక యొక్క ప్రింట్ ఎడిషన్ ఆదివారం గ్రాండ్గా ప్రారంభమైంది. ఈ ఉత్సవ కార్యక్రమాన్ని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ప్రధాన అతిథిగా పార్లమెంట్ సభ్యులు మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి , బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ , బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ చైర్మన్ తాండూరు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా, మీడియా ప్రతినిధులు, పాఠకులు హాజరయ్యారు. సత్యతెలంగాణ వార్తాపత్రిక, ప్రజల ఆవాసాలను ప్రతిబింబించేదిగా, సమాచారం మరియు విశ్లేషణల ద్వారా సమాజాన్ని సమృద్ధిగా చేయడానికి నిరంతరం కృషి చేయాలని. ఈ ప్రింట్ ఎడిషన్ ప్రారంభంతో, మరింత విశాలమైన పాఠక వర్గానికి చేరువ కావాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు తెలియజేశారు. సత్యతెలంగాణ ఎడిటర్ గుజ్జ సత్యం మాట్లాడుతూ వార్తాపత్రిక యొక్క విజన్, భవిష్యత్ లక్ష్యాలను పంచుకున్నారు. ప్రారంభించిన మొదటి నెలలోనే ఐదు లక్షల డిజిటల్ సర్క్యులేషన్ సాధించామని అలాగే దీన్ని అతి త్వరలోనే ఒక మిలియన్ మైలురాయి దాటాలనేది లక్ష్యమని అందరి సహకారంతో త్వరలో సాధిస్తామని తెలియజేశారు.

# ఘనంగా ఆరంభమైన

# మేరీ మాత ఉత్సవాలు

## 101 ఏట అడుగుడిన గుణదల సంబరాలు

## వేలాదిగా తరలి వస్తున్న భక్తగణం



**క్రైస్తవుల పవిత్ర స్థలమైన విజయవాడ గుణదల మేరీమాత 101వ ఉత్సవాలు ప్రారంభయయ్యాయి. ఉత్సవాల నేపథ్యంలో గుణదల మేరీమాత కొండను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలకరించారు. మూడురోజులపాటు జరిగే ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల క్రైస్తవ భక్తులే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి, విదేశాల నుంచి లక్షలాది మండి తరలి వస్తారు. భారీ సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. . ఈ విశిష్ఠ ఆలయం గురించి మరిన్ని వివరాలలోకి వెళితే....**

గుణదల కొండపై మేరిమాత చర్చి తమిళనాడులోని వేలంకణి మాత తర్వాత భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకునే చర్చిల్లో గుణదల కొండ రెండోది. గుణదలమాత పుణ్యక్షేత్రం క్రైస్తవ పుణ్యక్షేత్రం అయినప్పటికి మతసామరస్యానికి ప్రతీకిగా నిలుస్తుంది. ఇక్కడకు వచ్చే యాత్రికులు కొండపైన, గుణదలమాత పుణ్యక్షేత్రంలో కొబ్బరి కాయలు కొట్టటం, తలనీలాలు సమర్పించుకోవటం, పసిపిల్లలకు ఫాదర్స్చేత పేర్లు పెట్టించుకోవటం, బిడ్డలు కలగని తల్లిదండ్రులు కొండపై చెట్లకు ఊయాలలు కట్టటం, కొత్త వాహనాలకు ఫాదర్స్చే పరిశుద్ధ జలంతో ఆశీర్వదింపచేయించుకోవటం ఇక్కడ నిత్యకృత్యంగా జరుగుతూ వుంటుంది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానుండడంతో ఏర్పాట్లు కూడా అదే స్థాయిలో చేశారు.

గుణదల పుణ్యక్షేత్రంలో మూడురోజుల పాటు జరిగే మేరీమాత ఉత్సవాలు ఆదివారం ఉదయం 7 గంటలకు విజయవాడ కథోలిక పీఠం పాలనాధికారి బిషప్ గోవింద్ జోజి, పుణ్యక్షేత్ర గురువులు తొలి సమిష్టి దివ్య బలి పూజ చేయడంతో ఉత్సవాలు మొదలయ్యాయి. తిరునాళ్లకు లక్షలాదిగా హాజరయ్యే భక్తుల సౌకర్యార్థం ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మేరీమాత ఆలయాన్ని రంగు రంగుల తోరణాలు, విద్యుద్దీపాలతో అందంగా అలంకరించారు. దక్షణ భారతదేశంలో నాగపట్నం వేళాంగణీమాత పుణ్యక్షేత్రం తరువాత రెండో అతిపెద్ద క్రైస్తవ పుణ్యక్షేత్రంగా గుణదలమాత పుణ్యక్షేత్రం విరాజిల్లుతొంది. ఈ క్షేత్రానికి దేశ విదేశాల నుండి భక్తులు వస్తుంటారు. రాష్ట్రం నుంచి కూడా కులమతాలకు అతీతంగా వచ్చి తల్లిదీవెనలు పొందుకుంటారు.

ఫాదర్ హ్యాజెన్ పెజ్జోని అనాథలను ఆదుకునేందుకు తొలుత . 1923లో ఆ కొండ చుట్టూ స్థలాన్ని సేకరించి, గుణదల కొండపై షెల్టర్ ఏర్పాటు చేశారు ఆ తరువాత ఫాదర్ ఆర్లాటి అభివృద్ధిని కొనసాగించారు. ఈ నేపథ్యంలో చిన్న మేరిమాత విగ్రహాన్ని నెలకొల్పారు. 1933లో కొండపై సిలువను ఏర్పాటు చేశారు. అప్పట్లో ఫిబ్రవరి 11న వార్షికోత్సవం నిర్వహించాలని నిర్ణయించారు. అయితే తమిళ కేథలిక్కులు కొందరు వచ్చి సెప్టెంబరులో వార్షికోత్సవాలు నిర్వహించాలని చెప్పారు. అయితే ఈ విధానం కొద్దికాలమే నడిచింది. 1947లో ఫాదర్గా వచ్చిన బెట్రోలి ఫిబ్రవరిలోనే వార్షికోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారు. అప్పట్నుంచి వార్షిక ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇక్కడ ప్రస్తుతం సిలువ వద్ద దాదాపు ఐదువేల మంది ఒకేసారి ప్రార్థనలు చేసేందుకు అవకాశం ఉంది. దీన్ని మరింత విస్తరించనున్నారు.

### సమిష్టి దివ్యబలి పూజ

కొండ దిగువన పుణ్యక్షేత్రం ప్రధాన దేవాలయం ఉత్సవాలకు హాజరయ్యే భక్తులు ప్రధానంగా బిషప్గాసి పాఠశాల ఆవరణలో జరిగే సమిష్టి దివ్యబలి పూజ కార్యక్రమాలకు హాజరవుతారని అంచనా. తాత్కాలిక మరుగుదొడ్లు, పురుషులు తలనీలాలు సమర్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఐటిఐ కళాశాల ఆవరణలో ఆహ్లాదం కోసం ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేశారు. ఏలూరు రోడ్డులోని పుణ్యక్షేత్రం ప్రధానద్వారం నుంచి భక్తులు వేళాంగణి క్షేత్రంలో మాదిరి ఇసుక మార్గంలో మోకాళ్లతో మొక్కుబడులు తీర్చుకునేలా ఇక్కడ కొత్తగా ఏర్పాటు చేశారు.

### మూడు రోజుల పాటు మేరీమాత ఉత్సవాలు

లూర్ధునగర్లో వున్న గుణదలమాత ప్రధాన పుణ్యక్షేత్రానికి వచ్చిన భక్తులు కొండ నడుమున సహజసిద్దంగా వెలిసిన గుహలో మరియతల్లి (గుణదలమాత) స్వరూపం, శిఖరాన వున్న ఏసుక్రీస్తు శిలువను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. ఉత్సవాల సందర్భంగా గోల్డెన్ జూబిలేరియన్స్ ఫాదర్స్ దివ్య ప్రసాదాన్ని క్రైస్తవులకు అందజేస్తారు. 1947 నుంచి ప్రతిఏటా ఫిబ్రవరి 9 నుంచి మూడు రోజుల పాటు మేరీమాత ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఉత్సవాలకు ముందు తొమ్మిది రోజులపాటు నవదిన ప్రార్థనలు, ఆరాధనలు వైభవంగా నిర్వహిస్తారు.






### బెసిలిక హెూదా

మహిమగల మేరిమాత చర్చిని మరింతగా విస్తరించి బెసిలిక హెూదా తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని రెక్టర్ ఫాదర్ జయరాజ్ ' బసిలిక చర్చిగా ఏర్పడాలంటే స్థల చరిత్ర, ఇక్కడి ఆచార వ్యవహారాలు, ఆలయ విస్తీర్ణం, సంప్రదాయ పూజలు అన్నీ పరిగణనలోకి తీసుకుంటారు. గుణదల కొండపై మేరిమాత చర్చికి ఘన చరిత్రే ఉంది. వాటికన్ సిటీకి వెళ్లి అక్కడ నుంచి అనుమతి తీసుకురావాల్సి ఉంది. బెసిలిక హెూదా వస్తే ప్రత్యేక దీవెన ప్రదేశంగా మేరిమాత చర్చి మారుతుందని తెలిపారు. ఈ హెూదా రావాలంటే మేరిమాత చర్చిని మరింత పెంచాలి. పీఠాన్ని విస్తరించాలి. ఇక్కడ ఫాదర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని ఆ హెూదా ఇస్తారు. బెసిలిక హెూదా వచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ హెూదాతో విజయవాడకు ఇప్పటికే ఉన్న పుణ్యక్షేత్ర మహిమ మరింతగా విస్తరించనున్నది.

### బెసిలిక చర్చిలు ఎక్కడెక్కడ ?

రోమ్లో నాలుగు పెద్ద బెసిలిక చర్చిలు ఉంటే మన దేశంలో 23 ఉన్నాయి. 1946లో మొట్టమొదటి బెసిలిక చర్చి గోవాలో ఏర్పాటైంది. తమిళనాడులో ఐదు, కర్నాటకలో రెండు, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, జార ండ్, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిల్లో ఒకటి చొప్పున ఉన్నాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సికింద్రాబాద్లోని చర్చి 2008లో గుర్తింపు పొందింది. మిగిలినవి కేరళలో ఉన్నాయి. పోప్ ఆధ్వర్యంలోని రోమన్ క్యాథలిక్ మిషన్ (ఆర్సీఎం) నిబంధనల మేరకు మేరిమాత చర్చి నడుస్తోంది. దాదాపు 20 ఏళ్ల క్రితమే పెద్ద చర్చిగా గుర్తింపు కోసం ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అయితే అప్పట్లో ఆర్చి బిషప్ మారంపూడి జోజి హయాంలో పోప్ ఆదేశాల మేరకు పెద్ద భవనం ఏర్పాటుకు ప్రత్యేక వెసులుబాటు కల్పించినప్పటికీ, అనంతరం ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. బిషప్ డాక్టర్ తెలగతోటి రాజారావు నాయకత్వంలో అనేక అభివృద్ధి పనులు రూపు దిద్దుకున్నాయి.

### 1200 మంది పోలీసు సిబ్బంది



మూడు రోజులపాటు రాత్రి పగలు సేవలందించే దిశగా పోలీసులు మూడు షిఫ్టుల్లో డ్యూటీ చేస్తున్నారు. వీరంతా ఏలూరు రోడ్డు పై భక్తులకు అసౌకర్యం ఏర్పడకుండా ట్రాఫిక్ను క్రమబద్ధీకరిస్తున్నారు. దాదాపు 1200 మంది పోలీసు సిబ్బంది, అధికారులు విధులు నిర్వహించనున్నారు. పుణ్యక్షేత్రంలోని ప్రధానాలయం, బిషప్గాసి ప్రాంగణాలలో ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసినట్టు విజయవాడ పోలీసులు తెలియజేశారు. అదేవిధంగా ఈ మూడు రోజులు మేరీమాత ఆలయ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు ట్రాఫిక్ పోలీసులు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏలూరు రోడ్డు మార్గంలో సిటీ బస్సులు, ఇతర వాహనాల రాకపోకలను మళ్లిస్తున్నట్టు పేర్కొన్నారు

### ఇక్కడ హిందూ దేవాలయాల మాదిరిగా



ఇక్కడికి వచ్చిన భక్తులు మైనపు వత్తులు వెలిగిస్తారు. ఇక్కడ హిందూ దేవాలయాల మాదిరిగా కొబ్బరికాయలు కొడతారు, తలనీలాలు ఇచ్చి మొక్కు తీర్చుకుంటారు. చంటి పిల్లలకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం చేస్తారు. చెట్లకు ఉయ్యాల కట్టి తమ కోరికలు తీరాలని ప్రార్థిస్తారు. వాహన పూజ చేయిస్తారు. పూజలు, ఆరాధనలు, మరియు సంగీత కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. ఉత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు భక్తులకు హెూటళ్లు, తాగు నీరు, వాష్ రూమ్స్ సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఉత్సవాలలో పాల్గొనబోతున్న భక్తులు కొండపై ఎక్కేప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ ఉత్సవాలను సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చర్చి నిర్వహకులు తెలిపారు.

## ఎస్‌ఏ 20 లీగ్ టైటిల్ గెలిచిన ముంబై ఇండియన్స్ కేప్ టౌన్

ఐపీఎల్ తరహాలో సౌతాఫ్రికా దేశంలో ఎస్ఏ 20 లీగ్ జరుగుతోంది. ఈ లీగ్‌కు సంబంధించిన మూడో సీజన్ ఫైనల్ లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ , ముంబై ఇండియన్స్ కేప్ టౌన్ తలపడ్డాయి. ఈ మ్యాచులో భారీ విజయం సాధించిన మీ కేఫ్ టౌన్ మొదటి సారి టైటిల్ గెలుచుకుంది. కాగా ఈ మ్యాచులో మొదట టాస్ గెలిచిన ఎంఐబ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 181 పరుగులు చేసింది. అనంతరం 182 పరుగుల భారీ లక్ష్యంతో చేజింగ్ కుదిగిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టు 18.4 ఓవర్లకు %-%105 పరుగులు వద్ద ఆలౌట్ అయింది. దీంతో ముంబై ఇండియన్స్కేఫ్ టౌన్ జట్టు 76 పరుగుల తేడాతో విజయం సాధించి కప్పును గెలుచుకున్నారు. అలాగే ఎస్ ఏ 20లో సన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఆధిపత్యాన్ని అడ్డుకోవడమే కాకుండా.. హాట్రిక్ టైటిల్స్ గెలవకుండా ముంబై ఇండియన్స్ కేఫ్ నిలవరించింది. కాగా ఎస్ఏ 20 2025 సీజన్ లో మొత్తం 6 జట్లు పోటీలో నిలవగా అన్ని జట్లు 10 మ్యాచులు ఆడాయి పాయింట్ల పట్టికలో వరుసగా నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు లీగ్ మ్యాచులు ఆడాయి. క్వాలిఫైయర్ 2లో పార్ల్ రాయల్ పై విజయం సాధించిన సన్ రైజర్స్ జట్టు.. ఫైనల్ చేరుకొని.. ఫైనల్ మ్యాచులో ముంబై ఇండియన్స్ కేఫ్ టౌన్ చేతిలో ఓటమి చవిచూసింది. కాగా ఈ ఎస్ఎ20లో మార్కో జెన్సన్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ గా నిలిచాడు.



## కెప్టెన్ లేకుండా శ్రీలంక సిరీస్‌కు ఆసిస్ జట్టు ప్రకటన



శ్రీలంకతో రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-0 తేడాతో గెలిచిన ఆస్ట్రేలియా.. శ్రీలంక తో వన్డే సిరీస్ కు సిద్ధమవుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ కు ముందు శ్రీలంకతో రెండు వన్డేల కు ఆదివారం ( ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు తమ జట్టు ను ప్రకటించింది. 16 మందితో కూడిన జట్టు లో కెప్టెన్ గా ఎవరినీ ఎంపిక చేయలేదు. బుధవారం (ఫిబ్రవరి 12) తొలి వన్డే.. ఫిబ్రవరి 14 రెండో వన్డే జరగనుంది. స్టీవ్ స్మిత్ లేదా ట్రావిస్ హెడ్ ల లో ఒకరు కెప్టెన్ గా చేసే అవకాశం ఉంది. ఆస్ట్రేలియా రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ గాయం కారణంగా శ్రీలంక సిరీస్ తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ కి దూరమయ్యాడు. ఈ వన్డే సిరీస్ కోసం ఫాస్ట్ బౌలర్లు బెన్ ద్వార్షుయిస్, స్పెన్సర్ జాన్సన్ లాంటి యువ ఫాస్ట్ బౌలర్లు జట్టులోకి చేరారు. బ్యాటింగ్ లో జేక్ ఫ్రేజర్-మెక్గుర్క్ కు అవకాశం దక్కింది. లెగ్-స్పిన్నర్ తన్వీర్ సంఘా స్క్వాడ్ లో స్థానం సంపాదించాడు. ఆస్ట్రేలియా క్రికెట్ లో గందరగోళ పరిస్థితులు నెల కొన్నాయి. మెగా టోర్నీలో నలుగురైదుగురు స్టార్ ఆటగాళ్ల సేవలను క్రికెట్ ఆస్ట్రేలియా కోల్పోనుంది. స్టార్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్ ఉన్నపళంగా రిటైర్మెంట్ ప్రకటించడం ఆ జట్టుకు కోలుకోలేని దెబ్బ. పేసర్లు పాట్ కమ్మిన్స్, జోష్ హాజెల్వుడ్ గాయాల నుంచి కోలుకోలేదని.. వీరిద్దరూ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి అందుబాటులో ఉండరని క్రికెట్ ఆస్ట్రేలియా గురువారం ప్రకటించింది. భారత్ తో జరిగిన బోర్డర్- గవాస్కర్ ట్రోఫీ ముగింపు లో ఆసీస్ కెప్టెన్ కమ్మిన్స్ చీలమండ నొప్పి బారిన పడగా.. పిక్క నొప్పి నుండి హేజిల్వుడ్ ఇంకా కోలుకోలేదు. కమ్మిన్స్ (చీలమండ గాయం), జోష్ హాజిల్వుడ్ (పిక్క నొప్పి), మిచెల్ మార్ష్(వెన్ను నొప్పి) లకు గాయాలు కాగా.. మార్కస్ స్టోయినిస్ ( రిటైర్మెంట్). మ్యాచ్ విన్నర్లైన ఈ నలుగురు దూరమవ్వడం ఆస్ట్రేలియా జట్టుకు భారీ దెబ్బ అని చెప్పుకోవాలి.

**శ్రీలంక వన్డేలకు ఆస్ట్రేలియా జట్టు:** ట్రావిస్ హెడ్, మాట్ షార్ట్, స్టీవ్ స్మిత్, మార్నస్ లాబుస్చాగ్నే, జోష్ ఇంగ్లిస్ , అలెక్స్ కారీ, ఆరోన్ హార్డీ, గ్లెన్ మాక్స్వెల్ , కూపర్ కొన్నోలీ, సీన్ అబాట్, బెన్ ద్వార్షుయిస్, జేక్ ఫ్రేజర్-మెక్గుర్క్, మిచెల్ స్టార్క్ , నాథన్ ఎల్లిస్, స్పెన్సర్ జాన్సన్, తన్వీర్ సంఘు.

## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్ ను ఓడిస్తాం




పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరి 19 నుంచి జరగబోయే ఛాంపియన్స్ ట్రోఫీకి మరో 10 రోజుల సమయం మాత్రమే ఉంది. ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకు.. అంటే 19 రోజుల పాటు అభిమానులను అలరించనుంది. ఫిబ్రవరి 19న కరాచీ వేదికగా ఆతిథ్య పాకిస్థాన్ జట్టు.. ప్రారంభ మ్యాచ్లో న్యూజిలాండ్తో తలపడనుంది. ఆతిథ్య దేశం పాకిస్థాన్ తో పాటు భారత్ ఈ టోర్నీలో టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతున్నాయి. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ మాత్రం అండర్ డాగ్ గా బరిలోకి దిగుతున్నాయి. అయితే బంగ్లాదేశ్ వెటరన్ క్రికెటర్ ముష్ఫికర్ రహీమ్ తమ జట్టును తక్కువగా అంచనా వేస్తే మూల్యం చెలించుకోవాల్సిందే అని చెబుతున్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడుతుందని జోస్యం చెప్పాడు. అంతేకాదు భారత్ ఫైనల్ కు వస్తుందని.. బంగ్లాదేశ్ టీమిండియాను ఓడిస్తుందని బంగ్లా వెటరన్ కాన్ఫిడెంట్ గా చెప్పాడు.

ఈ టోర్నీలో భారత జట్టు.. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్తో తమ మొదటి మ్యాచ్ ఆడుతుంది. స్వదేశంలో జరగనుండడంతో పాకిస్థాన్ ఈ టోర్నీలో టైటిల్ ఫేవరేట్ గా బరిలోకి దిగుతుంది. భారత్, ఆస్ట్రేలియా జట్లు కూడా టైటిల్ రేస్ లో ఉన్నాయి. హైబ్రిడ్ మోడల్లో జరగనున్న ఈ టోర్నీకి పాకిస్థాన్తోపాటు దుబాయ్ ఆతిథ్యం ఇవ్వనుంది. భారత జట్టు ఆడే మ్యాచ్లు దుబాయిలో జరగనుండగా.. మిలిగిన జట్లు తలపడే మ్యాచ్లు పాకిస్థాన్లో జరగనున్నాయి.

### మహిళల ప్రీమియర్ లీగ్ 2025..

# యూపీ వారియర్స్ కెప్టెన్‌గా దీప్తి శర్మ




ఫిబ్రవరి 14 నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది. యూపీ వారియర్స్ జట్టు సారథి గా భారత ఆల్రౌండర్ దీప్తి శర్మ ను నియమిస్తూ ఫ్రాంచైజీ నిర్ణయం తీసుకుంది. అలీసా హీలీ గాయపడటంతో ఆమె స్థానంలో నాయకత్వ బాధ్యతలను దీప్తి శర్మకు దక్కాయి. గతేడాది జట్టుకు వైస్ కెప్టెన్గా ఉన్న దీప్తికి ఇప్పుడు పూర్తిస్థాయి బాధ్యతలు దక్కాయి. అలీసా కుడి పాదానికి గాయం కావడంతో లీగ్ నుంచి వైదొలుగుతున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. దీంతో బ్యాటింగ్ లైనప్పై తీవ్ర ప్రభావం పడే అవకాశం లేకపోలేదు. నాయకత్వపరంగా దీప్తి శర్మ మంచి ప్రత్యామ్నాయంగా మేనేజ్మెంట్ భావించింది.

**మూడో భారత ప్లేయర్..** యూపీ వారియర్స్ జట్టుకు కెప్టెన్ గా వచ్చిన దీప్తి శర్మ ఓ జాబితా లో చోటు దక్కించుకుంది. డబ్ల్యూపీఎల్ లో ఓ జట్టుకు సారథి గా బాధ్యతలు చేపట్టబోయే మూడో భారత క్రికెటర్గా నిలిచింది. స్మృతి మంధాన (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), హర్మన్ ప్రీత్ కౌర్ (ముంబయి ఇండియన్స్) ఇప్పటికే కెప్టెన్లు గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది డబ్లూపీఎల్ లో యూపీ వారియర్స్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ దీప్తి శర్మ కావడం గమనార్హం. ఓవరాల్ గా ఐదో బ్యాటర్. మొత్తం 295 పరుగులు చేసింది. బౌలింగ్లోనూ 10 వికెట్లు తీసింది.

# 50 ఏళ్లలో ఒకే ఒక్కడు..

### మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కొత్త రికార్డు




ఇండియా-ఇంగ్లాండ్ మధ్య మూడు మ్యాచ్ల వన్డే సిరీస్లో భాగంగా కటక్లోని బారాబతి స్టేడియంలో రెండో మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ తో భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి వన్డే క్రికెట్ లోకి అరంగేట్రం చేస్తూ మరో రికార్డు సాధించాడు. ఇంగ్లాండ్ తో జరిగిన టీ20 సిరీస్ లో అద్భుతమైన బౌలింగ్ తో అదరగొట్టిన భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి వన్డే క్రికెట్ లోకి ఎంట్రీ ఇచ్చాడు. 33 ఏళ్ల స్పిన్నర్ కటక్లోని బారాబతి స్టేడియంలో ఇంగ్లాండ్తో జరిగే మూడు వన్డేల సిరీస్లోని రెండవ మ్యాచ్లో అరంగేట్రం చేశాడు. భారత సీనియర్ స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా చేతుల మీదుగా తన తొలి వన్డే క్యాప్ను అందుకున్నాడు.

**కొత్త రికార్డు సాధించిన వరుణ్ చక్రవర్తి**

మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి కటక్లో ఇంగ్లాండ్తో జరుగుతున్న రెండో వన్డేతో వన్డే అరంగేట్రం చేశాడు. 33 సంవత్సరాల 164 రోజుల వయసులో వరుణ్ చక్రవర్తి అంతర్జాతీయ వన్డే క్రికెట్ లోకి అరంగేట్రం చేశాడు. 1974లో ఫరోఖ్ ఇంజనీర్ (36 ఏళ్ల 138 రోజులు) తర్వాత ఈ ఫార్మాట్లో అరంగేట్రం చేసిన రెండవ పెద్ద వయసు భారతీయుడిగా రికార్డు సాధించాడు.

**అధిక వయస్సులో భారత్ తరపున వన్డేల్లో అరంగేట్రం చేసిన టాప్-5 ప్లేయర్లు**

1. ఫరూఖ్ ఇంజనీర్ - 36 సంవత్సరాలు, 138 రోజులు (1974, vs ఇంగ్లాండ్)
2. వరుణ్ చక్రవర్తి - 33 సంవత్సరాలు, 164 రోజులు (2024, ఇంగ్లాండ్ vs )
3. అజిత్ వాడేకర్ - 33 సంవత్సరాల 108 రోజులు (1974, vs ఇంగ్లాండ్)
4. దిలీప్ దోషి -32 సంవత్సరాలు, 350 రోజులు (1980, vs ఆస్ట్రేలియా)
5. సయ్యద్ అబిద్ అలీ - 32 సంవత్సరాలు, 307 రోజులు (1974, vs ఇంగ్లాండ్)

**ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులోకి వస్తాడా?**

ఛాంపియన్స్ ట్రోఫీకి కేవలం 11 రోజులు మాత్రమే మిగిలి ఉండగా, వరుణ్ చక్రవర్తి వన్డే క్రికెట్ లోకి అరంగేట్రం చేశాడు. పాకిస్తాన్, దుబాయ్ వేదికలుగా జరిగే ఈ ఐసీసీ మెగా టోర్నీకి ముందు భారత్కు ఇంకా ఒక మ్యాచ్ మాత్రమే ఉంది. ప్రస్తుతానికి, మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి టోర్నమెంట్ కోసం ఎంపిక చేసిన జట్టులో లేదు. కానీ, కటక్ మ్యాచ్ తో పాటు రాబోయే మూడో మ్యాచ్ లో మంచి ప్రదర్శన ఇస్తే జట్టులోకి వచ్చే అవకాశాలు కూడా లేకపోలేదని క్రికెట్ విశ్లేషకులు చెబుతున్నారు.

**రోహిత్ శర్మ వరుణ్ చక్రవర్తి గురించి ఏం చెప్పారంటే?**

సిరీస్ ప్రారంభానికి ముందు చివరి క్షణంలో వరుణ్ చక్రవర్తిని వన్డే జట్టులోకి తీసుకున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారతదేశం నలుగురు స్పిన్నర్లను ఎంపిక చేసింది. అయితే, కెప్టెన్ రోహిత్ శర్మ స్పిన్నర్ విభాగంలో ఉన్నవారికి భిన్నంగా వరుణ్ చక్రవర్తిని గ్రౌండ్ లోకి దించడం గురించి మాట్లాడుతూ.. "అతను ఖచ్చితంగా భిన్నమైన ప్రదర్శనలు ఇచ్చాడు. అద్భుతమైన బౌలింగ్ తో టీ20 సిరీస్ లో అదరగొట్టాడు. అందుకే అతనితో ఏమి చేయగలమో చూడాలనుకున్నాము" అని రోహిత్ నాగ్పూర్లో అన్నారు.

ఈ సిరీస్ సమయంలో అతన్ని ఏదో ఒక దశలో ఆడించడానికి, అతని సామర్థ్యం ఏమిటో చూడటానికి ఇది మాకు అవకాశాన్ని అందిస్తుంది. పరిస్థితులు అనుకూలంగా ఉంటే అతను అవసరమైనది చేస్తే, ఖచ్చితంగా ఆలోచిస్తామని ఇంతకు ముందు కూడా చెప్పాడు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ప్రకటించిన జట్టులో మార్పులు చేసుకోవడానికి ఇంకా సమయం ఉంది.

# రెండో వన్డేలో భారత్ ఘన విజయం

- ఇంగ్లీష్ జట్టు పై నాలుగు వికెట్ల తేడా తో గెలిచిన టీమ్ ఇండియా
- 305 పరుగుల లక్ష్యం నిర్దేశించిన ఇంగ్లాండ్
- 44.3 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించిన భారత్ .
- రోహిత్ శర్మ చాలా రోజుల తర్వాత శతకం బాదాడు

ఇంగ్లాండ్ తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్ ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో భారత్ కైవసం చేసుకుంది. ఆదివారం కటక్ లో జరిగిన రెండో వన్డేలో 4 వికెట్లతో విజయం సాధించింది. అంతకుమందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌటైంది. వెటరన్ బ్యాటర్ జో రూట్ (69) టాప్ స్కోరర్. అనంతరం ఛేదనను 44.3 ఓవర్లలో 6 వికెట్లకు 308 పరుగులు చేసింది. దీంతో మరో 33 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఈ విజయంతో ఇంగ్లాండ్ పై వరుసగా టీ20, వన్డే సిరీస్ ను భారత్ గెలిచినట్లయ్యింది. అలాగే కటక్ లోని బారబతి స్టేడియంలో ఉన్న అజేయ రికార్డును నిలబెట్టుకుంది. గత 23 ఏళ్లుగా ఈ స్టేడియంలో ఇండియా ఓడిపోలేదు. ఇక ఈ మ్యాచ్ లో రోహిత్ ఫామ్ లోకి రావడం జట్టుకు సానుకూలాంశం. బౌలర్లలో జామీ ఓవర్టన్ కు రెండు వికెట్లు దక్కాయి. ఇక తర్వాత వన్డే అహ్మదాబాద్ వేదికగా ఈనెల 12న జరుగుతుంది.

**రోహిత్ శర్మ ఫామ్లోకి...**

సిక్సులు, ఫోర్లతో ప్రత్యర్థులపై విరుచుకుపడే హిట్మ్యాన్ రోహిత్ శర్మ ఫామ్లోకి వచ్చేశాడు. గత ఏడాదిగా సరైన స్కోర్ చూడక డీలా పడ్డ అభిమానుల్లో కొత్త జోష్ నింపుతూ ఇంగ్లండ్తో ప్రస్తుతం జరుగుతున్న మ్యాచ్లో సెంచరీ బాది సార్థక నామధేయుడని మరోసారి రుజువు చేసుకున్నాడు. కటక్ వేదికగా జరుగుతున్న రెండో వన్డే మ్యాచ్లో బరిలోకి దిగిన రోహిత్ (119బీ 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సులు) కేవలం 76 బంతుల్లో శతకాన్ని నమోదు చేసి వన్డేల్లో 32 సెంచరీ సాధించాడు.



అంతకు ముందు ఈ రెండో వన్డేలో ఇంగ్లండ్ . 49.1 ఓవర్లలో 304 పరుగులు చేసి ఆలౌట్ అయ్యారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో బెన్ డకెట్ (65), జో రూట్ (69) అర్థ శతకాలు బాదారు. చివర్లో లివింగ్టన్ (41 ) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అంతకుముందు బ్రూక్(31), బట్లర్(34) కూడా రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా మూడు వికెట్లు పడగొట్టగా.. షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్లో గెలవాలంటే భారత్ 305 పరుగులు చేయాల్సి ఉంది.

**: ఓపెనర్ల శుభారంభం..**

ఓపెనర్లు ఫిల్ సాల్ట్, డకెట్ ఇంగ్లండ్కు శుభారంభం అందించారు. ఈ జోడీ తొలి వికెట్కు 81 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. వీరిద్దరూ నిలకడగా ఆడటంతో ఇంగ్లండ్ తొలి 10 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 75 రన్స్ చేసింది. అయితే, ఈ మ్యాచ్తోనే వన్డేల్లోకి అరంగేట్రం చేసిన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఫిల్ సాల్ట్ను ఔట్ చేసి భారత్కు ఊరటనిచ్చాడు. వరుణ్ వేసిన 10.5 ఓవర్కు సాల్ట్.. జడేజాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దూకుడుగా ఆడుతున్న బెన్ డకెట్ను రవీంద్ర జడేజా తన తొలి ఓవర్లోనే ఔట్ చేశాడు. జడ్డూ వేసిన 15.5 ఓవర్కు డకెట్ భారీ షాట్ ఆడి లాంగాన్లో హార్దిక్కు చిక్కాడు. తర్వాత రూట్, బ్రూక్ జోడీ బాధ్యత తీసుకుంది. ఈ ద్వయం భారత స్పిన్నర్ల బౌలింగ్లో నిలకడగా ఆడింది. ప్రమాదరకరంగా మారిన ఈ జోడీని హర్షిత్ రాణా విడదీశాడు. బ్రూక్ భారీ షాట్ ఆడగా బంతి గాల్లోకి లేచింది. శుభ్మన్ గిల్ ఎలాంటి తడబాటు లేకుండా బంతి గమనాన్ని సరిగ్గా అంచనా వేస్తూ సూపర్ రన్నింగ్ క్యాచ్ అందుకున్నాడు.

**ఆఖర్లో.. :** ఈ క్రమంలో జో రూట్.. బట్లర్తో కలిసి ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. దీంతో ఇంగ్లాండ్ సునాయసంగా 320కుపైగా స్కోరు చేసేలా కనిపించింది. కానీ, భారత బౌలర్లు పుంజుకుని పొదుపుగా బౌలింగ్ చేసి వరుస విరామాల్లో వికెట్లు పడగొట్టారు. హార్దిక్ వేసిన 38.4 ఓవర్కు బట్లర్.. మిడాఫ్లో శుభ్మన్కు చిక్కాడు. కాసేపటికే జడేజా బౌలింగ్లో జో రూట్ కోహ్లీకి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఒవర్టన్ (6) వికెట్ కూడా జడ్డూ ఖాతాలోనే చేరింది. ఇక ఇన్నింగ్స్ ముగియడానికి మరెంతో సమయం పట్టదని అంతా భావించారు. కానీ, లియామ్ లివింగ్స్టోన్ (41), అదిల్ రషీద్ (14) చివర్లో దూకుడు ప్రదర్శించారు. షమీని టార్గెట్ చేస్తూ రషీద్ హ్యాట్రిక్ బౌండరీలు బాదాడు. చివరి నాలుగు ఓవర్లలో 43 పరుగులను ఇంగ్లండ్ బ్యాటర్లు రాబట్టారు. ఆఖరి మూడు వికెట్లూ రనౌట్ రూపంలో రావడం గమనార్హం.

ఈ రెండో మ్యాచ్ కోసం రెండు జట్లు మొత్తం 5 మార్పులు చేశాయి. ఇంగ్లాండ్ జట్టులో 3 మార్పులు చేయగా, భారత్ రెండు మార్పులు చేసింది. మోకాలి గాయం తర్వాత విరాట్ కోహ్లీ తిరిగి జట్టులోకి వచ్చాడు. కాబట్టి, యశస్వి జైస్వాల్ పెవిలియన్కు పరిమితమయ్యాడు. కుల్దీప్ యాదవ్ స్థానంలో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి అవకాశం




లభించింది. దీంతో, టీమిండియా తరపున వన్డేల్లో అరంగేట్రం చేసిన రెండో అతి పెద్ద వయస్కుడిగా వరుణ్ నిలిచాడు. ఇంగ్లాండ్ నుంచి మార్క్ వుడ్, గస్ అట్కిన్సన్ జామీ ఓవర్టన్లు తుది జట్టులోకి వచ్చారు.

**మలుపు తిప్పిన జడేజా.. :** ఫిఫ్టీ చేసి సెంచరీ దిశగా సాగుతున్న రూట్ ను జడేజా బోల్తా కొట్టించడం ఇన్నింగ్స్ కే హైలెట్. భారీ షాట్ కు ప్రయత్నిస్తుడాని తెలిసి, కాస్త దూరంగా బంతిని వేయడంతో బంతిని టైమ్ చేయలేక లాంగాఫ్ లో కోహ్లీ చేతికి చిక్కాడు. అటు పొదుపుగా బౌలింగ్ చేయడంతోపాటు ఇటు మూడు వికెట్లు కూడా తీసి ఇంగ్లాండ్ ను కట్టడిచేశాడు. దీంతో ఒక దశలో 330ం స్కోరు వెళుతుందనుకున్న ఇంగ్లాండ్, ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. చివర్లో లియామ్ లివింగ్ స్టన్ (41) బ్యాట్ ఝుళిపించడంతో ఇంగ్లాండ్ 300 పరుగుల మార్కును దాటింది. చివర్లో మూడు రనౌట్లు కావడం కూడా ఇంగ్లాండ్ కొంప ముంచింది. బౌలర్లలో మహ్మద్ షమీ, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తికి తలో వికెట్ దక్కింది. ఈ మ్యాచ్ లో గెలవడం ఇంగ్లాండ్ కు తప్పనిసరి. ఇప్పటికే సిరీస్ లో 0-1తో వెనుకంజలో నిలిచిన బట్లర్ సేన, ఈ మ్యాచ్ లో ఓడితే సిరీస్ చేజారుతుంది. ఇక ఈ మ్యాచ్ లోనే గెలిచి మరో మ్యాచ్ ఉండగానే సిరీస్ దక్కించుకోవాలని రోహిత్ సేన భావిస్తోంది. తద్వారా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగాలని యోచిస్తోంది.



# 'యానిమల్ ఆరాధ్య' ఫోటో సిరీస్ ను ఆవిష్కరించిన వర్మ

ప్రముఖ స్టిల్స్ ఫోటోగ్రాపర్ నవీన్ కళ్యాణ్ భార తీయ సినీ చరిత్ర లో తొలి సారిగా ఓ విప్లవాత్మక ఫోటో సిరీస్ కి శ్రీకారం చుట్టారు. ఆరాధ్య దేవి ప్రదాన పాత్రతో రామ్ గోపాల్ వర్మ నేతృత్వంలో తెరకెక్కిన 'శారీ' చిత్రం త్వరలో విడుదల అవుతున్న విషయం తెలిసిందే! ఆ చిత్ర హీరోయిన్ ఆరాధ్య దేవి తో నవీన్ కళ్యాణ్ 'యానిమల్ ఆరాధ్య' టైటిల్ తో ఫోటో సిరీస్ రూపొందించి సరికొత్త ప్రయోగం చేసాడు. హైదరాబాద్ లోని ఓ పబ్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామ్ గోపాల్ వర్మ హాజరై ఫోటో సిరీస్ ని



ఆవిష్కరించారు. ఈ ఫోటో సిరీస్ లోని అంత్యంత ప్రత్యేకత ఏమిటంటే ఇంతవరకూ భారతీయ సినీ చరిత్ర లో ఇంత వినూత్న తరహా లో ఫోటోలను తీయడం జరగలేదు. అందువల్ల ఇది సమ్ థింగ్ స్పెషల్ ఫోటో సీరిస్ అని ఫోటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్ చెబుతున్నారు. అందమైన ఆరాధ్యదేవిని ఒక వైల్డ్ యానిమల్ కంపేరిజన్ తో సరికొత్త క్రియేటివిటీ తో, ఆమెలోని అందాన్ని అడివి మృగాలతో మిక్స్ చేసిన హై ఫ్యాషన్ ఫోటో సీరిస్ గా రూపొందించారు. ఈ వైల్డ్ ఫోటో లలో ఆరాధ్య ని అడివి జంతువులైన మాకావు, ఇగువానా, కొండచిలువ, నల్ల హంస, ఆస్ట్రిచ్ మరియు రేస్ గుర్రంలతో కలిసి కళ్యాణ్ ఈ అధ్భుతమైన చిత్రాలను తన కెమెరాలో భందించారు. ఈ ఫోటో షూట్‌కు ప్రణతి వర్మ కాస్ట్యూమ్ డిజైనర్‌గా వ్యవహరిం చారు. చూపు మరల్చనీయకుండా చేసే ఈ ఫోటో సీరిస్ స్వేచ్ఛకు, నిర్భయానికీ ప్రతీకగా ఉన్నాయి. దర్శక నిర్మాత రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ –"అడవి మృగలంటేనే అందరు భయపడతారు… ఎందుకంటె అవి మనల్ని ఏం చేస్తాయన్నది మనం ఊహించలేము. అలాంటిది మా హీరోయిన్ ఆరాధ్య ఎంతో ధైర్యంగా వాటిని కలుపు గోలుగా మచ్చిక చేసుకుని ఈ ఫోటో సిరీస్ చేసింది. ఇలా అడివి జంతువులతో ఒక అమ్మాయి ఫోటో షూట్ చేయడం సమ్ థింగ్ స్పెషల్ భారతీయ సినీ చరిత్రలో ఇంత వినూత్న తరహాలో చిత్రీకరించిన ఫోటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్ ను అభినందిస్తున్నాను. ఇక ఆరాధ్య దేవి గురించి చెప్పాలంటే కేరళకు చెందిన అమ్మాయి – ఇంతకు ముందు శ్రీలక్ష్మి అనే పేరుతో సాగింది. ఆరాధ్యను ఓ ఇన్ స్టా రీల్ లో తొలుత శారిలో చూసాను. ఆ తరువాత ఈ అమ్మాయి సైకలాజికల్ థ్రిల్లర్ కథ 'శారీ' చిత్రంలో కథానాయకిగా సరిపోతుందని సినిమా పూర్తి చేసాం. ఈ నెల 28న విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి అన్నారు.

# "డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్"

డాన్స్ లవర్స్ ను మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1కు కొనసాగింపుగా డ్యాన్స్ ఐకాన్ సీజన్ 2 వైల్డ్ ఫైర్ ఫిబ్రవరి 14వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో ప్రీమియర్ కు రెడీ అయ్యిందని ప్రముఖ యాంకర్ , దర్శకుడు,డాన్స్ ఐకాన్ సీజన్ 2 హోస్ట్ ఓంకార్ తెలిపారు. డ్యాన్స్ ఐకాన్ 1 ఎంత సక్సెస్ అయ్యిందో అందరికి తెలుసని, డాన్స్ ఐకాన్ 2 అంతకుమించి అలరించబోతుందని చెప్పారు. నగరంలోని ఓ ప్రముఖ హోటల్ నందు డాన్స్ ఐకాన్ 2 టీం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హోస్ట్ ఓంకార్ మాట్లాడుతూ – "డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్" ను మీ ముందుకు తీసుకొస్తుండటం



సంతోషంగా ఉంది. హీరోయిన్ ఫరియా అబ్దుల్లా హోస్ట్, శేఖర్ మాస్టర్ సెకండ్ టైమ్ ఈ షోకు జడ్జ్ గా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్ మీకు ఓవరాల్ ఎంటర్ టైన్ మెంట్ ఇస్తుంది. డ్యాన్స్, ఎంటర్ టైన్ మెంట్..ఇలా మీకు కావాల్సిన ప్రతి ఎలిమెంట్ మా షోలో ఉంటుంది. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్లో ఐదుగురు కంటెస్టెంట్స్ మిమ్మల్ని సర్ ప్రైజ్ చేస్తారు. పంచభూతాల్లాంటి వారి పర్ ఫార్మెన్స్ ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తుంది. ముఖ్యంగా ఇద్దరు పిల్లల పర్ ఫార్మెన్స్ టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుంది. ముగ్గురు హోస్ట్ లతో పాటు మరో నలుగురు మెంటార్స్ ఉంటారు,. డ్యాన్సర్ జాను లైరి, ప్రకృతి, మానస్, దీపిక ఈ నలుగురు మెంటార్స్ ఉంటారు. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్ లో ఫస్ట్ రౌండ్ విజేతలను మెంటార్స్ నిర్ణయిస్తే, సెకండ్ రౌండ్ లో ఎవరు విజేతలు అనేది ప్రేక్షకులు తమ ఓటింగ్ ద్వారా డిసైడ్ చేస్తారు. డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్ చేసే అవకాశం ఇచ్చిన ఆహాకు థ్యాంక్స్ . డ్యాన్స్ ఐకాన్ 2 – వైల్డ్ ఫైర్ హోల్ సమ్ ఎంటర్ టైన్ మెంట్ ఇచ్చే కంప్లీట్ డ్యాన్స్ షో అని అన్నారు.

# కంటెంట్ బేస్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్



ఎటువంటి బ్యాగ్రౌండ్ లేకుండా తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ఒక నటుడుగా నిలదొక్కు కోవడం అనేది సాధారణమైన విషయం కాదు. ఎంతోమంది నటులు తమకున్న టాలెంట్ ప్రూవ్ చేసుకొని ప్రత్యేకమైన గుర్తింపు సాధించుకు న్నారు. ఇక ప్రస్తుతం తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న విలక్షణమైన నటులలో రాగ్ మయూర్ ఒకరు. "సినిమా బండి" సినిమాతోనే విలక్షణ మైన హీరోగా మంచి పేరు సంపాదించుకుంటు న్నాడు. అద్భుతమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్ అవుతున్నాడు. వచ్చిన ప్రతి అవకాశాన్ని వినియో గించుకోకుండా నచ్చిన పాత్రలను మాత్రమే చేస్తూ కెరియర్‌లో ఆచితూచి ముందడుగు వేస్తు న్నాడు. తను ఏ పాత్ర చేసిన చాలా సహజంగా నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నాడు. "సినిమా బండి" సినిమా ఎంత పెద్ద హిట్ అయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దర్శకుడు ఆ సినిమాను తీసిన విధానం, ఆ సినిమాలో నటులు ఒదిగిపోయిన తీరు ప్రతి ప్రేక్షకుడిని విపరీతంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా ఆ సినిమాలో మరిదేష్ బాబు అనే పాత్రలో కనిపించిన రాగ్ మాయూర్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఒక పాత్రలో నటించడం వేరు, ఆ పాత్రలా ప్రవర్తించడం వేరు. మరిదేష్ బాబు పాత్రలో రాగ్ మయూర్ ర్ నటించాడు అనేకంటే ప్రవర్తించాడు అని చెప్పాలి. ఆ సినిమాతోనే మంచి గుర్తింపు రావడంతో పాటు వరుసగా అవకాశాలు కూడా వచ్చాయి. అయితే తాను ఏ పాత్ర చేసిన ఒక ప్రత్యేకత ఉంటుందని ఇప్పటివరకు రాగ్ మయూర్ చేసిన సినిమాలను బట్టి చెప్పొచ్చు. ప్రతి పాత్ర దేనికది ప్రత్యేకం. సినిమా బండి తర్వాత మంచి గుర్తింపు తీసుకువచ్చిన సినిమా కీడాకోలా. ఈ సినిమాలో లంచం అనే పాత్రలో కనిపించి ఆడియన్స్ కి బాగా కనెక్ట్ అయ్యాడు.

# సూపర్‌ఫామ్‌లో టాలీవుడ్ సీనియర్లు

టాలీవుడ్ ఫోర్ పిల్లర్స్.. అదేనండీ మన సీనియర్ హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్.. సిక్స్ టీ ప్లస్ ఏజ్ వచ్చినా వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు. ఫుల్ ఎనర్జీతో కుర్ర హీరోలకు పోటీ ఇస్తున్నారు. రీసెంట్ గా సంక్రాంతి పండుగకు సీనియర్ హీరోలే సత్తా చాటారు. తమ సినిమాలతో ఆడియన్స్ ను ఓ రేంజ్ లో అలరించారు. బాక్సాఫీస్ వద్ద పలు రికార్డులు సాధించి తమ ఖాతాలో వేసుకుంటున్నారు సీనియర్ హీరోలు. నాగార్జున తప్ప చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్.. ముగ్గురూ రీసెంట్ గా అరుదైన ఘనతలు సాధించారు. ఒక్కొక్కరు ఒక్కో రికార్డును సొంతం చేసుకున్నారు. నాగార్జున కూడా త్వరలోనే ఏదైనా రికార్డు క్రియేట్ చేయడం గ్యారెంటీనే! రీసెంట్ గా సంక్రాంతికి వస్తున్నాం మూవీతో విక్టరీ వెంకటేష్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఆ సినిమాతో మంచి హిట్ ను దక్కించుకున్నారు. బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లు సాధించిన తొలి సీనియర్ హీరోగా వెంకీ రికార్డు క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. అయితే 25 ఏళ్ల క్రితం కలిసుందాం మూవీతో చరిత్ర సృష్టించిన వెంకటేష్.. ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం చిత్రంతో ఇండస్ట్రీ హిట్ ను కైవసం చేసుకున్నారని చెప్పాలి. మరోవైపు, ఎక్కువ సార్లు రూ.200 కోట్ల గ్రాస్,



రూ.100 కోట్ల షేర్ అందుకున్న హీరోగా చిరంజీవి ఘనత సాధించారు. ఇప్పుడు విశ్వంభరతో బిజీగా ఉన్నారు. రీ ఎంట్రీ ఇచ్చాక ఖైదీ నెం.150 మూవీతో రూ.100 కోట్ల షేర్ వసూలు చేసిన మెగాస్టార్.. ఆ తర్వాత సైరా నరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య చిత్రాలతో రూ.200 కోట్ల గ్రాస్ సాధించారు. ఇప్పుడు బింబిసార ఫేమ్ వశిష్ట తెరకెక్కిస్తున్న విశ్వంభరతో కొత్త రికార్డులు క్రియేట్ చేయాలని మెగా అభిమానులు, సినీ ప్రియులు ఆశిస్తున్నారు. అదే సమయంలో బాలయ్య ఎక్కువ సార్లు రూ.100 కోట్ల గ్రాసర్స్ సొంతం చేసుకున్న హీరోగా నిలిచారు.

# పుష్ప అందరికి జీవితాంతం గుర్తుండిపోతుంది- అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, జీనియస్ దర్శకుడు సుకుమార్ కలయికలో అత్యంత ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి నిర్మించిన ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ 'పుష్ప-2' ది రూల్. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో అన్ కాంప్రమైజ్‌డ్‌గా నిర్మించారు నిర్మాతలు నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్. డిసెంబరు 5న విడుదలైన ఈ



చిత్రం ప్రపంచస్థాయిలో ఎంతటి గొప్ప విజయం సాధించింతో అందరికి తెలిసిందే. ఈవేడుకలో చిత్రం యూనిట్ నటీనటులకు, సాంకేతిక నిపుణులకు హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్, నిర్మాతలు నవీన్ ఎర్నేని, రవి శంకర్ చేతుల మీదుగా షీల్డులు బహుకరించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ పుష్ప జర్నీలో ఐదు నిమిషాల నుండి ఐదు ఏండ్ల వరకు పనిచేసిన అందరికి నా కృతజ్ఞతలు. పుష్ప పోస్టర్‌లో నా ఫోటో చూసుకున్న ప్రతిసారి… నా మీద ఈ టీమ్ అంతా చూపిన ప్రేమే కనిపించింది.మీరు ఎంతో కష్టపడి అద్భుతమైన సినిమా ఇచ్చారు. నిర్మాతలు రవి, నవీన్ లేకుంటే పుష్ప సాధ్యమయ్యేది కాదు. మీరు లేకపోతే ఇలాంటి సినిమా తీసేవాళ్లం కాదు. ఈ ఐదు సంవత్సరాలు ఎంతో బాగా చూసుకున్నారు. సెట్‌లో ఎవరూ లేకున్న చెర్రీ లేకుండా పుష్ప షూటింగ్ జరగదు. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు నా హృద యపూర్వక కృతజ్ఞతలు. దేవిశ్రీప్రసాద్ నా సాంగ్స్‌ను బిలియన్స్‌ల్లో చూపించాడు. నేను సుకుమార్‌కు థ్యాంక్స్ చెప్పి వదిలేయలేను. ఎందుకంటే అందరికి హిట్ ఇచ్చేది దర్శకుడే. ఈ సినిమా విషయంలో అందరూ సుకుమార్‌కు థ్యాంక్స్ చెప్పాలి. సుకుమార్ మాత్రం ఈ సినిమా విజయంలో అందరికి క్రెడిట్ ఇస్తాడు. కానీ అందరికి క్రెడిట్ ఇవ్వడానికి కారణం దర్శకుడు సుకుమారే. నా నటనకు ఎంతో మంచి పేరు వచ్చింది. దీనికి కారణం దర్శకుడు సుకుమారే. సుకుమార్‌కు నేను బిగ్గెస్ట్ ఫ్యాన్‌ని, ఆయన సీన్ చెబుతుంటే నాకు పిచ్చెక్కిపోతుంది. జీనియస్ దర్శకుడు సుకుమార్. నేను పుష్ప-2 షూటింగ్ అయిపోయన తరువాత ఎంతో ఎమోషనల్ అయ్యాను. పుష్ప అనేది ఓ ఎమోషన్. ఈ సినిమా జరుగుతున్నప్పుడు ఐదు సంవత్సరాలు సుకుమార్ ఏది చెబితే అది చేశాం. ఈ సినిమాకు వెచ్చించిన ఐదు సంవత్సరాలు అందరికి జీవితాంతం గుర్తుండిపోతుంది. ఈ ఐదేళ్లు ప్రతి ఒక్కరికి ప్రతి సెకనుకు ఎంతో ఉపయోగపడింది. ఈ సినిమా సక్సెస్‌ను నా అభిమానులకు అంకితం చేస్తున్నాం. పుష్ప-3 ఏంటో తెలియదు కాదు కానీ ఓ అద్భుతంలా కనిపిస్తుంది.

# ఓటీటీలో "రజాకార్"




బాబీ సింహా, వేదిక, అనిష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా రజాకార్. ఈ చిత్రాన్ని సమర్‌వీర్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై గూడూరు నారాయణ రెడ్డి నిర్మించారు. యాట సత్యనారాయణ దరకత్వం వహించారు. 1940 దశకంలో రజాకార్లు సాగించిన అకృత్యాలకు తెరరూపమిచ్చిందీ మూవీ. గతేడాది మార్చి 15న థియేటర్స్‌లో రిలీజై మంచి విజయాన్ని అందుకున్న రజాకార్ సినిమాకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ప్రతి రివ్యూలోనూ సినిమా మేకింగ్ , సీన్స్ బాగున్నాయంటూ విశ్లేషకులు అప్రిషియేట్ చేశారు.

థియేట్రికల్ రిలీజ్ అయిన పది నెలల తర్వాత రజాకార్ మూవీ ఓటీటీలోకి వచ్చింది. గత నెల 24వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న రజాకార్ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. స్టార్ హీరోలతో పోటీ పడుతూ ఈ సినిమా నెం.1 ప్లేస్‌లో ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50 మిలియన్ మినిట్స్ ప్లస్ వ్యూయర్ షిప్ అందుకుని దూసుకెళుతోంది. రజాకార్ వ్యవస్థను నేపథ్యంగా ఎంచుకుని కథే హీరోగా దర్శకుడు యాట సత్యనారాయణ ఈ సినిమాను రూపొందించారు. ఆద్యంతం ఆకట్టుకునేలా రజాకార్ సినిమాను దర్శకుడు యాట సత్యనారాయణ తెరకెక్కించిన తీరు సాధారణ ప్రేక్షకుల నుంచి సినీ ప్రముఖుల దాకా అందరి ప్రశంసలు అందుకుంటోంది.



# సలీం కోసం వెయిటింగ్

షామా శికందర్ పరిచయం అవసరం లేదు. వరస ఫోటోషూట్‌లతో అగ్గి రాజేస్తున్న ఈ బ్యూటీ బోల్డ్ డస్కీ లుక్స్ తో హృదయాల్ని టచ్ చేస్తుంది. తాజాగా షామా షేర్ చేసిన ట్రెడిషనల్ శారీ లుక్ ఇంటర్నెట్ ని మరిగిస్తోంది. చీరలో షామా ముగ్ధ మనోహర రూపానికి యూత్ ఫిదా అయిపోతోంది. షామా ఈ కొత్త లుక్ లో సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. దేవదాస్ కోసం ఎదురు చూస్తున్న పార్వతిలా.. సలీం కోసం వెయిటింగ్ లో ఉన్న అనార్ లాగా కనిపిస్తోందంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. సింపుల్ శారీకి డిజైనర్ బ్లౌజ్ కాంబినేషన్ పర్ఫెక్ట్ ఫిట్‌గా కనిపిస్తోంది. చేతిలో కలువ రేకు బూరె బుగ్గను తాకుతుంటే యథాలాపంగా ఏదో ఆలోచిస్తూ కనిపించింది. షామా ట్రెడిషనల్ లుక్ కి బంగారు వర్ణం డిజైనర్ పరికిణీ, చెవులకు ఆ పొడవాటి జూకా అదనపు ఆకర్షణగా మారింది. ఈ లుక్ చూడగానే విరహంతో వీగిపోతున్న రాణిలా కనిపిస్తోందంటూ కొందరు అభిమానులు పొగిడేస్తున్నారు. యే మేరీ లైఫ్ హై ఫేమ్.. నటి షామా.. జేమ్స్ మిల్లిరోన్ తో రొమాంటిక్ డేట్‌లో ఉన్న సంగతి తెలిసిందే. డేటింగ్ వ్యవహారం ఎలా ఉన్నా కానీ, షామా ఇప్పటికీ బాలీవుడ్ లో అవకాశాల కోసం వేటను ఆపలేదు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044